గ్లోబల్ హైస్కూల్ ప్రభంజనం



నవ తెలంగాణ చింతకాని

పదవ తరగతి వార్షిక ఫలితాల్లో మండల పరిధిలో నాగులవంచ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థులు 9.8 జిపిఎ సాధించిందని విద్యాసంస్థ కరస్పాండెంట్ ఈ. దివాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన దమ్మాలపాటి గౌతమీ 9.8 జిపిఎ, ఎల్లంపల్లి కావ్య 9.7 సాధించారన్నారు. 9 జిపిఎ పైగా ఆరుగురు, 8 జిపిఎ సాధించినవారు 15, 7 జిపిఎ సాధించినవారు 8 మంది 6 జిపిఎ సాధించినవారు 2 మొత్తం 31 విద్యార్థులు నూరుశాతం రిజల్ట్స్ సాధించారన్నారు. ఈ సందర్భంగా విధ్యార్థులను కరస్పాండెంట్ దివాకర్ రెడ్డి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు



సెంచరీ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - ఖమ్మం

తెలంగాణ రాష్ట్రంలో బుధవారం ప్రకటించిన 10వ తరగతి ఫలితాలలో జి. భారత్ 10, డి.శరత్ 10, కే. ఉదయ్ 10, సిహెచ్. సత్య ప్రకాష్ 9.8, ఎం.యుగంధర్ 9.8, ఏ.వాసు 9.8, ఎస్.కె. షహన్ హుస్సేన్ 9.8, జిపిఎ పైన 104 మార్కులు సాధించిన విద్యార్థులని సెంచరీ స్కూల్ కరెస్పాండంట్, స్కూల్ సిబ్బంది కలిసి అభినందిస్తూ సహకరించిన తల్లితండ్రులకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



ట్రైనిటాట్స్ హైస్కూల్ విజయ పరంపర

నవతెలంగాణ- ఖమ్మం

పదవ తరగతి ఫలితాల్లో ఖమ్మంలోని బస్ డిపో రోడ్ లో గల ట్రైనిటాట్స్ హైస్కూల్ విద్యార్థులు విజయ పరంపర కొనసాగించారని పాఠశాల కరస్పాండెంట్ శెట్టి భాస్కర్ తెలిపారు. పాఠశాలలో 10 /10 పాయింట్స్ టి. క్రిష్ణాబాయి, ఏ. సుజిత 9.5 పాయింట్లు సాధించారు. ప్రతి ముగ్గురిలో ఒకరికి 9 పాయింట్లతో అన్ని సబ్జెక్టుల్లో 10 పాయింట్లు సాధించిన విద్యార్థులను, విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను, సహకరించిన తల్లిదండ్రులను అభినందించారు.



నిర్మల్ హృదయ్ విజయకేతనం

నవతెలంగాణ- ఖమ్మం

పది ఫలితాలలో నగరంలో నిర్మల్ హృదయ్ పాఠశాల మంచి ఫలితాలను సాధించినట్లు కరస్పాండెంట్ వంగ సాంబశివరెడ్డి తెలిపారు. వి.ధరణి 10/10 జీపీఎ, పి.మానస, పి.కన్యాకుమారి, ఎస్‌కె. సమీర్ అహ్మద్ 9.8 జిపిఎ సాధించారని, తొమ్మిది మంది విద్యార్థులకు 9.7 జిపిఎ, 123 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 122 (99.2 శాతం) మంది పాస్ అయినట్లు తెలిపారు. ఐ.ప్రణవ తేజ 9.3 జీపీఎ, విద్యార్థి తల్లి దేవమణిని తెలుగు పరీక్ష రోజున తండ్రి రాంబాబు హత్య చేశాడని, మరుసటి రోజు తండ్రి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని , అంతటి దుఃఖంలో కూడా మంచి మార్కులు సాధించిన ప్రణవ తేజను పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఏ.పద్మజ, డైరెక్టర్ వి.సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.



విన్‌ఫీల్డ్ అద్వితీయ ఫలితాలు

నవతెలంగాణ-ఖమ్మం

ఎస్ఎస్సీ ఫలితాలలో నగరంలో విన్ఫీల్డ్ హైస్కూల్ అద్వితీయ ఫలితాలు సాధించారని పాఠశాల యాజమాన్యం గద్దె పుల్లారావు, మన్నె కిషోర్ కుమార్ తెలిపారు. మన్నెం యస్మిత చౌదరి, అంబటి జోత్స్న, జి. గీషలు 10/10 జీపీఏ సాధించారని, గార్గేయ శ్రీకృష్ణ తనుశ్రీ, రీతులు 9:8/10, 9.7/10 ఎనిమిది మందికి, 9.5 పదమూడు మంది సాధించారని మొత్తంగా 45 మంది 9 పైగా సాధించారని తెలిపారు. ఈ అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం గద్దె పుల్లారావు, మన్నె కిషోర్ కుమార్, పోలవరపు శ్రీకాంత్ లు ఉపాధ్యాయులు అభినందించారు.



అరవింద హై స్కూల్ అద్భుత ఫలితాలు

నవతెలంగాణ-ఖమ్మం

టెన్త్ క్లాస్ ఫలితాలలో నగరంలో అరవింద హై స్కూల్ అద్భుత ఫలితాలు సాధించినట్లు స్కూల్ ప్రిన్సిపల్ గౌస్ పాషా తెలిపారు. తమ స్కూలుకు చెందిన దీక్షితకు 9.7 ఇతర విద్యార్థులకు తొమ్మిది పాయింట్లు సాధించినట్టు తెలిపారు. అదేవిధంగా నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినట్టు తెలిపారు. అది సాధారణ విద్యార్థులతోనే అసాధారణ ఫలితాలు సాధించడం అరవింద ప్రత్యేకత అని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. అభినందనలు తెలిపిన వారిలో అరవింద స్కూల్ కరెస్పాండంట్ అంజాద్ ఖాన్, ప్రిన్సిపాల్ , డైరెక్టర్ గౌస్ పాషా మొహమ్మద్, డీన్ నాగేశ్వర రావు, ఇంచార్జ్ కుమారి, ఉపాధ్యాయులు - సుశీల, షమీమ్, సరిత,ఇబ్రహీం, చంద్రశేఖర్ ,భానుజీ రావు, కరుణ, తౌహీద్, తదితరులు ఉన్నారు.

ఇంటర్ ఫెయిలైన విద్యార్థి అదృశ్యం...కేసు నమోదు

నవతెలంగాణ- ఖమ్మంరూరల్

ఇంటర్మీడియట్‌లో ఫెయిల్ అయిన విద్యార్థి అదృశ్యం అయిన సంఘటనపై ఖమ్మంరూరల్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పరిధిలోని గోళ్లపాడు గ్రామానికి చెందిన గూడురు మహేశ్ ఖమ్మంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ రెండో ఏడాది పూర్తిచేశాడు. ఈనెల 9వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో మహేశ్ ఒక సబ్జెక్టులో ఫెయిల్ అయ్యాడు. ఫెయిల్ అయి బాధపడుతున్న మహేశ్‌ను కుటుంబ సభ్యులు మందలించారు. దీంతో బుధవారం మధ్యాహ్నం ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు.చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు.సంఘటనపై మహేశ్ తల్లి విజయ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపారు.

బోనకల్ షైన్ హైస్కూల్ ప్రభంజనం



నవ తెలంగాణ - బోనకల్

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండల కేంద్రంలో గల షైన్ హై స్కూల్ ప్రభంజనం సృష్టించింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల స్థాయిలో మండల స్థాయిలో ఇరువురు విద్యార్థులు 10 జిపిఎస్ సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ పాఠశాల నుంచి 27 మంది విద్యార్థులు పరీక్షల రాయగా 27 మంది ఉత్తీర్ణులయ్యారు. 100 ఉత్తీర్ణత నమోదు అయింది. కనగాల సాయి మన్విత 10 జీపీఏ, చిట్యాల ఓంకార్ 10 జిపిఎస్ సాధించి మండల స్థాయిలో అగ్రభాగాన నిలిచారు. మండల స్థాయిలో అగ్రభాగాన నిలిచిన సాయి మన్విత, చిట్యాల ఓంకార్ లను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుచ్చకాయల నాగేశ్వరరావు కరస్పాండెంట్ యరమాల సంజీవరెడ్డి ఉపాధ్యాయులు అభినందించారు.

రైల్వే 'మార్గం' మార్చాల్సిందే..!

- డోర్నకల్ - మిర్యాలగూడ రైల్వేలైన్ అలైన్మెంట్ మార్పు కోసం కేంద్రమంత్రి, రైల్వే జీఎం, ఉన్నతాధికారులకు ఎంపీ నామ లేఖ
- 'నవతెలంగాణ' కథనం సహా కమ్యూనిస్టు పార్టీల వినతుల సమర్పణ
- 11 గ్రామాలపై తీవ్ర ప్రభావం.. ప్రజాభిప్రాయ సేకరణకు వినతి



నవతెలంగాణలో ప్రచురితమైన కథనం



రైల్వే లైన్ అలైన్మెంట్ మార్పుకు నామకు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ (ఎం) ప్రతినిధి బృందం (ఫైల్)

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

డోర్నకల్ -మిర్యాలగూడ రైల్వే లైన్ అలైన్‌మెంట్ ప్రజా ప్రయోజనాల రీత్యా తక్షణమే మార్చాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ తో పాటు ఇతర ఉన్నతాధికారులకు బుధవారం లేఖలు రాశారు. ఖమ్మం జిల్లాల్లోని ప్రభావిత గ్రామ పంచాయతీల నుండి అందిన తీర్మానాలు, ఆయా గ్రామాలకు చెందిన సీపీఐ (ఎం), సీపీఐ పార్టీల వినతులతో సహా 'నవతెలంగాణ' దినపత్రికలో గత నెల 23న 'రైలు..దిగులు' శీర్షికన ప్రచురితమైన కథనాన్ని సైతం పొందుపరిచారు. ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల, చిన్న వెంకటగిరి, గోళ్ళపాడు, ముత్తగూడెం, తెల్దారుపల్లి, పల్లెగూడెం, గుర్రాలపాడు, పోలేపల్లి, మద్దులపల్లి, ఏదులాపురం తదితర గ్రామ పంచాయతీల మీదుగా ఈ కొత్త రైల్వే లైన్ అలైన్ మెంట్ చేశారని వివరించారు. రైతుల పొలాలు, ఇళ్ల స్థలాలు, పేద, మధ్యతరగతి ప్రజలు పైసాపైసా పోగేసి నగరానికి సమీపంలో కట్టుకున్న ఇళ్లు ఈ రైల్వే లైన్ మార్గం కింద పోతున్నట్లు తెలిపారు. ప్రతిపాదిత లైను తన నియోజక వర్గంలో సుమారుగా 1.4 కిలోమీటర్ల మేర విస్తరించి ఉందని, ఖమ్మం జిల్లాలోని ఖమ్మం రూరల్ మండలం, నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల మీదుగా ఈ రైలు మార్గం ప్రతిపాదించారని పేర్కొన్నారు. నగరానికి సమీపంలో ధరణి నగర్, లక్ష్మీ గాయత్రి నగర్, నందనవనం, వెంకటేశ్వర నగర్, ఏదులాపురం గ్రామం, ఆదిత్య నగర్-1, ఆదిత్య నగర్-2 వంటి గేటెడ్ కమ్యూనిటీలు. వెంకటాద్రి నగర్-ఎల్, ఏదులాపురం గ్రామాలు గత 3 సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చెందాయని అటువంటి ప్రాంతాలు ఈ రైలుమార్గంతో ఛిన్నాభిన్నమయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ ప్రాంతంలో చదరపు గజం భూమి విలువ రూ. 30 వేలు, వ్యవసాయ భూమి విలువ ఎకరాకు రూ.6 కోట్లు పలుకుతుందన్నారు. భూముల వాస్తవ విలువలు రిజిస్ట్రేషన్ విలువల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయని లేఖలో వివరించారు. భూ సేకరణ పరిహారం చెల్లింపునకు కూడా ప్రభుత్వంపై అధిక భారం పడుతుందని పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలానికి చెందిన రైతులు ఇప్పటికే తమ విలువైన భూములను నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ మేజర్ ఎడమ కాలువ , వరంగల్ నుండి ఖమ్మం బైపాస్ రోడ్డు, కోదాడ నుండి కొరవి బైపాస్ రోడ్డు వంటి రహదారుల అభివృద్ధికి త్యాగం చేశారని గుర్తు చేశారు. ఇటీవల ప్రకటించిన నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు కూడా ఈ గ్రామాల మీదుగానే పోతుందని తెలిపారు. దీనివల్ల అనేక రహదారి మార్గాల క్రాసింగ్, వంతెనల నిర్మాణం కూడా ప్రభుత్వానికి పెనుభారం అవుతుందని పేర్కొన్నారు. డోర్నకల్-మిర్యాలగూడ లైను అలైన్‌మెంట్‌ను మార్చడం ద్వారా ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను సిద్ధం చేసేలా సంబంధిత అధికారులకు సూచించాలని ఎంపీ నామ కేంద్ర రైల్వే మంత్రిని కోరారు. రైల్వేలైన్ అలైన్ మెంట్ మార్పుకోసం కృషి చేస్తున్న ఎంపీ నామకు నిర్వాసితులు కతజ్ఞతలు తెలిపుతున్నారు.

ఒత్తిడి లేని చదువుతోనే సక్సెస్

- అమ్మనాన్నల నమ్మకం...ఉమ్మడి కుటుంబంలో ప్రతి ఒక్కరి ప్రోత్సాహం
- ఇంటర్ టాపర్, కృష్ణవేణి కళాశాల విద్యార్థి పరికపల్లి రాజేష్ మనోగతం



తల్లిదండ్రులు పరికపల్లి శైలజ, సైదులుతో రాజేష్

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

అటు కళాశాలలో...ఇటు అమ్మానాన్నల వైపు నుంచి...ఎటువంటి ఒత్తిడి లేకుండా చదవడం వల్లనే ఇంటర్మీడియెట్‌లో టాపర్‌గా నిలిచానని జిల్లాలోని తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన ఖమ్మం కృష్ణవేణి కళాశాల విద్యార్థి పరికపల్లి రాజేష్ పేర్కొన్నాడు. మొత్తం 14 మంది సభ్యులున్న తమ ఉమ్మడి కుటుంబంలో ప్రతి ఒక్కరూ తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తెలిపాడు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో రాజేష్‌కు వెయ్యికి 994 మార్కులు రావడంపై తల్లిదండ్రులు పరికపల్లి శైలజ, సైదులుతో పాటు ఇద్దరు బాబాయిలు, చిన్నమ్మలు, నానమ్మ, తాత ఇతర కుటుంబసభ్యులు హర్షం వెలిబుచ్చారు. తమ పిల్లాడిని ప్రోత్సహించి, చక్కని విద్యాబోధన చేసిన కృష్ణవేణి కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా ఉన్నతస్థానంలో స్థిరపడాలని ఆకాంక్షిస్తున్న రాజేష్ తన సక్సెస్‌పై మరిన్ని వివరాలను 'నవతెలంగాణ'కు వెల్లడించాడు. వివరాలు అతని మాటల్లోనే..

"కృష్ణవేణి కళాశాలలో ఓ షెడ్యూల్ ప్రకారం విద్యాబోధన చేయడంతో పాటు చక్కగా చదివిస్తారు. టైం టేబుల్‌లో క్రీడలకూ సమయం కేటాయిస్తారు. రోజుకో గంటైనా ఆటలాడిపిస్తారు. నేను క్రికెట్, బ్యాడ్మింటన్ ఆడుతాను. సీనియర్ లెక్చరర్లు బోధిస్తే జూనియర్ లెక్చరర్లు చదివిస్తూ అనుమానాలు నివృత్తి చేస్తారు. మాది జాయింట్ ఫ్యామిలీ, అమ్మనాన్నలతో పాటు కుటుంబమంతా నాపై నమ్మకం ఉంచింది. చదివినంత వరకూ మంచిగా చదవమని ప్రోత్సహించారు. ఎటువంటి ఒత్తిడి లేకపోవడం వల్లనే నేను సక్సెస్ అయ్యానని నమ్ముతున్నా. అమ్మ గృహిణి, నాన్న, బాబాయిలు గ్రానైట్ ట్రాన్స్‌పోర్ట్ చేస్తారు. తమ్ముడు, నలుగురు చెల్లెళ్లతో ఉమ్మడిగా ఉన్న మా కుటుంబమే నాకు స్ఫూర్తి. భవిష్యత్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగై ఉన్నతస్థానంలో స్థిరపడాలని నాతో పాటు నా కుటుంబం ఆకాంక్ష. ప్రస్తుతం ఎంసెట్‌కు ప్రిపేరవుతూ కంప్యూటర్ బేసిక్స్ కోర్సులు నేర్చుకుంటున్నాను.'

న్యూవిజన్ విజయదుంధుభి

నవతెలంగాణ-ఖమ్మ కార్పొరేషన్



బుధవారం ప్రకటించిన 10వ తరగతి వార్షిక ఫలితాల్లో నగరంలోని న్యూవిజన్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి 34 మంది విద్యార్థులు 10కి 10 గ్రేడ్ పాయింట్లు సాధించి, జిల్లా అగ్రస్థానంలో నిలిచినట్లు విద్యాసంస్థల చైర్మన్ సి.హెచ్.జి.కె. ప్రసాద్ తెలిపారు. జిల్లాలో అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించిన విద్యాసంస్థగా న్యూవిజన్ నిలిచిందని తెలిపారు. ఒకే ఒక పాఠశాల సాధించిన ఘనవిజయమిదని తెలిపారు. 10కి 10 గ్రేడ్ పాయింట్లు సాధించినవారు 34 మంది కాగా 9.8 గ్రేడ్ పాయింట్లు సాధించనవారు 43 మంది, 9.7 గ్రేడ్ పాయింట్లు సాధించినవారు 54 మంది, అదే విధంగా 9.0 కి పైగా గ్రేడ్ పాయింట్లు సాధించిన విద్యార్థులు 85 శాతం మంది అని, 100 శాతం ఉత్తీర్ణత సాధించామని విద్యాసంస్థల చైర్మన్ సి.హెచ్.జి.కె. ప్రసాద్ తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మెన్ సి.హెచ్.జి.కె. ప్రసాద్, డైరక్టర్ హెచ్.గోపిచంద్, అకడమిక్ డైరక్టర్ సి.హెచ్. కార్తీక్ ప్రిన్సిపాల్ యం.డి. అబాద్ అలీ, జె.వి మైఖేల్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

మండల ప్రథమ స్థానం సాధించిన బ్రాహ్మణపల్లి విద్యార్థిని 'అఖిల'

- చివరి స్థానంలో జానకిపురం పాఠశాల
- 227 మంది విద్యార్థులకు 182 మంది ఉత్తీర్ణత
- మండల స్థాయిలో 80 శాతం నమోదు



నవతెలంగాణ - బోనకల్

పదవ తరగతి పరీక్ష ఫలితాలు ప్రభుత్వం బుధవారం విడుదల చేసింది. మండల పరిధిలోనే బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన పెద్దపోలు అఖిల మండల స్థాయిలో 9.5 జీపీఏ సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడంతో పాటు మండల స్థాయిలో 100 శాతం ఫలితాలు సాధించి అగ్రభాగాన నిలిచింది. బోనకల్లు పాఠశాలలకు చెందిన యార్లగడ్డ వైష్ణవి 9.3 జిపిఎస్ సాధించి మండల స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించింది. బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన బి.శివ పావని 9.3 జిపిఎస్ సాధించి మండల స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఆళ్ళపాడు ఉన్నత పాఠశాల ఈసారి మంచి ఫలితాలను సాధించింది. తేనె వెంకటేష్ 8.5 జిపిఎస్ సాధించి ఆ పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచాడు. మండల వ్యాప్తంగా ఈ విద్యా సంవత్సరంలో 10 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 227 మంది విద్యార్థుల పరీక్షలు రాయగా అందులో 182 మంది ఉత్తీర్ణత సాధించారు. 45 మంది ఫెయిల్ అయ్యారు. 126 మంది బాలురలలో 99 మంది,101 బాలికలలో 83 మంది ఉత్తీర్ణులయ్యారు. మండల వ్యాప్తంగా 80 శాతం ఉత్తీర్ణత నమోదయింది. బ్రాహ్మణపల్లి పాఠశాల 100 శాతం ఫలితాలు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా మోటమర్రి పాఠశాల రెండవ స్థానంలో నిలిచింది. ముష్టికుంట్ల ఉన్నత పాఠశాల మూడో స్థానంలో నిలిచింది. చివరి స్థానంలో జానకిపురం పాఠశాల నిలిచింది. ముష్టికుంట పాఠశాలలో 23 మంది పరీక్షలు రాయగా 21 మంది, చిరునోములలో పదిమంది పరీక్షలు రాయగా ఆరుగురు పాసయ్యారు. బోనకల్‌లో 35 మంది పరీక్షలు రాయగా 30 మంది, రావినూతల పాఠశాలలో 19 మంది పరీక్షలు రాయగా 15 మంది, గోవిందాపురం ఎల్ లో 42 మంది పరీక్షలు రాయిగా 32 మంది, జానకిపురంలో 32 మంది పరీక్షలు రాయగా 17 మంది, బ్రాహ్మణపల్లిలో 9 మంది పరీక్షలు రాయగా తొమ్మిది మంది, కలకోటలో 17 మంది పరీక్షలు రాయగా 15 మంది, మోటమర్రి లో 22 మంది పరీక్షలు రాయగా 21 మంది, ఆళ్లపాడులో 18 మంది పరీక్షలు రాయగా 16 మంది ఉత్తీర్ణులయ్యారు.

'పది' ఫలితాల్లో 'టాలెంట్' విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-సత్తుపల్లి



పదో తరగతి పరీక్షల ఫలితాల్లో సత్తుపల్లిలోని సిద్దారం రోడ్డులో గల టాలెంట్ స్కూలు విద్యార్థులు ప్రతిభను కనబర్చి విజయకేతనం ఎగుర వేశారు. రమణ జయరమ్య, షేక్ నీలోఫర్ 10/10 జీపీఏ సాధించగా గొర్రెపాటి పూజిత 9.8/10 జీపీఏ, దారావత్ పల్లవి 9.7/10 జీపీఏ, రాయల ఉషా ఆదిత్య, శ్రీవర్ధన్, గరిగంటి అంజలి 9.5 జీపీఏ సాధించారు. అబ్దుల్ కలాం 5/10 జీపీఏ సాధించాడు. ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులను, అత్యంత ప్రతిభ కనబర్చి ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులను టాలెంట్ స్కూలు కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పులి అరుణ, ఉపాధ్యాయులు అభినందించారు.

విజయకేతనం ఎగురవేసిన 'వీవీ విద్యాలయం'



నవతెలంగాణ-సత్తుపల్లి

సత్తుపల్లిలోని వీవీ విద్యాలయం విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధికంగా 10/10, 9.8, 9.7, 9కు పైగా జీపీఏ సాధించి విజయకేతనం ఎగురవేశారు. 10/10 జీపీఏ సాధించిన 12 మందిలో ఏఎల్ఎన్ వెంకటేశ్వరరెడ్డి, టి.చరణ్, కె.హర్షవర్ధన్, కె.లక్ష్మీసరోజ, జి.నాగసాయి వర్షిత్‌రెడ్డి, పి.వినీత్, పి.సునేలి, జి.జ్యోతి అమూల్య, ఆర్‌బీవీ సాయికృష్ణ, డి.జ్వలిత, హెచ్.జస్వంత్‌రామ్, కె.సత్యసాయి హర్షిత్ ఉన్నారు. 12 మంది విద్యార్థులు 9.8 జీపీఏ సాధించగా మరో 9 మంది విద్యార్థులు ఉన్నారు. 59 మంది విద్యార్థులు 9 జీపీఏకు సాధించారు.100శాతం ఉత్తీర్ణత సాధించిన వీవీ విద్యాలయం జిల్లాలోనే అగ్రగామిగా నిలిచింది. 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులతో పాటు అత్యధిక జీపీఏ సాధించిన విద్యార్థులను, సహకరించిన తల్లిదండ్రులకు ఈ సందర్భంగా వీవీ విద్యాలయం కరస్పాండెంట్ ఒగ్గు భగవాన్‌రెడ్డి, పాఠశాల ఇన్‌ఛార్జి వంశీకృష్ణ అభినందించారు.



న్యూలిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-వైరా

రాష్ట్ర ప్రభుత్వం బుదవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో న్యూలిటిల్ ఫ్లవర్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సొంతం చేసు కున్నారు. సిహెచ్.అజయ్ కుమార్ 9.8 తో పాటుగా 9.7, 9.5, 9.3, 9.2 పాయింట్లతో విద్యార్థులు ప్రతిభ కనపర్చారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ పోతినేని భూమేష్ రావు మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలలో విద్యార్థులు అద్భుతాలు సాధించారని, ప్రతి విద్యార్థి ఎంతో క్రమశిక్షణగా, పట్టుదలతో అహర్నిశలు కష్టపడ్డారని, కష్టానికి తగిన విధంగానే ఫలితాలు వచ్చాయని అన్నారు. ఈ సందర్భంగా 9.8 జీపీఏ మరియు 9 పాయింట్స్ పైగా సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ భుమేష్ రావు, స్కూల్ ప్రిన్సిపల్ షాజీమాథ్యూ, ఏట నరసింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా ఫలితాల్లో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన నిఖిల్‌కు సన్మానం

నవతెలంగాణ - బోనకల్



బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామ నికి చెందిన వడ్డెబోయిన నిఖిల్ ను ఆలపాడు సర్పంచ్ మర్రి తిరుపతిరావు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. నిఖిల్ బోనకల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎంపీసీ చదువుతున్నాడు. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడంతో ఆ గ్రామ సర్పంచ్ స్థానికులు శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందించారు. నిఖిల్ నిరుపేద కుటుంబంలో పుట్టి 10వ తరగతి వరకు ఆళ్లపాడు హైస్కూల్‌లో చదివి, ఇంటర్ బోనకల్ జూనియర్ కాలేజిలో చదివి జిల్లాలో మొదటి స్థానం లో నిలిచాడు. పేద కుటుంబం కావటంతో నిఖిల్ ఉన్నత చదువుల కోసం దాతలు ఆసరాగా నిలవాలని మర్రి తిరుపతిరావు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇన్‌చార్జీ కార్యదర్శి కోటేశ్వరరావు, విద్యా కమిటీ చైర్మన్ బండి పుల్లయ్య, గ్రామ పెద్దలు బండి నాగేశ్వరరావు, మరీదు వెంక్రట్రావు, మల్లాది లింగయ్య, మంద రామారావు తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎస్‌సీ ఫలితాలలలో సర్వజ్ఞ ప్రభంజనం

నవతెలంగాణ- ఖమ్మం

పదవతరగతి ఫలితాలలో నగరంలో వి.డి.ఓస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు అద్వితీయ ప్రతిభన కనబరిచారని పాఠశాల డైరెక్టర్స్ ఆర్‌వి. నాగేంద్రకుమార్, నీలిమ తెలిపారు. పాఠశాల విద్యార్థిని వి.గ్రీష్మ శివాని 10కి 10 గ్రేడ్ పాయింట్లు సాధించిందని తెలిపారు. పాఠశాల విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. పాఠశాల విద్యార్థులు దారా కార్తీక 9.8, బైరెడ్డి యశశ్రీ 9.8, రాగి సిరి 9.8, పగడాల కీర్తిక 9.8, తాళ్ళూరి అన్వితా 9.7, తెండెమ్ సాత్విక్ 9.7, శవరాజు సహస్రా 9.7, కంతపల్లి స్ఫూర్తి కీర్తన 9.5, మండల రాహుల్ 9.5, వాసిరెడ్డి కళ్యాణ్ 9.5, అలస్యాని కళ్యాణ్ 9.3, పొడుగు జోషికా 9.3, పెంద్యాల భవిగ్న్య 9.3. రాజపుత్ర అదితి సింగ్ 9, గుత్తికొండ సాయిశ్రీనిత్య 9 గ్రేడ్ పాయింట్లు సాధించారని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను ప్రశంశిస్తూ విద్యార్థుల అల్ రౌండ్ డెవలపమెంట్ కోసం పాఠ్యాంశాలకు ప్రాధాన్యతనిస్తూనే సహపాఠ్య, పాఠ్యేతర అంశాలకు సైతం ప్రత్యేక శ్రద్ధతో అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. అందువల్లే తమ విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని పాఠశాల డైరెక్టర్స్ హర్షం వ్యక్తం చేస్తారు. అనంతరం విద్యార్థులను అభినందంచారు. ఉత్తమ ఫలితాలు అందించిన ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. పాఠశాల విద్యార్థులను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.



పదవ తరగతి ఫలితాలలో ఠాగూర్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-వైరాటౌన్

పదో తరగతి పరీక్షా ఫలితాలలో వైరా ఠాగూర్ విద్యాసంస్థలకు చెందిన ఠాగూర్ విద్యాలయం విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచి అత్యధిక జీపీఏ సాధించారని, నూటికి నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ఠాగూర్ విద్యాసంస్థల ఛైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ తెలిపారు. జాలాది లక్ష్మి అనూష 9.8/10, షేక్ సానియా 9.5/10, టి.దినేష్ కార్తీక్ 9.2/10, టి.అరుణ్ తేజ 9.2/10, వై.ఉద్దిపన్ 9.0/10 గరిష్ట జీపీఏ పాయింట్లు సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఠాగూర్ విద్యాసంస్థల ఛైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు కష్ఠారావు, మజీద్, వేణు, నాగలక్ష్మి పాల్గొన్నారు.



వాణి వివేకానంద విద్యాలయం ప్రభంజనం

నవతెలంగాణ-వైరా

వాణి వివేకానంద విద్యాలయం మరోసారి ప్రభంజనం సృష్టించింది. వర్షిని 10/10 పాయింట్లు, మరియు బొడ్డు వెన్నెల 10/10 పాయింట్లు మార్కులు సాధించారు. కొల్లా రాజేశ్వరి 9.8, లతీఫ్ 9.8 మార్కులు సాధించగా 9.7 మార్కులు నలుగురు విద్యార్థులు మరియు 50% కంటే ఎక్కువ విద్యార్థులకు 9.పాయింట్ల కంటే ఎక్కువ మార్కులు సాధించారు ఈ ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించి ఈ సంవత్సరం కూడా తమ విద్యార్థులు జయకేతనం ఎగురవేసినందుకు గర్వంగా ఉందని కరస్పాండెంట్ చుండూరు కోటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోటేశ్వరావు, ప్రిన్సిపాల్ చుండూరు వాణి పాఠశాల అధ్యాపకబృందం, పాఠశాల తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులందరినీ అభినందించారు.




రెజొనెన్స్ ఇన్ఫో ప్రభంజనం

నవతెలంగాణ-ఖమ్మం

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎస్ఎస్సీ ఫలితాలలో రెజొనెన్స్ ఇన్ఫోస్కూల్ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారని స్కూల్ డైరెక్టర్స్ ఆర్‌వి.నాగేంద్ర కుమార్ కె.శ్రీధర్, నీలిమ తెలిపారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థి బెల్లం దీపక్ 10/10 జీపీఏ సాధించగా 9.8 ఐదుగురు విద్యార్థులు, 9.7 నలుగురు, 9.5 ఆరుగురు, 9.3 ఎనిమిది మంది, 9.2 తొమ్మిది మంది, 9.0 తొమ్మిది మంది, మొత్తం 38 మంది విద్యార్థులు తొమ్మిదికి పైగా జీపీఏ సాధించారని తెలిపారు. 100 శాతం ఫలితాలతో రెజొనెన్స్ ఇన్ఫోస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఏ. బేగ్, గోపాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి బాల మందిర్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్



తెలంగాణ రాష్ట్రంలో బుధవారం ప్రకటించిన టెన్త్ ఫలితాలలో జ్యోతి బాల మందిర్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో విజయకేతనం ఎగురవేశారు. ప్రథమ మరియు ద్వితీయ స్థాయిలో పాయింట్లు సాధించిన విద్యార్థులు అశ్రా ఫదౌస్ 9.7/10, పూజ శ్రీ 9.3/10, రాఖి చరణ్ 9.2/10, కరిష్మా 9.0/10, సాయి నీరజ 9.0/10, తాండవ తరుణ్ 8.0/10, టాప్ మార్కులు తో పాయింట్లు సాధించారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులను జ్యోతి బాల మందిర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ రజియా భాను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం జ్యోతి బాల మందిర్ హై స్కూల్ ఉపాధ్యాయులు సుజాత, పద్మ, జయ, రెహానా, ఇమామ్, కలిసి, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



బేబీమూన్ విజయదుందుభి

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

పది ఫలితాల్లో బేబీమూన్ విద్యార్థులు అత్యధిక ప్రతిభను కనబర్చారు. బి. కాళి 9.8, కే. తేజశ్రీ 9.7, ఎం.లక్ష్మి ప్రసన్న కుమార్ 9.5, కే.శ్రీలక్ష్మి 9.5, బి.రాహుల్ 9.5, టెన్త్ ఫలితాల్లో 96శాతం పైగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ విజయానికి కారకులైన ఉపాధ్యా యుని, ఉపాధ్యాయులను, విద్యార్థి విద్యార్థులును కరస్పాండెంట్ కేసా వీరన్న, డైరెక్టర్ కేసా భాస్కర్‌లు ప్రత్యేకంగా అభినందించారు.

సత్తాచాటిన బీబీఎం విద్యార్థులు

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండల పరిధిలో నాయుడుపేటలోని భారత్ బాల మందిర్(బీబీఎం) పాఠశాల వందశాతం ఉత్తీర్ణత నమోదైంది.పాఠశాలలో 46 మంది విద్యార్థులలో 26 మంది విద్యార్థులు 9.0 కంటే ఎక్కువ గ్రేడ్ పాయింట్ల సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ కాంతారావు తెలిపారు. డి.రక్షిత, బీ.వినోద, బీ.రవితేజ, బి.గోపీచంద్, పి.రాజేశ్, ఎస్ సుజిత్, జె.సిరి, ఎం.అనుశ్రీ, ఎం.సిద్ధార్థలు 10/10 గ్రేడ్ పాయింట్లు సాధించారని వివరించారు. కీర్తి, షన్ముఖ్ 9.8 గ్రేడ్ పాయింట్లు సాధించారన్నారు.ప్రతిభ చాటిన



విద్యార్థులను డైరెక్టర్ కాంతారావు, కరస్పాండెంట్ నాగమణి,ఉపాధ్యాయులు అభినందించారు.

పది ఫలితాల్లో తెలంగాణా శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ - ఖమ్మంకార్పొరేషన్



పదవ తరగతి పరీక్షా ఫలితాలలో తెలంగాణా శ్రీచైతన్య స్కూల్స్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. ఈ ఫలితలలో 408 మంది విద్యార్థులు అత్యధికంగా 10/10 లు జీపీఏ సాధించారు. 809 మంది విద్యార్థులు 9.8 జీపీఏ పైగా సాధించారు. 1524 మంది విద్యార్థులు 9.5 జీపీఏ పైగా సాధించారు. 2670 మంది విద్యార్థులు 9.0 జీపీఏ పైగా సాధించారు. ఏ1 గ్రేడులు సాధించిన విద్యార్థులు తెలుగులో 3288, హిందీలో 3455, ఇంగ్లీషులో 3647, మ్యాథ్స్ 2667 సైన్స్ 3102, సోషల్లో 3326 సబ్జెక్టు వారీగా మొత్తం ఏ-గ్రేడులు సాధించిన విద్యార్థులు 19,474 మంది. ఈ ఫలితలలో ఖమ్మం పట్టణంలోని శ్రీచైతన్య స్కూల్స్ విద్యార్థులు 38 మంది అత్యధికంగా 10/10 లు జి.పి.ఎ సాధించారు. 53 మంది విద్యార్థులు 9.8 జీపీఏ పైగా సాధించారు. 243 మంది విద్యార్థులు 90 జీపీఏ పైగా సాధించారు.ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత శ్రీమల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ.. తెలంగాణా శ్రీచైతన్య విద్యా సంస్థలు చక్కటి బోధనా కరిక్యులమ్, షెడ్యూల్ ఖచ్చితంగా అనుసరించటం వలన ఇంతటి ఫలితాలు సాధించటం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్‌టిఎస్‌యు, ఆర్ఎంఒ, ఎన్ఏఎస్ఏ, కేవిటి వంటి ఒలింపియాడ్ పోటీ పరీక్షలకయినా శ్రీచైతన్య విద్యార్థులే ముందుంటారని తెలిపారు. సి-ఐ.పి.యల్, సి-యం.పి. యల్. సి-బ్యాచ్ మరియు టెక్నో కరిక్యులమ్లో జాతీయ అంతర్జాతీయ స్థాయి ఒలింపియాడ్ పరీక్షలకు ప్రిపేరవుతూ అన్ని పోటీ పరీక్షలలోనూ విజయాలు సాధిస్తూ 10వ తరగతి ఫలితాలలో తెలంగాణా రాష్ట్రంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ప్రిన్సిపాల్స్ మరియు అధ్యాపక బృందం కలిసి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఫలితాల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



పది ఫలితాలలో న్యూఇరా విజయదుందుభి

నవతెలంగాణ- ఖమ్మం

పది ఫలితాలలో నగరంలోని న్యూఇరా పాఠశాల విజయదుందుభి మోగించింది. మొత్తం 72 మంది పరీక్ష రాయగా 10/10 పాయింట్స్ సాదించిన వారు 01 కాగా, 9.8 పాయింట్స్ సాదించిన వారు 04 మంది, 9 పాయింట్స్ పైగా సాదించిన వారు 20 మంది ఉన్నారని పాఠశాల ఛైర్మెన్ ఐ.వి. రమణారావు తెలిపారు. పది పరీక్షలతోపాటు జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్, ఎంసెట్, నీట్ తదితర పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయడంలో తమకు తామే సాటి అని తెలిపారు. న్యూఇరా నుండి ఇంతమందిని మంచి పాయింట్స్‌తో నిలపటం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పి. భూమేశ్వరరావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'హార్వెస్ట్'కు ఉన్నత శ్రేణి ఫలితాలు

నవతెలంగాణ- ఖమ్మం



తెలంగాణా రాష్ట్రప్రభుత్వం బుధవారం విడుదల చేసిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షాఫలితాల్లో తమ విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత శ్రేణి గ్రేడులు సాధించి, మంచి ఫలితాలు సాధించినట్లు 'హార్వెస్ట్' గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవి మారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతీరెడ్డి తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరానికి, తమ పాఠశాల నుండి 129 మంది విద్యార్థినీ, విద్యార్థులు 10వ తరగతి పబ్లిక్ పరీక్షకు హాజరయ్యారన్నారు. బుధవారం విడుదల చేసిన ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థిని ఈ.అశ్విత 10కి 10 పాయింట్లు సాధించి పాఠశాల అగ్రస్థానంలో నిలిచారన్నారు. ఎ.రేవల్య 9.8 పాయింట్లు, ఎం.డి.అజ్మీర 9.8పాయింట్లు, కె. కుందన 9.8 పాయింట్లు సాధించగా, బి.అభిషేక్ నాయక్ 9.7 పాయింట్లు, ఆర్.సాయి అనిక్ 9.7 పాయింట్లు, వి.తులసి ప్రియచరణ్ 9.7 పాయింట్లు, బి. ప్రణీత 9.7 పాయింట్లు, డి.సంజయ్ చరణ్ 9.7 పాయింట్లు, వై.సాయినేహా 9.7 పాయింట్లు, ఎస్ఆర్ఆర్ ఆదిత్య 9.7 పాయింట్లు, డి.ఎస్. ఉదయ్ 9.7 పాయింట్లు సాధించినట్లు వారు వివరించారు. 44మంది విద్యార్థులు 9 పాయింట్లకు పైగా సాధించడం జరిగిందన్నారు. బుధవారం పాఠశాల ఆవరణలో 'హార్వెస్ట్' గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతీరెడ్డి విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అభిలాషించారు.



గీతాంజలి విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం నగరంలోని శ్రీనివాస నగర్‌లో గీతాంజలి పాఠశాల విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరచారని పాఠశాల కరస్పాండెంట్ టివి.అప్పారావు తెలిపారు. డి.స్నేహ 10/10, ఎస్.రెడ్డి 9.8, ఎస్.ప్రణతి 9.7, ఉపజ్ఞ తిలత - 9.7, కే. విజయలక్ష్మి 9.7, ఐ.బ్రహ్మణి 9.5, కే .దీప్తిరెడ్డి 9.5, ఏ .నందిని 9.5, ఎస్.స్నేహరెడ్డి 9.5, ఎస్.కె. సోహైల్ 9.5 పాయింట్లు సాధించారు. పరీక్షకు హాజరైన విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులలో, పాఠశాల డైరెక్టర్లు టి.పద్మ, టి.అరుణ్, ఉపాధ్యాయులు, కలిసి విద్యార్థుల తల్లిదండ్రులలను అభినందించారు.

రెజొనెన్స్ విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ- ఖమ్మం



ఖమ్మంలోని శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో యస్‌యస్‌సి ఫలితాలలో విజయకేతనం ఎగురవేశారని పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు అన్నారు. బుధవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో విద్యార్థుల 10 జి.పి.ఎ.తో పాటు అత్యుత్తమ ఫలితాలను సాధించి సత్తా చాటేరన్నారు. ఎస్.వర్షిని 10, వి.లియోరా9.8, టి.నిహరిక 9.8, ఎ.రెవంత్ 9.8, యం.అక్షయ 9.7, యం.డి.నవీద్ 9.7, 25 మంది 9.0 జిపిఎలతో పాటు సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సాధించి అత్యుత్తమ ఉత్తీర్ణతతో విజయకేతనం ఎగురవేశారన్నారు. 10 జిపిఎ సాధించిన విద్యార్థులందరిని అభినందించారు. 10 జిపిఎలే కాకుండా నీట్, ఐఐటి వంటి పోటీ పరిక్షలకు అద్భుత పునాది వేస్తూ వారు భవిష్యత్తులో అత్యున్నతమైన శిఖరాలను అధిరోహించి విజయ దుందుభి మోగించేలా చేస్తున్నామని, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో మంచి ప్రణాళికతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంతో విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తుతో పాటు ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా బోధన చేపిస్తూ తిరుగులేని విద్యాసంస్థగా నిలిచిందని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను అభినందించి రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ ఉత్తమ ఫలితాలతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్దే ధ్యేయంగా నూతన ఆవిష్కరణలకు ముఖద్వారంగా ఉంటు విద్యార్థులలో మంచి క్రమశిక్షణ, నైపుణ్యాలను పెంపొందిస్తుందని తెలిపారు. జిపిఎలతో ఉత్తీర్ణులైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యం.ప్రసన్నరావు, విద్యార్థిని, విద్యార్థులు, తలిదండ్రులు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పది ఫలితాల్లో ప్రథమస్థానంలో 'నారాయణ' విద్యార్థులు

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం నగరంలోని జమ్మిబండ ఆదిత్య థియేటర్ వెనుక భాగం వద్ద ఉన్న నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు 10వ తరగతి ఫలితాలలో ప్రథమ స్థాయిలో నిలిచారు. బుధవారం ప్రకటించిన 10 వ తరగతి ఫలితాలలో ప్రథమ స్థాయిలో నిలిచిన విద్యార్థులు ఎం.జితేంద్ర సాయి 9.8, ఏ.చరణి 9.7, జె.వర్షిత 9.7 పాయింట్లు సాధించారు. అనంతరం ప్రథమ స్థాయిలో పాయింట్లు సాధించిన విద్యార్థులను నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్ రామినేని, ఏజీఎం వేణుగోపాల్‌రావు కలిసి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

పదో తరగతి ఫలితాల్లో టాపర్ త్రివేణి

నవతెలంగాణ- ఖమ్మం



పదోవ తరగతి ఫలితాల్లో త్రివేణి విద్యార్థులు ఘన విజయం సాధించారు. ప్రతి ఇద్దరిలో ఒకరు 9 జిపిఏ సాధించారు. 10/10 జిపిఏ సాధించిన విద్యార్థులు 11, 9.8 పైన 20 మంది, 9.7 పైన 36 మంది, 9.5 పైన 50 మంది 9.3 పైన 66 మంది, 9.2 పైన 79 మంది, 9 పైన సాధించిన విద్యార్థులు 93, 8 పైన సాధిం చిన విద్యార్థులు 157 మంది, 100 శాతం ఉత్తీర్ణత సాధించి త్రివేణి పాఠశాల విద్యా ర్థులు మరొకసారి ఫలితాల్లో రికార్డు సృష్టించారని తెలిపారు. ఈ అద్భుత ఫలితాలు సాదించిన విద్యార్థిని విద్యార్థులను త్రివేణి విద్యా సంస్థల అధిపతి గొల్లపూడి వీరేంద్ర, త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వేంకటేశ్వరరావు, సిఆర్వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ అభినందించారు. కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జి ముస్తఫా, ఐఐటీ అకాడమిక్ ఇంచార్జి అశోక్, చార్లెస్, సందీప్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మధు విద్యాలయం విద్యార్థుల విజయదుందుభి

నవతెలంగాణ-వైరాటౌన్



స్థానిక మధు విద్యాలయం విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో విజయ దుందుభి మోగించారు. బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మధు విద్యాలయం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 10/10 జీపీఏ సాధించి విజయకేతనం ఎగరేశారు. ఎస్.కే జతిన్ 10, డి.ప్రణతి 10, బి.సంహిత 10, డి.మనోజ్ 9.8, యు.లహరి 9.8, బి.దేవిక 9.8, జి.సుశాంత్ 9.8, వై.దేయ హాసిని 9.8, యు.ఆకాంక్ష రెడ్డి 9.8, బి.ప్రసన్న అంజలి 9.7, ఎం.యజ్ఞశ్రీ 9.7, జే.లాస్య మాధురి 9.7, పి.సంజన 9.7 తదితరులు అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మధు విద్యాసంస్థల ఛైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు, కరస్పాండెంట్ మల్లెంపాటి రంజిత్, ఉపాధ్యక్షులు మల్లంపాటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బెదిరింపు ధోరణి సరికాదు

బిల్డర్స్ అసోసియేషన్ ప్రకటనకు ఖండన

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్



ఖమ్మం నగరంలో తాపీ వర్కర్స్ కూలి రేట్ల సమస్యపై బిల్డర్స్ అసోసియేషన్ చేసిన ప్రకటనను తాపీ వర్కర్స్ యూనియన్ జేఏసీ తీవ్రంగా ఖండించింది. ది బిల్డర్స్ మేస్త్రీలు యూనియన్లు అందరం కూర్చుని పక్క జిల్లాల్లో ఉన్న రేట్లు అన్నింటిని కనుక్కొని వాటి ఆధారంగా పెంచుతామని చెప్పి నాలుగు రోజులు సమయం అడిగి చెప్పకుండా బిల్డర్స్ అసోసియేషన్ సమావేశం పెట్టుకొని రెండు సంవత్సరాల క్రితం ఉన్న రేట్లనే మళ్లీ ఏదో కొత్త రేట్లు పెంచినట్టుగా ప్రకటన చేస్తూ ఆ రేట్లకు పనిచేసే వారికే పని ఇస్తామని, ఎక్కువ రేట్లు అడిగిన వారికి పనులు ఇవ్వము ఎవరైనా వచ్చి పనులు ఆపితే వారి మీద చర్యలు తీసుకుంటామని బెదిరింపు ధోరణి ప్రకటన ఇవ్వడం జరిగిందన్నారు . దీనిని తాపీ వర్కర్స్ యూనియన్ జేఏసీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచుకునే ఆనవాయితీ గత 50 సంవత్సరాలుగా వస్తుందన్నారు . బిల్డర్స్ వ్యవస్థ పుట్టకముందే ఈ సిస్టం అమల్లో ఉంది దాని ప్రకారమే ప్రతి సంవత్సరం పెంచుకుంటూ వెళ్లడం జరుగుతుందని అన్నారు. మన పక్కనున్నటువంటి కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, తొర్రూరు, మహబూబాబాద్, వరంగల్, విజయవాడ ఎక్కడ కూడా మన రేట్లు కంటే అదనంగా ఉన్నాయన్నారు. పక్కా జిల్లాలలో ఉన్న రేట్లు బేరీజు వేసుకొని మనం నిర్ణయించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకని 15-5 -2023న తాపీ వర్కర్స్ యూనియన్ ఇండిపెండెంట్ ఆఫీస్ ఖమ్మం కాల్వొడ్డు యందు ఆల్ యూనియన్స్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తగు నిర్ణయం తీసుకొని రేట్లు నిర్ధారించడం జరుగుతుంది అన్నారు. కావున ఈ సమావేశమునకు ఖమ్మం నగరం రూరల్, అర్బన్‌లో ఉన్నటువంటి తాపీ మేస్త్రి సోదరులందరూ అన్ని సంఘాల వారు హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ముదాం శ్రీనివాసరావు, అమరబోయిన లింగయ్య, గాదే లక్ష్మీనారాయణ, పేర బోయిన వెంకన్న, బోడ నాగేశ్వరరావు, గోసు పుల్లయ్య, ఎస్కే చాంద్ పాషా, గుడిపాటి ముత్యాలు, నకరికంటే సంజీవరావు, కుమ్మరి కుంట్ల వెంకట్ నారాయణ, అనిశెట్టి శంకరయ్య పాల్గొన్నారు .



పది పరీక్ష ఫలితాల్లో శ్రీ ఆదర్శ ప్రభంజనం

నవతెలంగాణ-చింతకాని

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీ ఆదర్శ విద్యాలయం నాగులవంచ విద్యార్థులు మండల స్థాయి ప్రథమ స్థానం సాధించారు. పాఠశాల విద్యార్థిని కొలికపోగు మానస 10/10 జీపీఏ సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో సాధించింది. పొన్నం వైశాలి 9.3 , పర్చగాని కీర్తన 9.3, బండి కీర్తి 9.2, బైరు రుషిత 9, కిలారు మనోజ్ 9 గ్రేడ్లు సాధించారు.. పాఠశాలలో చదివిన 20 మంది విద్యార్థుల్లో 20 మంది ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో చదివిన ఆరుగురు విద్యార్థులు 9 పైబడిన జీపీఏ, 12 మంది విద్యార్థులకు 8 జీపీఏ కంటే అధిక గ్రేడ్ పాయింట్లు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్, ఉపాధ్యాయులు రేణుక, గోపి, సుభాన్, శ్రీనివాస్, వినీల, పార్వతి, వత్సవాయి అన్నపూర్ణ విద్యాలయం ప్రిన్సిపాల్ వాసిరెడ్డి సిద్దార్థ పాల్గొన్నారు.


అనుదినం...జనస్వరం
www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 11 మే 2023

అరుణోదయ ప్రభంజనం

నవతెలంగాణ-మణుగూరు



10వ తరగతి పరీక్ష ఫలితాలలలో అరుణోదయ విద్యాలయం ప్రభంజనం సృష్టించిందని పాఠశాల కరస్పాండెంట్ మాదాసు అరవింద్ కుమార్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థులకు మిఠాయిలు పంచారు. మెమొంటోలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. ఎస్.సాయి సంజన 10/10 జీపీఏ సాధించి విజయకేతనం ఎగరవేసింది అన్నారు. ఏంజెల్ పీలో సుజిత్ 9.8, కావ్య చౌదరి 9.7, ఎస్.కె షఫీ పాషా, ఆర్ సాయిరాం 9.5 సాధించారన్నారు. సిహెచ్ రోహిత్ శ్రీనివాస్, ఆర్.త్రిశాంత్ 9.3, ఎస్ కే హాసిని 9.2 సాధించి పాఠశాల ఘనతను చాటారన్నారు. ఇంతటి ఘన విజయానికి కారకులైన తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

10 ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం

నవతెలంగాణ-మణుగూరు



పదవ తరగతి ఫలితాలలో మణుగూరు శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించాలని ప్రిన్సిపల్ కృష్ణ ప్రసాద్ తెలిపారు. బుధవారం ప్రకటించిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్స్ విద్యార్థులు విజయదుందుభి మోగించారన్నారు. ఈ ఫలితాలలో 2 విద్యార్థులు అత్యధిక జీపీఏ 10/10, ఒక విద్యార్థి 9.8 జీపీఏ, నలుగురు 9.7 జీపీఏ నలుగురు విద్యార్థులు సాధించారు. విద్యార్థులు 9.5 జీపీఏ సాధించారన్నారు. ఇద్దరు విద్యార్థులు 9 జీపీఏ సాధించారు. ఏ వన్ గ్రేడ్ సాధించిన మా విద్యార్థులు మార్క్స్‌లో ఐదుగురు విద్యార్థులు సైన్స్‌లో, ఎనిమిది మంది విద్యార్థులు సోషల్‌లో, ఏడుగురు విద్యార్థులు సబ్జెక్టులు వారీగా మొత్తం ఏ గ్రేడ్ సాధించిన విద్యార్థులు 21 మంది ఉన్నారన్నారు. ఈ సందర్భంగా మాట్లాడాతూ మా విద్యార్థులు శ్రీ చైతన్య విద్యాసంస్థలు చక్కటి బోధన, షెడ్యూల్ కచ్చితంగా అనుసరించడం వలన ఇంతటి ఫలితాలు సాధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ ఎన్ఎస్‌టి ఎస్‌సీబీ ఆర్ఎంటీబీ ఎన్ఏఎస్ఏ, ఐఎన్‌టిఎస్ఓ, క్యాట్ వంటి ఏ ఒలంపియాడ్ పోటీపరీక్షలైనా శ్రీ చైతన్య విద్యార్థులే ముందుంటారని తెలిపారు. సి బ్యాచ్, టెక్నో కరికులాలలో జాతీయ అంతర్జాతీయ స్థాయి ఒలంపియాడ్ పరీక్షలకు ప్రిపేర్ అవుతూ అన్ని పోటీ పరీక్షలలోనూ విజయాలు సాధిస్తూ పదవ తరగతి ఫలితాలలో తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జీపీఏ సాధించిన విద్యార్థినీ విద్యార్థులను శ్రీ చైతన్య ప్రిన్సిపల్ సాయి కృష్ణ ప్రసాద్, డి.నరేష్, అధ్యాపక బృందం అభినందించారు. ఈ ఫలితాల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు తమ హర్షం వ్యక్తం చేశారు.

10/10 పాయింట్లు సాధించిన

మార్గదర్శిని హైస్కూల్ విద్యార్థి

నవతెలంగాణ-ఇల్లందు



ప్రకటించిన ఎస్ఎస్సి ఫలితాలలో 10/10 పాయింట్లు మార్గదర్శిని హైస్కూల్ విద్యార్థిని షగుఫ్తా మహవీన్ సాధించారు. అదేవిధంగా 15 మంది విద్యార్థిని విద్యార్థులకు 9 పాయింట్లు పైగా సాధించి తమ ప్రత్యేకతను చాటుకున్నారు. ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను మార్గదర్శిని హై స్కూల్ యాజమాన్యం డీ.వెంకటేశ్వరరావు, వై.రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణ (ఆర్కే), ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు.

గిరిజన గురుకులాల్లో 100 శాతం పాస్

నవతెలంగాణ-భద్రాచలం



భద్రాచలం ఐటీడీఏ పరిధిలో గిరిజన గురుకులాల్లో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో సింగరేణి గిరిజన గురుకులం నూటికి నూరు శాతం ఫలితాలు సాధించింది. ఎస్ఓఈ ఖమ్మంకు చెందిన బోడ సతీష్, తిరుమలాయపాలెం గురుకులంకు చెందిన బానోతు మోహన్, వైరా గురుకులంకు చెందిన ఏ.విజయలక్ష్మిలు జీపిఏ టెన్ మార్క్స్ పొందారు. దమ్మపేట 82.05, కెఎస్ డి సైట్ పాల్వంచ 98.77, గుండాల 87.50, ఎస్ఓఈ ఖమ్మం 98.72, తిరుమలాయపాలెం 84.07, భద్రాచలం 80.72, సుదిమల్ల 94.94, మణుగూరు 72.41, అన్నపురెడ్డిపల్లి 72.41, కొత్తగూడెం 73.68, వైరా 98.68 ఉత్తీర్ణత సాధించారు. గండుగులపల్లి ఈఎంఆర్ఎస్‌లో 72.15, పాల్వంచ ఈఎంఆర్ఎస్‌లో 86.13 పదవ ఫలితాలు సాధించారు.

టెన్త్‌లో గర్ల్స్ హై స్కూల్ బాలికల ప్రతిభ

నవతెలంగాణ-భద్రాచలం



జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, భద్రాచలం ఎస్-ఎస్‌సీ పబ్లిక్ పరీక్షలు 2023 ఫలితాలలో మొత్తం 67 మంది విద్యార్థినీలకుగాను 54 మంది విద్యార్థినులు ఉత్తీర్ అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ తెలిపారు. ఉత్తీర్ణతా శాతం 81 వచ్చిందన్నారు. ఆంగ్ల మాధ్యమంలో 44 మంది విద్యార్థినీలకుగాను 39 మంది విద్యార్థినులు ఉత్తీర్ణులయ్యారని, తెలుగు మాధ్యమంలో 23 మంది విద్యార్థినిలకు గాను 15 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణులైనారని పేర్కొన్నారు. బచ్చు జస్మిత (ఆంగ్ల మాధ్యమం) నుంచి అత్యధిక 9.2 జీపీఏ పొందిందని, బస్వాని భవ్యశ్రీ 9.0, తెలుగు మాధ్యమం నుంచి, కుంజా శ్రీవర్ష 8.5, అజ్మీర సౌమ్య 8.0 జీపీఏ మార్కులు సాధించారని వెల్లడించారు.

పది ఫలితాలలో రాధికా స్కూల్ హవా

నవతెలంగాణ-పినపాక



పదవ తరగతి ఫలితాలలో మండలంలోని ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ నందు గల రాధికా పాఠశాల విద్యార్థులు 10/10 జీపీఏ సాధించి ప్రతిభ కనబరిచారు. జి.రాజారెడ్డి 10/10 జీపీఏ సాధించగా 9.8 జీపిఏ లక్ష్మీ దుర్గ, చైతన్య సాధించారు. అదేవిధంగా ఏడుగురు 9.5 జీపీఏ, నలుగురు 9.3, ఇద్దరికి 9.2, 12 మంది 9.0 జీపీఏతో 100శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ సిహెచ్ జయసింహ రెడ్డి, కరస్పాండెంట్ జి.మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్ జి.సంపత్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నిరోషా రెడ్డి, ప్రధానోపాధ్యాయులు భారతి మేరీ, ప్రైమరీ ప్రిన్సిపాల్ సాజీమన్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'పది'లో సత్తా చాటిన

మైనార్టీ గురుకుల విద్యార్థినీలు

నవతెలంగాణ-బూర్గంపాడు



బూర్గంపాడులోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల బూర్గంపాడు గర్ల్స్ వన్‌లో పదవ తరగతి ఫలితాలలో విజయకేతనం ఎగరవేసి తమ సత్తాను బాలికలు చాటారు. 37 మంది విద్యార్థినులకు గాను 35మంది విద్యార్థినులు ఫలితాలు సాధించారు. ఇందులో ఎస్ కె సనా హబీబా 9.5 జీపిఏ సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ఎస్ కె.సూహానా తబాస్సుమ్ 9.3 జీపీఏ సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. అదేవిధంగా ఎస్.కె. నసీమా, వై.స్పందన, ఎం.శాలిని 9.0 జీపీఏ సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థి నీలను పాఠశాల ప్రిన్సిపాల్ పి.వి గీతా జ్యోతి, కో-ఆర్డినేటర్ ఎం ఏ ఫర్విన్ బేగం, పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అదే విధంగా తమ తెలంగాణ మైనారిటీ బాలికల పాఠశాల బూర్గంపహాడ్ మండల స్థాయిలో 95 శాతం సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందని ప్రిన్సిపాల్ పివి గీతా జ్యోతి పేర్కొన్నారు.

భద్రాచలంకు నేడు గవర్నర్ రాక

నవతెలంగాణ-భద్రాచలం

భద్రాచలం పట్టణంకు రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్ రాజన్ గురువారం రానున్నారు. ఉదయం 7 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి బయలుదేరి 8:30 కు భద్రాచలం చేరుకుంటారు. తొలుత భద్రాద్రి రామున్ని దర్శించుకుని అనంతరం శ్రీకృష్ణ మండపంలో హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాంలో పాల్గొంటారు.

ఎస్ఎస్‌సీ-2023 ఫలితాలలో

తిరుగులేని విజేత 'త్రివేణి'

విద్యార్థులను అభినందించిన యాజమాన్యం



నవతెలంగాణ-కొత్తగూడెం

ప్రభుత్వం ప్రకటించిన ఎస్ఎస్-సీ ఫలితాలలో ఎప్పటిలాగే త్రివేణి విద్యార్థులు తమ సత్తా చూపారని త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ తెలిపారు. బుధవారం విడుదలైన టెన్త్ పరీక్షా ఫలితాల్లో టాప్ గ్రేడులను సాధించి తమ ప్రతిభను చాటారన్నారు. ప్రగతిఫలాల తెలంగాణాలో ప్రభంజన ఫలితాల త్రివేణి సంచలన రికార్డును సాధించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన పదవతరగతి ఫలితాల్లో త్రివేణి విద్యార్థులు విజయదుంధిభి మోగించారని గొల్లపూడి జగదీష్ ప్రకటనను విడుదల చేసారు. తమ విద్యార్థులు ఎస్ఎస్‌సీ గ్రేడుల్లో జీపిఏ ప్రకారం 10/10కి పాయింట్లు 56 మంది సాధించారని తెలిపారు. ఇది గతంకంటే ఘనంగా సాధించామని అన్నారు. అలాగే 9.7కి పైగా పాయింట్లను 196 మంది విద్యార్థులు, 9.0 జీపీఏకి పైగా పాయింట్లు 479 మంది విద్యార్థులు సాధించారన్నారు. కొత్తగూడెంలోని త్రివేణి హైస్కూల్లో 10 మంది 10/10 పాయింట్లు సాధించి కొత్తగూడెం త్రివేణి ఖ్యాతిని మరింత చాటి చెప్పారన్నారు. 23మంది 9.8జీపీఏ పైగా పాయింట్లు, 45 మంది 9.7 ఆ పైగా పాయింట్లు 114 మంది 9.0 ఆ పైగా గ్రేడ్ పాయింట్లు, 8.0 పైగా పాయింట్లు 208 మంది సాధించారని డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ తెలిపారు. కొత్తగూడెం పట్టణంతో పాటు జిల్లా, రాష్ట్ర స్థాయిలో తన కంటే ఒక ప్రత్యేకతను త్రివేణి కలిగి ఉందన్నారు. అనుభవం, అంకిత భావంగల బోధనా సిబ్బంది ఉండటంవలన ఈ సంచలన విజయాలు సాధించడం సాధ్యమైందని పేర్కొన్నారు. విజయం సాధించిన విద్యార్థులకు డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్, గొల్లపూడి వీరేంద్రచౌదరి, సిఆర్‌ఓ కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ సురేష్, శ్రీనివాస్ సింగ్ అభినందలను తెలిపారు.



పది ఫలితాలలో ఎక్సలెంట్ విజయభేరి

నవతెలంగాణ-మణుగూరు

పదవ తరగతి ఫలితాలలో ఎక్సలెంట్ విద్యాసంస్థలు విజయభేరి మోగించాలని ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ పాఠశాలల చైర్మెన్ ఎండి యూసఫ్ షరీఫ్ తెలిపారు. బుధవారం వెలువడిన 10 ఫలితాలలో గ్రూప్ ఆఫ్ ఎక్సలెంట్ పాఠశాలలు అద్భుత ఫలితాలు సాధించాయన్నారు. 2023 ఏప్రిల్‌లో జరిగిన 10వ తరగతి పరీక్షలలో ఏ.గీతా మాధురి, జి.తానేశ్వర్ 10/10 జీపీఏ పాయింట్లు సాధించారన్నారు. 9.8 పాయింట్లు సాధించిన విద్యార్థులు జాస్మిత, ఇర్ఫాన్, చరణ్, నిఖిల్, ఆయోనా 9.7 పాయింట్లు సాధించిన విద్యార్థులు 9 మంది విద్యార్థులు 9.5, 10 మంది విద్యార్థులు 9.3, 11 మంది విద్యార్థులు 9.2, 13 మంది విద్యార్థులు 9 పాయింట్లు మరో 13 మంది విద్యార్థులు సాధించారన్నారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు ఇంతటి ఘన విజయానికి కారకులైన విద్యార్థినీ, విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కరస్పాండెంట్ ఎండి ఖాదర్, డైరెక్టర్లు యాకూబ్ షరీఫ్ ఖాన్, నరేందర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

పదిలో 100శాతం ఫలితాలు సాధించిన

శ్రీ కోమల హై స్కూల్

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



తెలంగాణ ఎస్ఎస్‌సీ బోర్డు ప్రకటించిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన శ్రీ కోమల హై స్కూల్ 100శాతం ఉత్తీర్ణతను సాధించి భద్రాచలం డివిజన్లోనే మొదటి స్థానం నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో హై స్కూల్ డైరెక్టర్ పలివెల రవికుమార్ మాట్లాడుతూ సాధారణ ఫీజులతో అసాధారణ ఫలితాలను సాధించటం ఒక కోమల హైస్కూల్ కే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. పరీక్ష రాసిన విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వకారణం అని అన్నారు. ఈ విజయానికి కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులతో పాటు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ విజయ పరంపర భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని ఈ సందర్భంగా పలివెల రవికుమార్ స్పష్టం చేశారు.

పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించటమే లక్ష్యం

- ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు
- ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు డాక్టర్ జిఎస్ఆర్ శుభాకాంక్షలు



నవతెలంగాణ-కొత్తగూడెం

రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన 10వ తరగతి ఫలితాలలో ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు డాక్టర్ గడల శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం పరిసర ప్రాంత ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు దీటుగా ప్రతిభ కనబరచడం అభినందనీయం అని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యారంగంపై చూపిన ప్రత్యేక శ్రద్ధ, కల్పించిన సౌకర్యాలతో, నాణ్యత ప్రమాణాల వల్లనే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు ఇంతటి మెరుగైన ఫలితాలు సాధించారన్నారు. గత సంవత్సరం ఫలితాలతో పోలిస్తే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు వచ్చాయని ఇందుకు దోహదపడ్డ ప్రభుత్వ ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలు డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్ట్ అందిస్తుందని స్పష్టం చేశారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన మొదటి ముగ్గురు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు ట్రస్ట్ తరుపున బహుమతులు అందజేస్తామని ఆయన ప్రకటించారు.

10వ తరగతి ఉత్తీర్ణత 64 శాతం

నవతెలంగాణ-సుజాతనగర్

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండల వ్యాప్తంగా 64 శాతంగా నమోదు అయినది. సుజాతనగర్ జడ్పీ స్కూల్లో 80 మంది విద్యార్థులకు 48, గరి పేట ప్రభుత్వ పాఠశాలలో 21 మంది విద్యార్థులకు 12, బీసీ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్‌లో 77 మంది విద్యార్థులకు 61 , సింగభూపాలెం పాఠశాలలో 15 మంది విద్యార్థులకు 9, సర్వారం ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో 32 మంది విద్యార్థులకు 15, మండల వ్యాప్తంగా మొత్తం 225 మంది విద్యార్థులకు గాను 145 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు.

పది ఫలితలో శ్రీవిద్యా ప్రభంజనం

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన చైర్మెన్ ఎంవి.చౌదరి



నవతెలంగాణ-కొత్తగూడెం

తెలంగాణ ప్రభుత్వం 10వ తరగతి మార్చి-2023 విద్యా సంవత్సరం ప్రకటించిన పరీక్షా ఫలితాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని శ్రీవిద్యా స్కూల్ విద్యార్థులు అత్యధికంగా జీపిఏ సాధించారు. పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు 10/10 జీపిఏ సాధించి అగ్రగామిగా నిలిచారు. 90 శాతం పైగా విద్యార్థులు 9.0 పైగా జీపిఏ సాందించి శ్రీవిద్యా స్కూల్ కీర్తిపతాకం ఎగుర వేశారని శ్రీవిద్యా విద్యా సంస్థల సీఈఓ ఎంవి.చైతన్య కృష్ణ తెలిపారు. ప్రభంజన ఫలితాలు సాధించిన సందర్భంగా శ్రీవిద్య పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో చైతన్య కృష్ణ మాట్లాడుతూ ఐఐటి ఫౌండేషన్, ఒలంపియాడ్ కోర్సులతో పాటు పూర్తిస్థాయి ఏసీ కాంపేస్‌లలో100 శాతం ఫలితాల సాధనే లక్ష్యంగా శ్రీవిద్యా విద్యా సంస్థలు పని చేస్తున్నాయని తెలిపారు. టెన్త్‌లో 10/10 జీపిఏ సాధించిన విద్యార్థులు ఎం.వర్షిత్ (2309193453), కె.శరన్యశ్రీ (2304103740), వి.సందీప్ (2309104073) ఈ.నాగవైష్ణవి, (2309100042) సాయి ప్రియాంక (2304101542), శ్రేయసోని (2309100042), గాయత్రి (2309100096), నిషాంత్ (2309101005), వీరిని సీఇఓ ఎంవి.చైతన్య కృష్ణ విద్యార్థులను, వారి తల్లిదండ్రును అభినందించారు. అనంతరం శ్రీవిద్య, నలంద వివేకవర్ధని విద్యా సంస్థలు చైర్మన్ మేదరమెట్ల వెంకట చౌదరి అభినందన సభలో పాల్గొని విద్యార్థులను తల్లిదండ్రులను అభినందించారు. ఇటువంటి ఘనమైన ఫలితాలు సాధించటకు కారనమైన ఉపాధ్యాయ, ఉపాధ్యాయులను కొనియాడారు.

పది ఫలితాలలో సత్తా చాటిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు





నవతెలంగాణ-భద్రాచలం రూరల్

తెలంగాణ ఎస్ఎస్సి బోర్డు ప్రకటించిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల విద్యార్థినీ, విద్యార్థులు మరోసారి సత్తా చాటి ఉత్తమ ప్రతిభను కావునపరిచారు. భద్రాచలం డివిజన్లోనే అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యా సంస్థగా లిటిల్ ఫ్లవర్స్ నిలిచింది. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యాలయం ఆవరణలో జరిగిన అభినందన సభలో డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు, మాగంటి రమేష్ బాబులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా డివిజన్ స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఏజెన్సీ ప్రాంతంలో కార్పొరేట్ విద్యను అందించే లక్ష్యంతో స్థాపించిన లిటిల్ విద్యాసంస్థలు ఎంతోమంది పూర్వ విద్యార్థులు వివిధ రంగాలలో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అవరోదించారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ విజయం పరంపర భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లితండ్రులకు లిటిల్ విద్యాసంస్థల నుండి ప్రత్యేక కృతజ్ఞతాభినందనలు తెలియజేస్తున్నామని వారు అన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

టీఎస్ఎస్‌హెచ్ వంశీదర్ 9.5/10 జీపీఏ, డి.శ్రావిక 9.0/10, సిహెచ్ శాసి ప్రియ 8.7/10, జి.తన్మై కుమారి 8.5/10, జాహ్నవి 8.5/10, పొలమురి.జెన్ని 8.5/10, షేక్.మొహిద్దీన్ 8.3/10, పాయం.ప్రణయ కుమార్ 8.3/10, బానోత్ హుతేష్ 8.3/10, కొమరం బాలచందర్ 8.3/10, పిలక.రవి కిషోర్ రెడ్డి 8.3/10 జీపీఏ మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



పది పరీక్ష ఫలితాలలో త్రివేణి ప్రభంజనం

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



10వ తరగతి పరీక్ష ఫలితాలలో భద్రాచలం త్రివేణి విద్యా సంస్థల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 100శాతం ఉత్తీర్ణ సాధించడంతోపాటు నలుగురు విద్యార్థులు 10/10 జీపీఏ సాధించి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు. త్రివేణి విద్యాసంస్థలోని విద్యార్థులైన పారిల్లి గౌతమ్ సాయి 10/10 జీపీఏ, అబినేని హిమంత్ ప్రసాద్10/10, టి.కీర్తి చావ్లా 10/10, ఎస్.బ్రాహ్మణి 10/10 సాధించగా మరో 43 మంది విద్యార్థులు జీపీఏ 9 పాయింట్స్‌కి పైగా సాధించి జిల్లాలోని అగ్రస్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపాల్ మంజులాదేవి ఇన్చార్జి బాబురావులు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యాసంస్థగా త్రివేణి విద్యాసంస్థ నిలిచిందని తెలియజేశారు. భద్రాచలం నియోజకవర్గంలోని అత్యధిక జీపీఏ 10 సాధించిన ఏకైక విద్యా సంస్థ త్రివేణి అని వారి సందర్భంగా స్పష్టం చేశారు. ఇంతటి విజయానికి సహకరించిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం తరవున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్.ప్రిన్సిపాల్ విమల దేవితో పాటు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థిని అభినందించిన నోడల్ అధికారి సులోచన రాణి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టాపర్‌గా నిలిచిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థిని లోహిత రెడ్డిని జిల్లా నోడల్ అధికారి సులోచన రాణి బుధవారం శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలంలో ఇంటర్మీడియట్ మొదటి ద్వితీయ పరీక్ష ఫలితాలలో జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిన లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థల యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. భద్రాచలం విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రంలోనే భద్రాచలం పేరుని నిలబెట్టారని వారి సందర్భంగా కొనియాడారు. ఈ స్ఫూర్తితో భవిష్యత్తులో భద్రాచలం ఏజెన్సీ విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబుతో పాటు ఉపాధ్యాయులు బషీర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చంద్రుగొండ

మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 12న ఉదయం 10 గంటలకు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిని రేవతిని తెలిపారు. ఈ సమావేశానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బానోత్ పార్వతి అధ్యక్షతన జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

అనుదినం...జనపక్షం
www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 11 మే 2023



పది పరీక్షల్లో న్యూ ఇందిరా ప్రియదర్శిని విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-పాల్వంచ

పదో తరగతి పరీక్షల్లో పాల్వంచలోని న్యూ ఇందిరా ప్రియదర్శిని విద్యార్థులు విజయకేతనం ఎగర వేశారు. ఉత్తమ ఫలితాలు డి.వర్షిత 9.5, ఎం.శివాని 9.5, కె.లీలన్ సాయి కృష్ణ 9.2, ఎస్.కె శబ్నం 9.0, యు.సాహితీ 8.7, ఎండి మిశ్ర ఈ రామ్ 8.7, కే.పూజిత 8.7, కె.నవ్య శ్రీ 8.7, ఎన్.ప్రగణ 8.7, బి.సాయి ప్రసన్న 8.3, ఎం.రచన 8.3, ఎస్.కిరణ్ మై 8.2తో 18 మంది పైగా విద్యార్థులు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లో 10/10 సాధించి విజయకేతనం ఎగరవేశారు.

మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్లో 94.12శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-ఇల్లందు



10వ తరగతి ఫలితాలలో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, 24 ఏరియాలోని విద్యార్థులు 94.12శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 51 విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 48 విద్యార్థులు పాసైనారు. ఫలితాల్లో ఎండి.అమీన్ పాషా 9.2 పాయింట్స్‌తో ప్రథమ ర్యాంకు, 9.0 పాయింట్స్‌తో డి.రాకేష్, ఇ.శ్రీకర్ విజయం సాధించారు. ఫలితాల్లో విజయం సాధించి నందుకు గాను ప్రిన్సిపాల్ కృష్ణ, స్కూల్ సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

లయన్స్ క్లబ్ పాల్వంచ గోల్డ్ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్ష కార్యదర్శులుగా బ్రహ్మచారి, రాజామనోహర్

నవతెలంగాణ-పాల్వంచ




లైన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డ్ నూతన కమిటీ ఎన్నిక బుధవారం జరిగింది. అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 గ్లోబల్ సర్వీస్ టీం కోఆర్డినేటర్ ఆరుద్ర సత్యనారాయణ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమత రాజకీయాలకు కచ్చితంగా అన్ని వర్గాల ప్రజలకు సమాజ సేవ చేయాలన్న సంకల్పం ఉన్నవారికి లైన్స్ క్లబ్ ప్రవేశం ఉత్తమం అని అన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ పాల్వంచ గోల్డ్ క్లబ్ 9 సంవత్సరాలుగా అనేక ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు, ఉచిత కంటి ఆపరేషన్ డయాబెటిక్ క్యాంపులు, వ్యాపారులకు తోపుడుబండ్లు, వికలాంగులకు ట్రై సైకిల్స్, విద్యార్థులకు నోట్బుక్స్ పంపిణీ చేసినట్టు తెలిపారు. యువకులకు సమాజం పట్ల క్రీడల పట్ల అవగాహన వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతూ ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల ఆయన డిస్టిక్ 320 ఈలో లైన్స్ క్లబ్ పాలించే గోల్డ్ అనేక వర్డ్ సాధించిందని అన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చేపూరి బ్రహ్మచారి, సెక్రటరీగా మడిశెట్టి రాజ మనోహర్, కోశాధికారిగా కాటా నవీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో జోన్ చైర్ పర్సన్ లైన్ చాట్ల శ్రీనివాసరావు, పాస్ట్ ప్రెసెంట్ లయన్, పాకాల రోజే చౌదరి, లైన్ పుట్ట నాగేశ్వరరావు, లయన్ ఓట్లు సతీష్, లయన్ రాచకొండ యశ్వంత్, సామ వాసిరెడ్డి, వీరారెడ్డి, రామచంద్రారెడ్డి, తాటిపల్లి శ్రీనివాస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సుధిమళ్ళ గిరిజన గురుకులంలో 95 శాతం ఉత్తీర్ణత

- అభినందించిన ప్రిన్సిపాల్ అరుణకుమారి

నవతెలంగాణ-ఇల్లందు




మండలంలోని సుధిమళ్ళ గిరిజన బాలికల గురుకులంలో పదవ తరగతి ఫలితాల్లో 95శాతం విద్యార్థినీలు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ బి.అరుణకుమారి బుధవారం తెలిపారు. 79 మంది పరీక్షలు రాయగా 75 మంది ఉత్తీర్ణత సాధించారు. బి.పూజ 9.3, జి.అర్చన, జి.ఇందుప్రియలు 9.2, జి.ప్రవీణ, టి.నిఖిత 9.0 జీపీఏ సాధించారు. అత్యధిక ఉత్తీర్ణత, జిపిఎస్ సాధించినందుకు గాను ప్రిన్సిపాల్ బి.అరుణ కుమారి, వైస్ ప్రిన్సిపాల్ పి.కవితలు విద్యార్థినిలను అభినందించారు. కృషిచేసిన అధ్యాపకులను సిబ్బందిని తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

పది ఫలితాలలో అశ్వాపురం పాఠశాలదే ప్రథమ స్థానం

నవతెలంగాణ-అశ్వాపురం




పదో తరగతి పరీక్ష ఫలితాలలో మండల కేంద్రంలోని అశ్వాపురానికి చెందిన ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానాన్ని సొంతం చేసుకుంది. ఈ పాఠశాలలో మొత్తం 80 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 57 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అలాగే మండల ప్రథమ స్థానాన్ని ఈ పాఠశాలకు చెందిన మచ్చ లిఖిత 9.7 మార్కులతో మండల ప్రథమ స్థానంలో నిలిచింది. అదేవిధంగా మల్లెలమడుగు ఉన్నత పాఠశాలకు చెందిన ఈ.శ్రావ్య 9.5 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది.

నిరాశ జనకంగా మండల పది పరీక్షల ఫలితాలు

బుధవారం విడుదలైన పది పరీక్ష ఫలితాలలో మండలంలోని అన్ని పాఠశాలలో ఉత్తీర్ణత శాతం నిరాశ జనకంగానే కనిపిస్తోంది. మొత్తం ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు ఒక గిరిజన ఆశ్రమ పాఠశాలతో కలిపి ఆరు ఉన్నత పాఠశాలలు ఉండగా ఫలితాలు ఈ విధంగా ఉన్నాయి. అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 80 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 57 మంది ఉత్తీర్ణులవగా 23 మంది, మల్లెల మడుగులో 39 మంది పరీక్షలు రాయగా 24 మంది ఉత్తీర్ణత సాధించి 15 మంది ఫెయిల్ అయ్యారు. అదేవిధంగా సీతారామపురం ఉన్నత పాఠశాల నుండి 23 మంది పరీక్షలకు హాజరవుగా 15 మంది ఉత్తీర్ణులవగా 8 మంది, మిట్ట గూడెం 18 మంది పరీక్షలు రాయగా 8 మంది ఉత్తీర్ణులవగా 10 పరీక్షలు తప్పారు. నెల్లిపాక బంజర ఉన్నత పాఠశాల నుండి 10 మంది పరీక్షలకు హాజరు కాగా నలుగురు ఉత్తీర్ణులై ఆరుగురు పరీక్షలు తప్పరు. ఇక గొందుగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాల నుండి మొత్తం 39 మంది విద్యార్థులు పరీక్షలు హాజరవుగా 24 మంది ఉత్తీర్ణత సాధించి 15 మంది పరీక్షలు తప్పారు. మండల వ్యాప్తంగా మొత్తం 209 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుగా 132 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 77 మంది పరీక్షలు తప్పారు. ఈ ఫలితాలను చూసిన మండల ప్రజలు నిరాశను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఓ పక్కన పది ఫలితాలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో ఉన్నప్పటికీ ఫలితాలు ఇలా రావడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన 10వ తరగతి విద్యార్థులు

నవతెలంగాణ-టేకులపల్లి

మండలంలోని వివిధ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి రాంసింగ్ బుధవారం తెలిపారు. మండలంలోని టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 107 మంది విద్యార్థులు హాజరుకాగా 94 మంది ఉత్తీర్ణులై 88శాతం, సులానగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 39 మంది విద్యార్థులకు గాను 14 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 44 శాతం, బొమ్మనపల్లిలో 8 మందికి గాను ఎనిమిది మంది ఉత్తీర్ణులై 100శాతం, బేతంపూడిలో 22 మందికి గాను 12 మంది విద్యార్థులు పాసై 55శాతం, కుంటాలలో 12 మందికి గాను ఆరు మంది విద్యార్థులు పాసై 50శాతం, బోడులో 31 మందికి 28 మంది విద్యార్థులు పాసై 90.32శాతం, ముత్యాలంపాడులో 28 మందికి గాను 20 మంది పాసై 71శాతం, గిరిజన అశ్రమ పాఠశాల గంగారంలో 39 మందికి 26 మంది పాసై 67శాతం, కోయగూడెం ఆశ్రమ పాఠశాలలో 35 మంది విద్యార్థులకు గాను 15 మంది పాసై 43శాతం, కేజీబీవీ టేకుల్లపల్లిలో 34 మందికి గాను 18 మంది పాసై 53శాతం, బిసి జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో 72 మందికి గాను 66 మంది విద్యార్థులు పాసై 92 శాతం, బీసీ జ్యోతిరావు పూలే బాలుర పాఠశాలలో 53 మందికి గాను 45 మంది పాసై 85శాతం, సాధించినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం 480 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 352 మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వానికి రుణ పండి ఉంటా : ఎమ్మెల్యే

నవతెలంగాణ-దుమ్ముగూడెం



భద్రాచలం డివిజన్‌లోని దుమ్ముగూడెం, చర్ల మండలాలకు చెందిన సుమారు 36 వేల మంది కార్మికులకు 27 కోట్ల 56 లక్షల రూపాయల తునికి ఆకు బోనస్‌ను అందజేసినందుకు గాను వారి పక్షాన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రుణ పడి ఉంటామని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూముల సర్వే చేసిన ప్రతి ఎకరాకు పట్టాలు అందజేస్తామని కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ప్రకటించడం పట్ల ఆయన దన్యవాదాలు తెలిపారు. బోనస్ చెక్కుల విషయంలో గిరిజన కార్మికులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. బోనస్ డబ్బులు నేరుగా వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. కార్మికులకు చెల్లించే బోనస్ విషయంలో కాలయాపన చేయకుండా వెంటనే చెల్లించే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

'టెన్త్'లో బ్యాక్



ఫలితాల్లో వెనుకబడ్డ ఉమ్మడి ఖమ్మం జిల్లా

ఖమ్మం 18, భద్రాద్రి కొత్తగూడెం 29వ స్థానం

- ఖమ్మం 88.72%, భద్రాద్రి 78.53% ఉత్తీర్ణత
- గతేడాదితో పోల్చితే ఖమ్మం ఉత్తీర్ణతలో వెనుక..నాలుగు స్థానాలు ముందుకు
- ఉత్తీర్ణత (88.86%) తగ్గినా యథాస్థానంలో భద్రాద్రి
- ఉమ్మడి జిల్లాలోనూ బాలికలదే పైచేయి

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆశించిన మెరుగుదల కనబరచలేకపోయింది. గతేడాదితో పోల్చితే ఉత్తీర్ణత శాతం తగ్గింది. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఖమ్మం 18వ స్థానంలో ఉండగా భద్రాద్రి కొత్తగూడెం 29వ స్థానంలో నిలిచింది. 2021-22 ఫలితాలతో పోల్చితే ఉత్తీర్ణతపరంగా 2022-23లో ఉభయ జిల్లాలు వెనుకబడినా స్థానాల విషయంలో ఖమ్మం జిల్లా నాలుగు అడుగులు ముందుకు వేసింది.

గతేడాది ఖమ్మం జిల్లా 90% ఉత్తీర్ణత సాధించి 22వ స్థానంలో నిలువగా ఈ ఏడాది 88.72% ఉత్తీర్ణతతో 18వ స్థానంలో నిలిచింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గతేడాది 88.86% ఉత్తీర్ణత సాధించగా ఈ ఏడాది పదిశాతం తగ్గి 78.53%కు పడిపోయినా స్థానాలపరంగా ఎలాంటి మార్పులేదు. ఇక ఇరు జిల్లాల్లోనూ బాలికలే ముందంజలో నిలిచారు. ఖమ్మంలో బాలురు 84.58% ఉత్తీర్ణత సాధించగా మరో నాలుగు శాతం అధికంగా బాలికలు 88.53% ఉత్తీర్ణత నమోదు చేశారు. భద్రాద్రిలోనూ బాలురతో పోలిస్తే బాలికలు నాలుగుశాతం అధిక ఉత్తీర్ణత సాధించారు. బాయ్స్ 76.06%, బాలికలు 80.87% ఉత్తీర్ణులయ్యారు.

ఉత్తీర్ణతలో వెనుకబడిన ఖమ్మం

ఉత్తీర్ణతలో ఖమ్మం గతేడాదితో పోల్చితే వెనుకబడింది. రాష్ట్రవ్యాప్తంగా ఉత్తీర్ణత శాతం తగ్గిన నేపథ్యంలో జిల్లా కూడా వెనుకబడింది అని సర్దుకుపోవాల్సి వస్తుంది. జిల్లా నుంచి 16,826 మంది విద్యార్థులు ఏప్రిల్ 3వ తేదీ నుంచి నిర్వహించిన పరీక్షలకు హాజరుకాగా వీరిలో 14,928 (88.72%) ఉత్తీర్ణులయ్యారు. బాలురు 8,739 మందికి 7,604 (84.68%) మంది పాస్ అయ్యారు. బాలికలు 8,087 మందికి 7,324 (88.53%) ఉత్తీర్ణులయ్యారు. టీచర్ల బదిలీలు, జీవో 317, వేతనాలు సకాలంలో చెల్లించకపోవడం ఉత్తీర్ణతపై ప్రభావం చూపిందనే వాదన ఉపాధ్యాయవర్గాల నుంచి వినిపిస్తోంది.

మెరుగుపడని భద్రాద్రి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏమాత్రం మెరుగుపడక పోగా ఉత్తీర్ణత పరంగా మరింత దిగజారింది. గతేడాది ఫలితాల్లో 29వ స్థానంలోనే ఉన్న జిల్లా ఈ ఏడాది కూడా అదే స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. పైగా పదిశాతం ఉత్తీర్ణత తగ్గటం ఆందోళన కలిగిస్తోంది. జిల్లాలో 301 స్కూల్స్ నుంచి 12,481 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వీరిలో 9,801 (78.53%) మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు 6,087 మందికి 4,630 (76.06%) మంది పాస్ అయ్యారు. బాలికలు 6,394 మందికి 5,171 (80.87%) ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలోని 36 పాఠశాలలు 100శాతం ఫలితాలు సాధించగా సున్నాశాతం ఫలితాలు ఏ ఒక్క స్కూల్‌లోనూ నమోదుకాకపోవడం ఊరట. జిల్లావ్యాప్తంగా 49 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించటం గమనార్హం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రెగ్యులర్ డీఈవో లేకపోవడం, పలు మండలాలకు విద్యాశాఖాధికారుల కొరత కారణంగా ఫలితాల్లో మెరుగుదల లేకపోయిందనే ఆరోపణ ఉంది.

10/10 జీపీఏ సాధించిన గౌతమ్ సాయి

నవతెలంగాణ భద్రాచలం రూరల్



తెలంగాణ ఎస్ఎస్‌సీ బోర్డు విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన పొరెల్లి గౌతమ్ సాయి 10/10 జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా గౌతమ్ సాయి మాట్లాడుతూ తమ పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయుల విద్యా బోధన తోపాటు కావలసిన ప్రోత్సాహాన్ని అందించారని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ విజయానికి ప్రధాన కారుకులైన తన పెదనాన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాస్ ప్రోత్సాహంతో పాటు పరీక్షల సమయంలో తాను చేసిన సలహాలు, సూచనలు మంచి ఫలితం రావడానికి ఉపయోగపడ్డాయని గౌతమ్ స్పష్టం చేశారు. గౌతమ్ సాయి సాధించిన విజయం పట్ల పట్టణ ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

తునికాకు బోనస్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

- అడవుల సంరక్షణ ప్రతీ ఒకరి బాధ్యత

నవతెలంగాణ-కరకగూడెం



మండల కేంద్రంలో అటవీశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన తునికాకు సేకరణదారులకు బోనస్ చెక్కులను రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఎమ్మెల్యే రేగా కాంతారావు చేతుల మీదగా చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం హరితహార కార్యక్రమంలో భాగంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, విప్ రేగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ గిరిజనులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, గిరిజనులే అడవులను కాపాడు కోవాలని, అడవుల సంరక్షణతోనే గిరిజనుల సమగ్రాభివృద్ధి ముడిపడి ఉన్నదని అన్నారు. సీఎం కేసీఆర్ అడవులు, ఆదివాసుల సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. అడవులనే నమ్ముకుని ఉన్న ఆదివాసుల జీవన సంస్కృతులను కాపాడటానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ క్రమంలోనే పోడు భూములకు ఆర్వోఎఫ్ ఆర్ పట్టాలు పంపిణీ చేసేందుకు సర్వం సిద్ధమైందని తెలియజేశారు. అటవీ ఉత్పత్తులపై ఆధారపడే గిరిజనుల జీవనోపాధికి అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. తునికాకు సేకరించే కూలీలకు లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తునికాకు సేకరణ చార్జీలతో పాటు రెవెన్యూ నెట్ షేర్ (బోనస్)ను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తున్నదని అన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ రేగా మాట్లాడుతూ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆధ్వర్యంలో అడవులను రక్షించేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నారని, అడవుల సంరక్షణకు ఆయన ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. త్వరలోనే ఆర్వోఎఫ్ ఆర్ పట్టాలను అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్ ఆర్.యం.దొబ్రియల్, సీసీఎఫ్ భీమా నాయక్, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అటవీ అధికారి రంజిత్, రజినీ, తహసీల్దార్ ఉషా శారద, డిప్యూటీ తహసీల్దార్ సంధ్య, మండల నాయకులు, ఫారెస్ట్ అధికారులు ప్రజా ప్రతినిధులు, ప్రజలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన "డిస్ట్రిక్ట్ పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్" వేడుకలు

- జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురం నందు
- క్రీడా స్ఫూర్తితో ఓటమిని కూడా ఆనందంగా స్వీకరించాలి
- ఎస్పీ వినీత్.జి

నవతెలంగాణ-కొత్తగూడెం



క్రీడల్లో గెలుపు, ఓటమి సమానమని, క్రీడా స్ఫూర్తితో ఓటమిని కూడా ఆనందంగా స్వీకరించాలని ఎస్పీ వినీత్.జి అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రాపురంలో బుధవారం రాత్రి డిస్ట్రిక్ట్ పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమం జరిగింది. గత మూడు రోజులుగా నిర్వహించిన క్రీడా పోటీలలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. నిర్వహించిన అన్ని క్రీడా పోటీలు కూడా ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగాయి. ముగింపు కార్యక్రమంలో ఎస్పీ ఆయన సతీమణి ప్రీతి పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు, షీల్డు అందజేశారు. తొలుత 100 మీటర్ల పరుగు పందెం ఫైనల్, టగ్ ఆఫ్ వార్ ఫైనల్ పోటీలను నిర్వహించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ నిరంతరం విధి నిర్వహణలో ప్రజలకు సేవలందిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందిని ఈ స్పోర్ట్స్ మీట్ ద్వారా కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరికీ క్రీడలు, వ్యాయామం ఒక భాగంగా ఉండాలని, ముఖ్యంగా పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడానికి ఏదో ఒక వ్యాయామం గానీ, క్రీడను గానీ అలవాటుగా చేసుకోవాలని సూచించారు.

అనంతరం ఈ క్రీడలలో గెలిచిన క్రీడాకారులకు బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం స్పోర్ట్స్ మీట్‌కు ప్రతీకగా సూచించే పోలీస్ పతాకాన్ని గౌరవ ఎస్పీకి క్రీడాకారులు అందించారు. క్రీడా పోటీల్లో అన్ని సబ్ డివిజన్ల నుండి పోలీస్ అధికారులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, డిఎస్పీలు రెహమాన్, వెంకటేష్, రాఘవేంద్రరావు, రమణమూర్తి ఆర్ఐలు, సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

పది పరీక్షా ఫలితాల్లో గురుదేవ్ ప్రభంజనం

నవతెలంగాణ-చర్ల



పది పరీక్ష ఫలితాల్లో స్థానిక గురుదేవ్ విద్యాలయం ప్రభంజనం చాటింది. బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో గురుదేవ్ విద్యాలయం విద్యార్థులు మండలం వ్యాప్తంగా అత్యధిక ఉత్తీర్ణత సాధించారు. గురుదేవ్ విద్యాలయం నుండి 37 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 36 మంది విద్యార్థులు అత్యధిక జీపీఏలు పొంది 97.29శాతం ఉత్తీర్ణత సాధించి మండలంలోనే అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించిన స్కూల్‌గా నిలిచింది. ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు వరుసగా ఉప్పునూతుల లక్ష్మీ ప్రసన్న 9.5 జీపీఏ, మొసలి భావన శ్రీ లక్ష్మి 9.3, మాడెం వెంకట సత్య సంతోష్ 9.3, పరుచూరి రోషన్ కాశ్యప్ 9.2, గడ్డం మేఘ నక్షత్ర 9.0, బట్టా సందీప్ 9.0 జీపీఏ సాధించినట్లుగా గురుదేవ్ విద్యాలయం ప్రిన్సిపాల్ హెచ్‌జివి.ప్రసాద్ తెలిపారు. ఇంతటి విజయానికి కారణమైన విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి స్కూల్ యాజమాన్యం మండల విద్యాశాఖాధికారి బి.ఝుంకి లాల్ ప్రత్యేక అభినందనలు తెలియచేశారు.

పది పరీక్షల్లో త్రివేణి విద్యార్థులు విజయకేతనం

- ప్రథమ స్థానంలో ఎం.భవిత 10/10 జీపీఏ

నవతెలంగాణ-పాల్వంచ



రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ బుధవారం 10వ తరగతి పరీక్ష ఫలితాలు విడుదల చేసింది. ఈ ఫలితాల్లో పాల్వంచలోని త్రివేణి పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. 10/10 జీపీఏ మార్కులతో ఎం.భవిత ప్రథమ స్థానంలో నిలిచింది. 9.8 గ్రేడ్ పైగా ముగ్గురు, 9.7 గ్రేడ్ పైగా ఆరుగురు, 9.5 గ్రేడ్‌కు పైగా పదిమంది, 9.3 గ్రేడ్ పైగా 11 మంది, 9.2 గ్రేడ్ పైగా 13 మంది, 9.0 గ్రేడ్‌కు పైగా 17 మంది విద్యార్థులు అత్యుత్తమ ఉత్తీర్ణతను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బి.ఎన్ రమేష్, కిడ్స్ ఇంచార్జ్ జి.కవిత మంచి గ్రేడ్లు సాధించిన విద్యార్థులకు స్వీట్లు తినిపించి పుష్ప గుచ్చాలతో సత్కరించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ జి.వీరేంద్ర చౌదరి, జగదీష్, సీఆర్‌ఓకే మురళీకృష్ణ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేయగా పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



పది పరీక్షలలో జ్యోతి హై స్కూల్ విజయకేతనం

నవతెలంగాణ-భద్రాచలం

పదో తరగతి పరీక్ష ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన జ్యోతి హై స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగిరేశారు. ప్రధానంగా పి.రిషిత 9.5/10, ఎస్ ప్రణయ్ 9.5/10తో పాటు బి.సంజయ్ 8.8/10, పుష్పలత 8.5/10, సిహెచ్ వినీల 8.3/10, బి.విక్రాంత్ 8.0/10, ఈ సంతోష్ 8.0/10 మార్కులు సాధించి పట్టణంలోనే అత్యుత్తమ ఫలితాలను సాధించారు. ఈ సందర్భంగా జ్యోతి హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మంచి ఫలితాలు సాధించగలిగామని స్పష్టం చేశారు. సామాన్యులకు కార్పొరేట్ విద్యను అందుబాటులోకి తేవాలన్న ఉద్దేశంతో జ్యోతి హై స్కూల్ని నెలకొల్పామని దానికి అనుగుణంగానే ప్రతి సంవత్సరం ప్రతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని స్పష్టం చేశారు.

పది పరీక్షల్లో నారాయణ స్కూల్ వంద శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-పాల్వంచ



పది పరీక్షల్లో పాల్వంచలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 100శాతం ఫలితాలను సాధించింది. 10 గ్రేడ్లకు గాను డి.నందిని 9.8, ఆర్.శ్రీ హర్షిని 9.5, కే.సాయి గణేష్ 9.3, డి.కౌశిక్ 9.3, ఎం.లక్ష్మి రజిత 9.2, ఎన్.శ్రీవిద్య 9.2, ఎస్.కె షమీనా 9.2, బి.ప్రవళిక 9.2, ఎమ్.సాత్విక 9.2, డి.సంతోష్ 9.2, పాయింట్లు సాధించి ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా ఖమ్మం జోన్ ఏజీఎం ఎస్.వేణుగోపాలరావు, నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.నాగభూషణం, హై స్కూల్ డీన్ చంటి, ప్రైమరీ ప్రీ ప్రైమరీ ఇన్చార్జులు శరణ్య, పద్మ తదితరులు విద్యార్థులను అభినందించారు.

వీవోఏలకు గుర్తింపు కార్డులు అందించాలి : సీఐటీయూ

నవతెలంగాణ భద్రాచలం రూరల్



ఐకెపి వీవోఏలు చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారానికి 24వ రోజుకు చేరింది. ఈ దీక్షలను సీఐటీయూ పట్టణ కన్వీనర్ ఎంబి నరసారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. గత 24 రోజుల నుంచి చేస్తున్న వీవోఎస్ సమ్మెకి రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి న్యాయం చేయలేదని వారి న్యాయమైన డిమాండ్లను ఎందుకు అమలు చేయట్లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వీఓఏలకు కనీస వేతనం రూ.26000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, వారికి ఐడి కార్డులు ఇవ్వాలి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని వీవోఏల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళ పట్టణ కన్వీనర్ మర్లపాటి రేణుక, సిఐటియు పట్టణ కమిటీ సభ్యులు నాగరాజు, వీవోఏ సంఘం కోశాధికారి సీతారత్నం, రాము, రమాదేవి, రోజా కుమారి, సల్మా, కళావతి, సుజాత, కృష్ణవేణి, యశోద, ఎస్‌హెచ్‌జి సభ్యులు వివిధ డ్వాక్రా గ్రూపు లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లోనూ గురుకులం సత్తా..

వందశాతం ఉత్తీర్ణత పొందిన మైనార్టీ బాలికలు పాఠశాల

నవతెలంగాణ - అశ్వారావుపేట

మంగళవారం వెలువడిన ఇంటర్మీడియేట్ ఫలితాల్లో నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేటలో గల టిఎంఆర్ఐఇఎస్ (తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ సొసైటీ) బాలికలు కళాశాల విద్యార్థులు ఉత్తమ ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ పరంపరలోనే బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లోనూ ఇదే సంస్థకు చెందిన పాఠశాలలో పరీక్ష రాసిన 31 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 100 శాతం ఉత్తీర్ణత పొందారు.

మండలంలోని అన్ని యాజమాన్యాలు పరిధిలోని మొత్తం 18 పాఠశాలలు ఉండగా మొత్తం 529 మంది పరీక్షలు రాసారు.ఇందులో 50 మాత్రమే ఫెయిల్ అయ్యారు. వీరిలో 10కి పది జీపీఏ సాధించిన వారు ముగ్గురు కాగా, 9కి పైగా జిపిఎ సాధించిన వారు 10 మంది విద్యార్థులు ఉన్నారు.100 శాతం శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు 05 మాత్రమే. మండల స్థాయి ఉత్తీర్ణత 91 శాతం నమోదు అయింది.

జవహర్ స్కూల్ కు చెందిన ఎస్.అన్విత,కె.చరణ్ కార్తీక్,సూర్య స్కూల్ కు చెందిన వి.అంజలిలు 10కి 10 జిపిఎ సాధించి మండల స్థాయి ఉత్తమ ఫలితాలు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎం.పి.పి శ్రీరామమూర్తి, ఎం.ఇ.ఒ క్రిష్ణయ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు.





బాధ్యత లేని అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఒకవైపు మీటింగు మరో వైపు సెల్ ఫోన్లోలో బిజీ బిజీ

నవతెలంగాణ-వేంసూరు

మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు ఉపాధి హామీ పనులపై ఏపీడి సమీక్ష సమావేశం నిర్వహిస్తుంటే సంబంధిత శాఖ అధికారులు సెల్ఫోన్లో బిజీబిజీగా గడిపారు. సమావేశాలు జరిగే సమయంలో ప్రతిసారి ఫోన్లతో గడపటం ఆనవాయితీగా మారింది. ఎంపీడీవో మారటం కొత్తగా వచ్చిన ఎండిడీఓ ఆయా శాఖలపై మెతక వైఖరి అవలంభించడం వలన క్రింది స్థాయి అధికారులు ఆడింది ఆటా ఆడిందే పాట అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. కింది స్థాయి అధికారులు సైతం సమావేశాలలో డివిజన్ స్థాయి అధికారుల పక్కన కూర్చోబెట్టడం ఏమిటి అని చర్చ జరుగుతుంది.

గ్రీన్ ఫీల్డ్ హైవే ఎగ్జిట్ నిధులు మంజూరు పట్ల హర్షం

తుమ్మలకు మండల ప్రజలు కృతజ్ఞతలు

నవతెలంగాణ-వేంసూరు

మండల కేంద్రంలో గ్రీన్ ఫీల్డ్ హైవే ఎగ్జిట్‌కు కృషితో పాటు 12.33 కోట్ల నిధులు మంజూరయ్యేందుకు కృషిచేసిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వెల్ది జగన్ మోహన్ రావు, మాజీ ఎంపీపీ రాచూరి గంగరాజు, జిల్లా నాయకులు బండి గుర్నాథ్ రెడ్డి, మామిళ్ళపల్లి వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యక్తిగత ప్రయోజనాలకు తావివ్వకుండా నిరంతరం ప్రజల ప్రయోజనాలకు తన అధికారాన్ని పలుకుబడిని ఉపయోగించి ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు.



ఎస్ఎస్సి ఫలితాలలో

బాల భారతి విద్యాలయం విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-తల్లాడ

బుధవారం ప్రకటించిన ఎస్ఎస్సి ఫలితాలలో తల్లాడ బాల భారతి విద్యాలయం విద్యార్థులు మండల స్థాయిలో అత్యుత్తమ ఫలితాలను సాధించి తమ సత్తా చాటారు. 10/10 జిపిఎ సాధించారు. 9 ఆపైన జిపిఎ సాధించిన విద్యార్థులు 26 మంది, 100% విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్, కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

ప్రభుత్వ పాఠశాలలకు మళ్లీ నిరాశే..

- పదిలో సగం కూడా పాస్ కాని వైనం
- విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న ఉపాధ్యాయులు
- పేదవారికి చదువు అందేది ఎప్పుడు ?

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

మొన్న ఇంటర్, నిన్న పది పరీక్షల్లో ఒకే రీతిలో ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్ అయినారు. మండలంలో ప్రభుత్వ కళాశాలల్లో పాఠశాలల్లో ఉద్యోగం చేసే ఉపాధ్యాయులు పిల్లలను కార్పొరేట్ కళాశాలల్లో కార్పొరేట్ పాఠశాలల్లో చేర్పించి ఫలితాలు నాడు ఎంతో వారి ఫలితాలు చూసుకొని సంబరాలు చేసుకుంటూ స్వీట్లు పంపిణీ చేస్తూన్నారు. కాని వారు పాఠాలు చెప్పే కళాశాలల్లో పాఠశాలల్లో మాత్రం విద్యార్థులు సగానికి పైగా ఫెయిల్ అవుతున్నారని పలువురు విద్యార్థులు తల్లితండ్రులు బహిరంగంగానే ఉపాధ్యాయులుపై విమర్శలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ స్థాయి కంటే ప్రభుత్వ విద్య సంస్థలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెపుతూ ఉంది. కాని కింది స్థాయిలో అది ఎక్కడ అమలు కావడం లేదుని మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం వచ్చిన పది ఫలితాలు సాక్షిగా బహిర్గతం అయ్యింది. మండలంలో పది ఫలితాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నపురెడ్డిపల్లి 67 మందికి 18 మంది పాస్ అయి 49 మంది ఫెయిల్ అయినారు. యర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 32 మందికి 22 మంది పాస్ అయి 10 మంది ఫెయిల్, రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 11 మందికి 6 పాస్ అయి 5 మంది ఫెయిల్, అన్నపురెడ్డిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలురు పాఠశాలలో 77 మందికి 66 మంది పాస్ అయి 11 మంది ఫెయిల్, అన్నపురెడ్డిపల్లి బాలిక గురుకుల పాఠశాలలో 77 మందికి 67 మంది పాస్ అయి 10 మంది ఫెయిల్, అన్నపురెడ్డిపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 51 మందికి 39 మంది పాస్ అయ్యారు. మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 49 మంది ఫెయిల్ అవ్వడంతో అసలు ఆ పాఠశాలలో విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులు నెలకు ఒక్కొక్కరు ఎంత జీతం తీసుకుంటున్నారు ఎంత అలవెన్స్ తీసుకుంటున్నారు, వాటికి తగిన విధంగా అయిన విద్యార్థులుకు పాఠాలు బోధించడం లేదు. కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 12 మంది విద్యార్థులు ఫెయిల్ అవ్వడంతో అసలు ప్రభుత్వ పాఠశాల టీచింగ్ సిబ్బంది విద్యార్థులుకు పాఠాలు చెపుతున్నారు లేదా అని అనుమానం వస్తుంది. ఏజెన్సీ ప్రాంతం కావడంతో మారుమూల గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు ఉండటంతో కొంత మంది ఉపాధ్యాయులు పాఠశాలకు సమయ పాలన పాటించకుండా వారికి ఇష్టం వచ్చినప్పుడు రావడం, పోవడం చేస్తున్నారు. కొందరు ఉపాధ్యాయులు అయితే మద్యం సేవించి కూడా పాఠశాలకు వస్తున్నారని విద్యార్థులు చెబుతున్నారు. స్థానికంగా ఉండకుండా వందల కిలోమీటర్లు దూరం నుండి వచ్చి పోతు స్థానికంగా ఉంటున్నట్లు ఏజెన్సీ అలవెన్సులు మొత్తం తీసుకుంటూ అటు ప్రభుత్వాన్ని ఇటు విద్యార్థులును మోసం చేస్తున్నారు. మండలానికి రెగ్యులర్ మండల విద్యాశాఖ అధికారి లేకపోవడంతో ఉపాధ్యాయులు ఇష్టమొచ్చిన ఆటలు సాగుతున్నాయి. వారి ఆగడాలకు రానున్న విద్యా సంవత్సరంలో అయిన బ్రేక్ వేయాలని పలువురు విద్యావేత్తలు కోరుకుంటున్నారు.



ఇది అంత ఒక ఎత్తు అయితే కొన్ని హాస్టల్లో చదువుతున్న విద్యార్థులు వారి ఇళ్ళల్లో ఏదైన శుభకార్యం వున్నప్పుడు తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి ఒక్క రోజు సెలవు అడిగినా ఇంటికి పంపించలేదు. కొందరు ప్రిన్సిపాల్ ఒక్క రోజు అనుమతితో ఇంటికి తీసుకు పోయి మరుసటి రోజు పాఠశాలకు పంపివ్వమని అనుమతి ఇచ్చిన క్లాస్ టీచర్లు అనుమతి ఇవ్వకుండా పాఠశాలలో ఉంచుకున్నారు. ఒక్క రోజు కూడా సెలవు ఇవ్వడం లేదు అంటే ఎంతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అనుకున్నామని కాని క్లాస్ టీచర్లు సోయింగ్ మాత్రమే చేశారని విద్యార్థులు తల్లితండ్రులుకు పది ఫలితాలు చూశాక అర్థమయ్యిందని వాపోతున్నారు. పది ఫలితాల్లో ఒక్కో పాఠశాల నుండి పదులు సంఖ్యలో ఫెయిల్ అవ్వడం వందకి వంద శాతం ఉపాధ్యాయులుదే తప్పు అని విద్యార్థులు తల్లిదండ్రులు ఎంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విద్యా వ్యవస్థలో మార్పు రాకపోతే రానున్న రోజుల్లో ప్రభుత్వ విద్యా సంస్థలపై నమ్మకం పోయి పాఠశాలలు మూత పడే పరిస్థితి వస్తుందని వెంటనే మండలంలో ప్రభుత్వ పాఠశాలలో వచ్చిన ఫలితాలపై ఉన్నత అధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకొని వి తల్లిదండ్రులు, విద్యావేత్తలు డిమాండ్ చేస్తున్నారు.

దేశంలోని ధాన్యం కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య

నువతెలంగాణ-పెనుబల్లి

రాజకీయ స్వార్థం కోసం రైతులను తప్పుదోవ పట్టించటం సరైన పద్ధతి కాదనని ధాన్యం కొనుగోలు పట్ల రైతులెవ్వరు అధైర్య పడద్దని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ధాన్యం కొనుగోలుకు రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో అన్ని ఏర్పాట్లను చేశామని అన్నారు. పెనుబల్లి మండలం, ముత్తగూడెం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేశామని రాజకీయ స్వార్థం కొరకు కొన్ని పార్టీలు రైతులను తప్పుదోవ పట్టిస్తూ ఆందోళనకు గురి చేస్తున్నారని, మరికొందరు వడ్లు తూర్పులు పట్టొద్దు వారే కొనుగోలు చేస్తారు అని తప్పుదోవ పట్టిస్తూ రాజకీయాలు చేస్తున్నారని అటువంటి రాజకీయాలు సరైన పద్ధతి కాదని ఇకనైనా మానుకోవాలని ఎమ్మెల్యే సండ్ర హెచ్చరించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలుకు రాష్ట్రస్థాయిలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వ గోడౌన్లు సరిపోని, పక్షంలో ప్రైవేటు గోడౌన్లు అద్దెకి తీసుకొని ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల అకౌంట్లో తగు నగదును సత్వరంగా జమ చేసే విధంగా ఏర్పాట్లు చేస్తూ ధాన్యం కొనుగోలు పట్ల చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ఖాటా వేసిన మూడు రోజుల్లో రైతుల ఎకౌంట్లో నగదు జమ అయ్యేటట్లు జీవో ని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందన్నారు. యాదాద్రి భువనగిరి, పెద్దపల్లి జిల్లాల్లో ధాన్యాన్ని దిగుమతి చేసుకునే విధంగా అనుమతులు



జారీ చేశామన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా యంత్రాంగం, సివిల్ సప్లై అధికారులు, మంత్రులు, ఎంపీలు, శాసనసభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు సైతం ధాన్యం కొనుగోలు పట్ల రైతులు పక్షాన పని చేస్తున్నామన్నారు.

మైనారిటీ గురుకుల కళాశాల ఇంటర్ విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-బూర్గంపాడు

విడుదలైన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాల్లో తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల కళాశాల బూర్గంపాడు విద్యార్థులు అత్యధిక మార్కులతో తమ ప్రతిభను చాటారు. ద్వితీయ సంవత్సర విద్యార్థుల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం చదువుతున్న సీఈసీ గ్రూపు విద్యార్థినులు ఎస్.కె. అరిషియా 951/1000 లతో మొదటి స్థానంలోనూ, ఎం.డి. సానియా 949/1000 మార్కులతో రెండవ స్థానం లోనూ, పి.యక్షిత 935/1000మూడో స్థానం లోనూ నిలిచారు. పది మంది విద్యార్థులు 900 పైగా మార్కులు సాధించారు.అదేవిధంగా హెచ్ఈసి గ్రూపు విద్యార్థినిలు గీత 916/1000 మొదటి స్థానంలోనూ, పి. సంకీర్తన 911/1000 ద్వితీయ స్థానంలోనూ, పి.అర్షహను 908/1000 మూడో స్థానంలోనూ నిలిచారు. అదేవిధంగా ఇంటర్ ప్రథమ సంవత్సర సీఈసీ విద్యార్థులలో కూడా అత్యధిక మార్కులు సాధించి మొదటి స్థానంలో ఎం.డి. బుష్రా 454/500 మొదటి స్థానంలోనూ ఎస్ కె మైమున్న 449/500 స్థానంలోనూ, ఎస్ కె ఆయుషకుశ్రిత్ 443/500 మూడో స్థానంలో నిలిచారు. హెచ్సీసీ గ్రూప్ లో పి. ప్రనూష 429/500మొదటి స్థానంలో, ఎస్ కె. ఆఫ్రిని 414/500 ద్వితీయ స్థానంలో, ఎస్ కె. సుమిత్ర 389/500 తృతీయ స్థానంలో నిలిచారు. అద్భుత మైన ఫలితాలను విద్యార్థులు సాధించడానికి మా వెనకల ఉండి నడిపించిన తెలంగాణ మైనారిటీ సొసైటీ వారికి కళాశాల బోధన సిబ్బందికి, బోధనేతర సిబ్బందికి, తల్లిదండ్రులకు ధన్యావాదాలు, విద్యార్థులకు శుభాకాంక్షలను కళాశాల ప్రధానోపాధ్యాయులు కె. హిమబిందు పేర్కొన్నారు.

రైతుల నమోదు ప్రక్రియను వేగవంతం చేయండి

- ఫీల్డ్ కోఆర్డినేటర్లను ఆదేశించిన సిసిఎక్స్ జిల్లా మేనేజర్, జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి

నవతెలంగాణ-పినపాక

రెండు పంటలు వరి సాగు చేసే రైతుల వివరాల నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సిసిఎక్స్ఏడబ్ల్యూడి ప్రాజెక్ట్ జిల్లా మేనేజర్, జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి సంబంధిత శాఖ ఫీల్డ్ కోఆర్డినేటర్లను ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదన్నారు. బుధవారం పినపాక మండలం జానంపేట రైతు వేదిక వద్ద సిసి ఎక్స్ ఫీల్డ్ కోఆర్డినేటర్ల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ రెండు పంటలు వరి సాగు చేసే రైతులందరూ ఏడబ్ల్యూడి ప్రాజెక్టులో తమ పేర్లు నమోదు చేసుకుని వరి సాగులో తడి, పొడి సాగునీటి పద్ధతి పాటించి ఆర్థిక ప్రోత్సాహక ప్రయోజనం పొందాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద పినపాక మండలంలో సుందరయ్య నగర్, భూపతిరావుపేట, జానంపేట, ఇప్పలగుంపు, మద్దులగూడెం, సింగిరెడ్డిపల్లి, అమరారం, ముకుందాపురం, పాండురంగాపురం, చేగరిశల, టీ.కొత్తగూడెం, భీమవరం, వీరాపురం తదితర గ్రామాల్లో రైతుల నమోదు కార్యక్రమం వేగవంతంగా సాగుతుందన్నారు. అదేవిధంగా కరకగూడెం మండలంలో అనంతారం, పద్మాపురం, చొప్పాల, మొగిలితోగు, కొత్తూరు, ముత్తారం, తదితర గ్రామాల్లో రైతు నమోదు కార్యక్రమం ఇప్పటికే ప్రారంభమైందని దీనిని మరింత వేగవంతం చేయాలని సాంబశివరెడ్డి అన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ ప్రారంభం జూన్ మాసం నుండి పినపాక, కరకగూడెం మండలాల్లో అన్ని గ్రామ పంచాయతీలలో ముందుగా రైతు అవగాహనా సదస్సులు నిర్వహించాలని ఇందుకు అవసరమైన బడ్జెట్ వెంటనే మంజూరు చేస్తామని సాంబశివరెడ్డి ప్రకటించారు. కరకగూడెం మండలంలో వ్యవసాయ శాఖతో కలిసి ఒక ప్రత్యేక రైతు సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. సిసిఎక్స్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని నాసిరెడ్డి సాంబశివరెడ్డి సూచించారు. ఫీల్డ్ కోఆర్డినేటర్ల మొబైల్ నెంబర్లు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించడంతోపాటు రైతులందరికీ తెలిపేలా అందుబాటులో ఉంచాలన్నారు. గడిచిన మార్చి నెలాఖరులోపు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పైపు ఇన్వాల్ జియో మ్యాపింగ్ గెట్ డేటా వివరాలు నమోదు సంపూర్ణంగా పూర్తి అయిన రైతులకు వచ్చే జనవరి మాసంలో ఎకరానికి ఎనిమిది వందల రూపాయలు చొప్పున ఆర్థిక ప్రోత్సాహం చెక్కులను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ నెల 6న జానంపేట రైతు వేదికలో నిర్వహించిన స్టేక్ హోల్డర్స్ రైతు సమావేశాన్ని విజయవంతం చేసిన రైతులకు ప్రజాప్రతినిధులకు, ఫీల్డ్ కోఆర్డినేటర్లకు, సిసి ఎక్స్ సిబ్బందికి ,మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో క్లస్టర్ కోఆర్డినేటర్ పసుపులేటి కార్తీక్, ఫీల్డ్ కోఆర్డినేటర్లు పొనుగోటి సాయి, తేజస్, బాబురావు, సంకాపురం శ్రీనివాస్, మండదపు సాంబశివరావు, నరేష్ ,సహాయకులు సాయి ,తదితరులు పాల్గొన్నారు.



సాంబశివరెడ్డికి సిబ్బంది కేటాయింపు

జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్గా విధులు నిర్వహిస్తున్న నాసిరెడ్డి సాంబశివరెడ్డికి భారత ప్రభుత్వం పీఏ, అటెండర్ని నియమించగా, సిసి ఎక్స్ యాజమాన్యం ఏడబ్ల్యూడి ప్రాజెక్టు కింద ఐదుగురు క్షేత్రస్థాయి సిబ్బంది, ఎఫ్సిలను నియమించింది.

చెట్లను పూజించడం గిరిజనుల జీవన విధానం

- దళిత బంధు తరహాలోనే గిరిజన బంధు

- తునికి ఆకు బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

నవతెలంగాణ-దుమ్ముగూడెం

భద్రాద్రి కొత్తగూడెం అటవీ ప్రాంతమని, ఈ జిల్లాలో ఉన్న గిరిజనులు అడవులనే నమ్ముకుని చెట్లను పూజించే సంస్కృతి మాది అని పినపాక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం ప్రభుత్వ వైద్యశాల ఆవరణలోని క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన తునికి ఆకు బోనస్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూముల విషయమై ప్రభుత్వానికి గిరిజనులకు మధ్య జరుగుతున్న వివాదాన్ని తాను స్వయంగా అటవీ శాఖ మంత్రికి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. కేసీఆర్ మంచి ఆలోచనతో పోడు చేసుకున్న ప్రతి ఒక్కరికీ హక్కు పత్రాలు అందజేసేందుకు సర్వే చేపట్టారని అన్నారు. భద్రాచలం డివిజన్లో 11 వేల మందికి లబ్ధి చేకూరనుందన్నారు. ఇంకో ఆరు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయని ముఖ్యమంత్రిగా కె.చంద్రశేఖర్రావు మూడవ సారి ప్రమాణస్వీకారం చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. భద్రాచలం అభివృద్ధి విషయంలో రాజీ పడే పని లేదని, కరకట్టల నిర్మాణాల కోసం రూ.1600 కోట్లు కేటాయించామన్నారు. సున్నంబట్టి వద్ద ఎత్తి పోతల పథకం నిర్మించి మండలంలో ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తామన్నారు.



రాజకీయ దుమారం లేపుతున్న రేగా మాటలు

తునికి ఆకు కార్మికులకు బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చి ఆయన రాజకీయంగా మాట్లాడుతున్న మాటలు రాజకీయ దుమారం లేపుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీతో సిపిఐ(ఎం), సిపిఐ పార్టీలు కలిసి పోటీ చేసేందుకు ఒక అవగాహనకు వచ్చాయి. పొత్తులో భాగంగా భద్రాచలం సీటును సిపిఐ(ఎం) పార్టీ కేటాయించినట్లు సిపిఐ(ఎం) పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రకటించారు. కాని రేగా కాంతారావు మాత్రం భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పోటీ చేస్తుందనే ఆయన మాటలు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల్లో సైతం గందరగోళాన్ని సృష్టిస్తున్నాయనే చెప్పవచ్చు. ఇదే తరహాలో పలు సభల్లో రేగా మాట్లాడిన మాటలకు ముఖ్యమంత్రి సున్నితంగా మందలించినట్లు సమాచారం. ప్రభుత్వ విప్ హోదాలో రాజకీయ దుమారానికి తావు లేకుండా ఒక అవగాహనతో మాట్లాడితే కార్యకర్తల్లో నెలకొన్న గందరగోళానికి తెర పడుతుందనే చెప్పవచ్చు.

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా జడ్పీహెచ్ఎస్ మడుపల్లి విద్యార్థులు

నవతెలంగాణ-మధిర

తెలంగాణరాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మడుపల్లి విద్యార్థులు నాలుగు 10/10 జీపిఎస్ లు సాధించి 92.16 పాస్ పర్సంటేజ్ తో విజయ దుందుభి మోగించారు.మండలంలోనే అత్యధిక సంఖ్యలో నాలుగు 10/10 జీపిఎస్ లు సాధించిన ప్రభుత్వ పాఠశాలగా మడుపల్లి పాఠశాలను నిలపటం గ్రామానికి గర్వకారణమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోలా పద్మావతి విద్యార్థులను అభినందించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నందు అగ్రస్థానంలో నిలిపిన విద్యార్థులకు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు షేక్ నాగూర్ వలి, తోట నరసింహారావు, వంకాయలపాటి వెంకటేశ్వరరావు, బూసా కోటేశ్వరరావు, కోనా బాబురావు, పైడిపల్లి కిషోర్, శీలం రామిరెడ్డి, జంగిలి యెహోషువ, తోట జ్యోతిర్మయి, కారుమంచి కష్టయ్య, భీమని రాణి, బొందిలి చైతన్య, చాట్ల చిట్టిబాబు, మరియు సిబ్బంది గౌస్ మొహిద్దీన్, సూర్య ప్రకాష్ రావు లు అభినందించారు.

బీజేపీ విధానాలను వ్యతిరేకించాలి

- దళిత బంధు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

- అంటూ బీఆర్ఎస్ నాటకం

- ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్తల

- సమావేశంలో పేర్ల మధు లంక వెంకటేశ్వర్లు ధ్వజం

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం అంబేద్కర్ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సంఘం రాష్ట్ర అధికారి ప్రతినిధి పేర్ల మధు మాదిగ, జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ. కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం దళితుల పట్ల అమానుషంగా, మానవత్వం లేకుండా అనేక రాష్ట్రాలలో వ్యవహరిస్తుందని ముఖ్యంగా దళితులపై అత్యాచారాలకు, హత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బిజెపి పాలిస్తున్న రాష్ట్రాలలో ఈ సంఘటనలు అధికంగా ఉందని అందుకే బిజెపి పార్టీని విధానాలను వ్యతిరేకించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పడిశాల వెంకన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎక్కిరాల రవికుమార్, పేర్ల శ్యామ్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు గుండ్ల విజయకుమార్, మహిళ విభాగం జిల్లా అధ్యక్షులు కే నాగమణి, జిల్లా నాయకులు చెరుకుపల్లి రాంబాబు పాల్గొన్నారు.

సెంట్రింగ్ షీట్లు ఎత్తుకెళ్లిన దొంగలు

పోలీసులకు ఫిర్యాదు చేసిన సెంట్రింగ్ మేస్త్రీలు, వర్కర్స్ యూనియన్

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

పని ప్రదేశంలో ఉంచిన సెంట్రింగ్కు సంబంధించిన మెటీరియల్ ఐరన్ షీట్లు, జాకీలు గత కొంతకాలంగా దొంగలు ఎత్తుకెళ్లి పాత ఇనుప కొట్లలో తక్కువ రేట్ కి అమ్ముతున్నారని ఖమ్మం టౌన్ సెంట్రింగ్ మేస్త్రీలు, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం సీపీ, టూ టౌన్ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఒక్క ఐరన్ షీట్ ఖరీదు రూ. 1100/ ఉంటుందని చెప్పారు. నిందితులను పట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నేలకుర్తి నర్సిరెడ్డి, అనుగోజు నరహరిచారి, ప్రధాన కార్యదర్శులు దెంచినాల రామాచారి, పాటి కృష్ణ, గౌరవ అధ్యక్షులు పాటి మోహన్ రావు, రామడుగు బస్వా చారి, బండి వెంకన్న, అబ్రపురి రామాచారి తదితరులు పాల్గొన్నారు.

10 పరీక్షా ఫలితాల్లో మిశ్రమ ఫలితాలు

నవతెలంగాణ-చంద్రుగొండ

10వ తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలో మిశ్రమ ఫలితాలు వెలుపడ్డాయి. చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 101 విద్యార్థులు గాను 59 మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోకలగూడెంలో 22 మంది గాను 18 మంది, మద్దుకూరు ఎనిమిది గాను ఇద్దరు ఉత్తీర్ణత సాధించారు. చంద్రుగొండ కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో 46 మందికి తాను 36 మంది, సెయింట్ జోసెఫ్ పాఠశాలలో 21 మందికి 20 ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ తెలిపారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మిశ్రమ ఫలితాలు రావడంతో సర్వత్ర విమర్శలు వెలుబడుతున్నాయి.

988 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన గాలిబు హారిక గౌడ్

నవతెలంగాణ-కల్లూరు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో పట్టణానికి చెందిన గాలిబు కృష్ణయ్య విజయలక్ష్మి దంపతుల కుమార్తె గాలిబు హారిక గౌడ్ 988 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది. వరంగల్ జిల్లాలోని హసన్పర్తి మండలంలో గల తెలంగాణ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలికలు)లో గాలిబు హారిక ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించింది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 988 మార్కులు తో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. బంధువులు తల్లిదండ్రులు గర్వపడేలా రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ హారికను తల్లిదండ్రులను వరంగల్లోని టీఎస్ ఆర్జెసి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బందం, సిబ్బంది తమ కళాశాల నుంచి ఇంటర్ సెకండియర్ ఎంపీసీ విభాగంలో 988 మార్కులతో రాష్ట్ర స్థాయి అత్యుత్తమ ర్యాంకు సాధించి కళాశాలకు పేరు తెచ్చిన.గాలి బు హారిక.కు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.





పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విజయ దుందుభి

నవ తెలంగాణ-మధిర

పదో తరగతి పరీక్ష ఫలితాలలో మధిర శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. టి.ఉదయశ్రీ, ఎస్.మాధురి ఇద్దరు విద్యార్థినిలు 10/10 పాయింట్లు సాధించారు. అదేవిధంగా 15 మంది విద్యార్థులు 9 పాయింట్లు పైన సాధించారు. అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కరస్పాండెంట్ బి.అంజన బాబు, స్కూల్ ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస రావు, డైరెక్టర్లు సిహెచ్. చందు, వెంకట నారాయణ అభినందనలు తెలియజేశారు.

పెనుబల్లి మండల ఏఈగా రమేష్



నవతెలంగాణ-పెనుబల్లి

పెనుబల్లి మండల పరిషత్ ఏఈగా రమేష్ కుమార్ పదవి బాధ్యతలు బుధవారం స్వీకరించారు. ఆయనను పంచాయతీ రాజ్ ఏఈ సాయికృష్ణ అభినందించారు.

జేపీఎస్‌లకు అండగా ఉంటాం

నవతెలంగాణ-కూసుమంచి

న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం 13 రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులను ప్రభుత్వం నోటీసులతో బెదిరిస్తుందని, అటువంటి బెదిరింపులకు జేపీఎస్ లు భయపడవద్దని ఏఐటీయూసీ మీకు అండగా ఉంటుందని జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నాలుగు మండలల జీపీఎస్ లు సంయుక్తంగా చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి గుండెపొంగు మల్లేష్, గ్రామ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-తల్లాడ

మండలంలోని కొడవటిమెట్ట గ్రామంలో బుధవారం కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.రవీందర్ రెడ్డి, సర్పంచ్ బద్దం నిర్మల, ఏఎంసి వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, వీఆర్ఏ జోన్ కన్వీనర్ బద్దం కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో స్టేట్ ర్యాంక్ సాధించిన శనగ జ్వలిత

సత్తా చాటిన మోరంపల్లి బంజర విద్యార్థిని

నవ తెలంగాణ -బూర్గంపాడు



బూర్గంపాడు మండలం పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన శనగ ముత్తయ్య కుమార్తె శనగ జ్వాలిత ఇంటర్ ఫలితాలలో స్టేట్ మూడో ర్యాంక్ సాధించి సత్తా చాటింది. ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుతూ ఒకేషనల్ గ్రూప్ (పి.ఎస్‌టిటి)లో 980/1000 సాధించి తను చదువుతున్న కాలేజీలో రెండవ ర్యాంకర్‌గా స్టేట్ లెవెల్ లో మూడో ర్యాంకర్‌గా మార్కులు సాధించి పలువురు విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. సాధారణ విద్యార్థిని అసాధారణ మార్కులు సాధించటం విశేషం. తండ్రి వృత్తిరీత్యా ఆటో డ్రైవర్ మధ్యతరగతి కుటుంబం రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి వీరిది. అయినప్పటికీ తన పేదరికాన్ని పక్కనపెట్టి తను ఉన్నత చదు వులు చదవాలన్న లక్ష్యంతో గురుకులంలో సీటు సాధించి రాత్రింబవళ్ల కష్టపడి ఉపాధ్యాయులు చెప్పిన మెలకువలను పాటిస్తూ కష్టపడి చదివి పేదరికాన్ని తరిమి కొట్టాలంటే అది విద్యతోనే సాధ్యమని నిరూపించి మోరంపల్లి బంజర గ్రామానికి వన్నె తెచ్చింది. శనగ జ్వాలిత. భవిష్యత్తులో కూడా ఉన్నత చదువులు చదివి తను అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు ఈ సందర్భంగా కోరుతున్నారు.

అతిథి అధ్యాపకుల నియామకాలకు దరఖాస్తులు

ప్రిన్సిపాల్ రోజా

నవతెలంగాణ-అశ్వారావుపేట



అశ్వారావుపేట మండలంలోని పెద్దవాగు ప్రాజెక్టులో గల తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, దమ్మపేటలో కింద తెలిపిన ఖాళీల కోసం దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఒక ప్రకటనలో సంబంధిత సబ్జెక్టుల్లో పి.జి, ఎస్ఐటిఎన్ఇ.టిఎ పి.హెచ్.డి అర్హత కలిగిన అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు గురుకుల కార్యదర్శి డి.రోనాల్డ్ రోస్ ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ బి.రాజా తెలిపారు. బొటనీ – 1, జువాలజీ – 1, ఫిజిక్స్ – 02, కంప్యూటర్ సైన్స్ – 1, కెమిస్ట్రీ – 1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. కనీసం రెండు సంవత్సరాల బోధనా అనుభవం కలిగిన ఆసక్తి గల అభ్యర్థులు నేరుగా తెలంగాణ గిరిజన సంక్షేమ వెబ్సైట్ లో www.ttwrd-cs.ac.inలో ఈ నెల 16వ తేదీ లోపు ఆన్‌లైన్ లో దరఖాస్తులు సమర్పించగలరని కోరారు. వివరాలకు 8790079494 సంప్రదించాలన్నారు.

సీపీఐ(ఎం) యువ కార్యకర్త మృతి

నవతెలంగాణ-తల్లాడ

తల్లాడ మండలంలోని కేశవాపురం గ్రామంలో సీపీఐ(ఎం) యువ కార్యకర్త పైళ్ల గోపి(30) అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. గోపికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గోపి దుమ్ముగూడెం ప్రాజెక్టు సాధన కోసం సిపిఎం చేపట్టిన సాధన యాత్రలో పోతినేని సుదర్శన్ నాయకత్వంలో 14 రోజులు పాల్గొన్నారు. సిపిఎం మాజీ మండల కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, మన్నేపల్లి రామారావు, సతీష్ పార్టీ బండ్ల రామారావు, మాజీ సర్పంచ్ దేవ బత్తిని రాజారావు వెంగళ వెంకటేశ్వరరావు, గ్రామ నాయకులు మన్నేపల్లి నాగేశ్వరరావు, రమాకాంత్ సాలిక్ సాకేత్, బంధు వర్గంపైన పుల్లయ్య కృష్ణ మురళి రాములు, మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఇల్లందులో 81 శాతంతో 950 మంది పాస్

ఆశ్రమ పాఠశాలల్లో 83 : ప్రభుత్వ : 68

ప్రయివేటు 94 శాతం ఉత్తీర్ణత

వంద శాతం ఉత్తీర్ణత సాధనలో రొంపేడు ఆశ్రమ

ప్రయివేటులో మాస్టర్ మైండ్, ప్రియదర్శిని

ప్రయివేటు పాఠశాలల్లోనే ముగ్గురికి 10 జిపిఏ

ఎంఈఓ బోధించే పాఠశాలలో

52.63 శాతం విద్యార్థులు ఫెయిల్

నవతెలంగాణ-ఇల్లందు

పదవ తరగతి ఫలితాలలో మండలంలో మొత్తం 81 శాతంతో 950 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం మండలంలో ప్రభుత్వ 15, ఆశ్రమ 6, మైనారిటీ 1 మొత్తం 22 ఉన్నత పాఠశాలలు ఉండగా 1172 మంది పరీక్షలు రాయగా 950మంది ఉత్తీర్ణత సాధించారు. 222మంది ఫెయిల్ అయ్యారు. మార్గదర్శిని 1, కాకతీయ 1, మాంటిస్సోరి పాఠశాలల్లో ఇద్దరు 10/10 జిపిఏ సాధించారు. రొంపేడు ఆశ్రమ పాఠశాలలో 73కు 73 మంది 100శాతం పాస్ అయ్యారు. ప్రయివేటు పాఠశాలల్లో మాస్టర్ మైండ్‌లో 25కు 25, ప్రియదర్శిని పాఠశాలలో 18కి18తో 100శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంఈఓ పిల్లి శ్రీనివాస్ పనిచేస్తున్న మండలంలోని చల్లసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 52.63 శాతం ఫెయిల్ అయ్యారు.

ప్రభుత్వ పాఠశాల్లో...

21 ఫిట్ జిల్లా పరిషత్ పాఠశాలలో 9 మంది విద్యార్థులకు 3పాస్, కొమరారం జెడ్‌పిహెచ్ఎస్‌లో 61కి 47 ఉత్తీర్ణత. మండల విద్యాశాఖ అధికారి పిల్లి శ్రీనివాస్ ప్రాతినిధ్యం వహించే చల్లసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 38 మందికి 18 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. గోవింద్ సెంటర్‌లోని బాలికోన్నత పాఠశాలలో 56కు41 మంది ఉత్తీర్ణత.సుభాష్‌నగర్ జిల్లాపరిషత్‌లో 41కి 20మంది పాస్, జెబిఎస్‌లో 70కి 40మంది ఉత్తీర్ణత, మెయిన్‌రోడ్ జిల్లా పరిషత్‌లో 27కు18మంది పాస్.సింగరేణి పాఠశాలలో 91కి 68పాస్. మైనారిటీ బాలురలో 51కి 48 పాస్ అయ్యారు.

ఆశ్రమ పాఠశాలల్లో...

మండలంలోని రొంపేడు ఆశ్రమ పాఠశాలలో 73 మంది విద్యార్థినిలకుగాను 100 శాతంతో 73 మంది పాస్ అయ్యారు. సుదిమళ్ళ బాలికల గురుకులంలో 79కి 75 పాస్, బొజ్జాయిగూడెం ఆశ్రమ పాఠశాలలో 35కు 28 మంది పాస్. చెన్నంగుల గడ్డ ఆశ్రమంలో 51కి 42పాస్. పట్టణంలోని ఆశ్రమం పాత గురుకులంలో 39కి 25 మంది పాస్. పట్టణంలోని ఆశ్రమం న్యూ గురుకులంలో 80కి 56 పాస్ అయ్యారు.

ప్రయివేటు పాఠశాలల్లో...

సుభాష్‌నగర్‌లోని మాస్టర్ మైండ్ హైస్కూల్‌లో 25కు 25 మంది, ప్రియదర్శినిలో 18కి 18, మార్గదర్శిని 14 బస్తీలోని హైస్కూల్‌లో 50కి 46 పాస్ కాగా షగుఫ్తా మహవీన్ విద్యార్థిని 10కి10జిపిఏ సాధించింది. మార్గదర్శిని ఇందిరానగర్ హైస్కూల్‌లో 31కి 26 ఉత్తీర్ణత. ఎంఆర్‌జె నారాయణ ఉన్నత పాఠశాలలో 16కి15 మంది, భారత్ హైస్కూల్‌లో 7గురికి 5గురు పాస్. జోహార్ హైస్కూల్‌లో 18కి 17మంది ఉత్తీర్ణత. ఇందిరానగర్ కాకతీయ హైస్కూల్‌లో 35కు 32 ఉత్తీర్ణత. రైటర్ బస్తీలోని భారతీయ విద్యాలయంలో 9కి 8మంది పాస్. మాంటిస్సోరిలో 134కు131మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ముకుందాపురంలోని విశ్వశాంతి హైస్కూల్‌లో 15 మందికి 14 మంది ఉత్తీర్ణత సాధించారు.

ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలం

వ్యవసాయ కార్మిక సంఘం

రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్

నవతెలంగాణ-వేంసూరు

ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న కూలీలకు పని ప్రదేశాల్లో కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలో ఉపాధి కూలీలు పని చేసే ప్రదేశాల్లో పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకుని కూలీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలు వలన రానున్న రోజుల్లో ఉపాధి హామీ పథకాని ఎత్తివేసే ప్రయత్నాన్ని వ్యతిరేకించి పోరాడి తెచ్చుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిలబెట్టుకునేందుకు అందరూ కలిసికట్టుగా పోరాడుదామని పని ప్రదేశాల్లో ఉపాధి హామీ సిబ్బంది కూలీలకు కనీస మౌలిక సౌకర్యాలు, నీరు, గూడు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ కూలీలకు పే స్లిప్పులు ఇవ్వటంలో సిబ్బంది నిర్లక్ష్యం కనిపిస్తుందని, ఇదేవిధంగా కొనసాగితే కూలీలతో కార్యాలయం నందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కొన్ని గ్రామాల్లో పని కల్పించడంలోనూ ఉపాధి హామీ సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా కూలీలు నష్టపోతున్నారని అన్నారు.

పార్కింగ్ షెడ్డు ప్రారంభించిన సీపీ విష్ణు ఎస్ వారియర్





నవతెలంగాణ - ఎర్రుపాలెం

ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ ను ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ సందర్శించారు. స్టేషన్ ఆవరణలో నూతనంగా నిర్మించిన పార్కింగ్ షెడ్, ప్రహరీ గోడను, పునరుద్ద రించబడిన పోలీస్ స్టేషన్ ను బుధవారం ప్రారంభించారు. పోలీసుల పనితీరు, పరిసరాలు, రికార్డులను పరిశీలించారు. శాంతి భద్రతలు, నేరాల నియంత్రణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకొని తగిన సూచనలు సలహాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. కేసుల నమోదు విషయంలో తాత్సర్యం చేయ వద్దన్నారు. విధి నిర్వహణలో రోల్ క్లారిటీ వుండాలని, అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ పోలీ సు వ్యవస్థపై మరింత నమ్మకాన్ని ప్రజలకు కల్పించాలన్నారు. 5ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్‌లో స్టేషనరీ విభాగం పరిశు భ్రంగా వుంచాలని, అవసరమైన రికార్డులు, వస్తువుల క్రమ పద్దతిలో పెట్టడం, పరిసరాలలో సురక్షితమైన, ఆరోగ్య వంతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. స్టేషన్ హౌస్ మేనే జ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, రెగ్యులర్ రోల్ కాల్ వీక్లీ పరేడ్ గురించి సిబ్బంది అధికారులు విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రోకార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారో, పాత నేరస్తుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసు కున్నారు. కమ్యూనిటీ పోలిసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం ద్వారా కలిగే ఉపయోగాలను స్థానికులు వివరించి స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు పెట్టుకొనే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్య క్రమం లో ఏసీపీ రెహమాన్, మధిర సిఐ మురళి, ఎస్సై సురేష్, పో లీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

కల్లూరులో 312 మంది ఉత్తీర్ణత

పదిలో 79 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-కల్లూరు

ఏప్రిల్ నెలలో జరిగిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలో 79 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ దామోదర్ ప్రసాద్ ప్రకటనలో తెలిపారు. మండలంలో మొత్తం 391 మంది విద్యార్థులు పరిషత్ హాజరుకాగా 312 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 89 మంది కి 62 ఉత్తీర్ణత సాధించారు. వెన్నపల్లి వెన్నవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8 మందికి 5 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎర్రబోయినపల్లి ఉన్నత పాఠశాలలో 14 మందికి 11 మంది ఉత్తీర్ణత, చెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 43 మందికి 35 మంది, బత్తులపల్లి ఉన్నత పాఠశాలలో 12 మందికి 8 మంది ఉత్తీర్ణత సాధించారు. చండపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 32 మందికి 27 మంది పాసయ్యారు. పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 17 మంది కి 13 మంది. ఉత్తీర్ణత సాధించారు. కోరుకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 62 మందికి 45 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలిక ఉన్నత పాఠశాల కల్లూరు 38 మందికి 32 మంది ఉత్తీర్ణత సాధించారు.

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 76 మందికి 74 మంది ఉత్తీర్ణత సాధించారు. గురుకుల పాఠశాలలో లీసా మేఘన 9.8 జిపిఏ సాధించగా, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షణ్ముఖ నాయుడు 9.8 జీపీఏ సాధించి ఇరువురు మండలంలో ప్రథమ స్థానం పొందారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల్ని ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు.

మండల టాపర్‌గా డింపుల్ స్వప్న

నవతెలంగాణ-దుమ్ముగూడెం



పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నర్సాపురం నూదిరెడ్డి ఆదిలక్ష్మమ్మ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన యం డింపుల్ స్వప్న 9.7 జీపిఏ మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. మండల వ్యాప్తంగా 12 అన్ని యాజమాన్య పాఠశాలలనుండి 598 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వీరిలో 421 మంది విద్యార్థులు 70 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. బిసి గురుకులం పాఠశాలకు చెందిన ఆర్ అక్షయ 9.5 జిపి మార్కులతో ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించగా , నర్సాపురం పాఠశాలకు చెందిన బోడపట్ల నిఖిత 9.3 జిపి మార్కులతో తృతీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్యతో పాటు ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అభినందించారు.

సంక్షేమం, అభివృద్ధితో తెలంగాణ దేశానికే ఆదర్శం

అటవీశాఖ మంత్రి అల్లోల ఇంద్రకిరణ్ రెడ్డి

నవతెలంగాణ-దుమ్ముగూడెం



సంక్షేమం అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఇతర రాష్ట్రాలు తమ పథకాలను కాపీ కొడుతున్నాయని అటవీ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకిరణ్ రెడ్డి అన్నారు. బుధవారం దుమ్ముగూడెం ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో గల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన తునికి ఆకు బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై కార్మికులకు బోనస్ చెక్కులు అందజేశారు. ముందుగా ఆయన క్రీడా మైదానం ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఎఫ్‌డిఓ మక్సూద్ అధ్యక్షతన జరిగిన సభా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... తునికి ఆకు సేకరణ అమ్మకం ద్వారా 2016 నుండి 2022 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 290 కోట్ల రూపాయలు కార్మికులకు బోనస్ రూపంలో అందజేయడం జరుగుతుందన్నారు. భద్రాద్రి జిల్లాలో మొత్తం 77 కోట్ల రూపాయలు విడుదల కాగా భద్రాచలం డివిజన్‌లో ని చర్ల, దుమ్ముగూడెం మండలాలకు 27 కోట్ల 56 లక్షల 23 వేల రూపాయలు కార్మికులకు బోనస్ రూపంలో చెల్లించడం జరుగుతుందన్నారు. అటవీ క్షేత్రాలను సురక్షితంగా ఉంచడం ద్వారానే గిరిజనులకు అడవులనుండి ఫల సాయాలు అందుతాయని దాని ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆయన తెలిపారు.. కార్మికులకు రైతుబంధు తరహాలోనే వారి ఎకౌంట్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. బోనస్ డబ్బుల కోసం ఎవ్వరికి ఎటువంటి డబ్బులు ఇవ్వాల్సిన పని లేదన్నారు. గతంలో తునికి ఆకు 50 ఆకుల కట్టకు 2 రూపాయలు మాత్రమే చెల్లించేవారని ఇప్పుడు 50 ఆకుల కట్టకు 3 రూపాయలు పెంచడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు సువిశాలమైన ఆలోచనతో ఇప్పటి వరకు 23 కోట్ల మొక్కలు నాటడం జరిగిందని మరో 30 కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, పిసి సిఎఫ్ ఆర్‌ఎమ్ డోబ్రియల్, సిసిఎఫ్ డి భీమానాయక్, ఎస్పీ వినీత్‌జీ, ఐటిడిఏ పివో గౌతమ్ పోట్రు, అడిషనల్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు, ఆర్‌డిఓ రత్నప్రభ, వైల్డ్ లైఫ్ డిఎఫ్ఓ దామోదర్‌రెడ్డి, ఎంపిపి రేసు లక్ష్మీ, జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, తహశీల్దార్ గంటా ప్రతాప్, ఎంపిడిఓ ముత్యాలరావు, రేంజి అధికారులు కనకమ్మ, ప్రసాదరావు, ఉపేంద్ర, సిఐ దోమల రమేష్, ఎస్సైలు కేశవ్, రవికుమార్, డిఆర్వో శోభానాయక్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నె సత్యనారాయణమూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి రుణ పడి ఉంటాను- ఎమ్మెల్యే

భద్రాచలం డివిజన్‌లోని దుమ్ముగూడెం, చర్ల మండలాలకు చెందిన సుమారు 36 వేల మంది కార్మికులకు 27 కోట్ల 56 లక్షల రూపాయల తునికి ఆకు బోనస్‌ను అందజేసినందుకు గాను వారి పక్షాన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రుణ పడి ఉంటామని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూముల సర్వే చేసిన ప్రతి ఎకరాకు పట్టాలు అందజేస్తామని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ప్రకటించడం పట్ల ఆయన ధన్యవాదాలు తెలిపారు. బోనస్ చెక్కుల విషయంలో గిరిజన కార్మికులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. బోనస్ డబ్బులు నేరుగా వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. కార్మికులకు చెల్లించే బోనస్ విషయంలో కాలయాపన చేయకుండా వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

శ్రీ చైతన్య విద్యాలయంలో 100 శాతం ఉత్తీర్ణత నమోదు

నవతెలంగాణ-బోనకల్





మండల పరిధిలోని శ్రీ చైతన్య విద్యాలయం 100 శాతం ఫలితాలు సాధించి అగ్రగామిగా నిలిచింది. శ్రీ చైతన్య విద్యాలయంలో 21 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 21 మంది ఉత్తీర్ణులయ్యారు. కే సాయికృష్ణ 9.5 జిపిఏ, ఎ.గురు చంద్ 9.5 జిపిఎ సాధించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంకు చెందిన 43 మంది విద్యార్థినిలు పరీక్షలు రాయగా 30 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎస్ మానస 9.3 జిపిఎ సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. బాలికల గురుకుల పాఠశాలకు చెందిన 76 మంది విద్యార్థినిలు పరీక్షలు రాయగా 71 మంది ఉత్తీర్ణులయ్యారు. కే.పావని పవిత్ర 9.8 జిపిఏతో అగ్రభాగాన నిలిచారు. 93 శాతం ఉత్తీర్ణత నమోదు అయింది. బాలుర గురుకుల పాఠశాలకు చెందిన 69 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 68 మంది ఉత్తీర్ణులయ్యారు. ఆర్ వరుణ్ 9.8, డి ధనోజ్ 9.8, ఎం మహేష్ బాబు 9.8 జిపిఏలు సాధించారు. చిరునోములలో గల సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కి చెందిన 28 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 28 మంది ఉత్తీర్ణులయ్యారు. బి ఈశ్వర్ వెంకట్ 9.7 ఆర్ రేవంత్ 9.7 జిపిఏ సాధించి అగ్రభాగాన ఉన్నారు. 100 శాతం ఫలితాలు సాధించింది.

విజయ ఇంజనీరింగ్

కళాశాలలో సైబర్ నేరాల పై సదస్సు

నవతెలంగాణ-కొణిజర్ల

స్థానిక విజయ ఇంజనీరింగ్ కళాశాల నందు సైబర్ నేరాలు అనే అంశం మీద ఖమ్మం కమిషనరేట్ ఆధ్వర్యంలో బుధవారం ఎస్సై శంకర్రావు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు అనేవి చాలా పెరిగిపోతున్నాయని ముఖ్యంగా కాలేజీలలో చదువుతున్న విద్యార్థులను టార్గెట్ చేస్తూ నేరాలను జరుగుతున్నాయని స్మార్ట్ ఫోన్ ఉపయోగించే ప్రతి ఒక్క విద్యార్థి కూడా చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. స్మార్ట్ ఫోన్ వలన విద్యార్థులకు ఉపయోగాలతోపాటు నష్టాలు కూడా ఉన్నాయన్నారు. ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వాట్సప్ తదితర అకౌంట్ ని సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేస్తూ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని చెప్పారు. అదేవిధంగా బ్యాంకు ఎకౌంటు కి లింక్ అయినా నెంబర్లని యాక్ట్ చేస్తూ లాటరీలు ఉన్నాయని ఆన్‌లైన్ బెట్టింగ్ లేదా ఐపీఎల్ బెట్టింగ్ ద్వారా డబ్బులు సైబర్ నేరగాళ్లు డబ్బులు గుంజుతున్నారన్నారు. ప్రతి విద్యార్థి సైబర్ నేరాలపై అవగాహన కలిగిఉండాలని ఎవరైనా సైబర్ నేరాల బారినపడితే 1930 అనే నెంబర్ డయల్ చేసి సైబర్ క్రైమ్ కి కంప్లైంట్ ఇచ్చి రిజిస్టర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ బాబు, అకడెమిక్ డీన్ డాక్టర్ చిన్నయ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌బిఐటిలో ముగిసిన 10 రోజుల ఆప్టిట్యూడ్ క్యాంపస్ శిక్షణ ప్రోగ్రామ్



నవతెలంగాణ- ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో గత 10 రోజులనుండి బి.టెక్ తృతీయ సంవత్సర విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆప్టిట్యూడ్ క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ శిక్షణా కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ..విద్యార్థులకు ఆప్టిట్యూడ్, రీజనింగ్ పై అనుభవజ్ఞుల తో శిక్షణ అందించటం జరిగింది. ఈ శిక్షణ ద్వారా ఆప్టిట్యూడ్, రీజనింగ్, వెర్బల్, నాన్ వెర్బల్, రెజ్యూమ్ రైటింగ్, ఇంటర్వ్యూ టిప్స్ వంటి అంశాలలో సమగ్రమైన శిక్షణ అందించటం జరిగిందని అన్నారు. ఇది ఐ.టి. రంగంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలకు శిక్షణలాగా ఉపయోగపడుతుందన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి మాట్లాడుతూ..ఆప్టిట్యూడ్ అండ్ రీజనింగ్ అన్ని రంగాలలో ప్రముఖ స్థానం వహిస్తుంది. దీనిలో అత్యున్నత ప్రతిభ కనబర్చిన వారికి ఉద్యోగ ద్యోగాలు పొందటం సులువు అవుతుందన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. అందరికి ఆప్టిట్యూడ్ అండ్ రీజనింగ్ పై నిరంతర శిక్షణ అవసరం అని అన్నారు. దానికి అనుగుణంగా ప్రతిభావంతులైన శిక్షకులచే శిక్షణ ఇప్పించడం జరుగుతుంది అన్నారు. అనంతరం ఆప్టిట్యూడ్ శిక్షకులు కుశాల్, రేవంత్, రామకృష్ణ, భాషాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ గంధం శ్రీనివాసరావు, ఎకడమిక్ డైరెక్టర్స్, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డాక్టర్ జి. సుభాష్ చందర్, డాక్టర్ జె. రవీంద్రబాబు, హెచ్.ఒ.డి.లు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ అమిత్యంధాజ్, డాక్టర్ రవి కుమార్, డాక్టర్ చరణ్ సింగ్, సురేష్, టి.పి.ఒ.లు, యన్. సవిత, ఎ. మల్లిఖార్జున్,తదితరులు పాల్గొన్నారు.







పదిలో 91 మంది విద్యార్థులు ఉత్తీర్ణత

నవతెలంగాణ - ఆళ్ళపల్లి

మండల వ్యాప్తంగా ఐదు పాఠశాల మొత్తం 99 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాసి నెల రోజులగా ఉత్కంఠతో ఎదురు చూస్తున్న పరీక్షా ఫలితాలు వచ్చాయని స్థానిక మండల విద్యాశాఖ సిబ్బంది గొగ్గెల రామయ్య(సీఆర్ పీ) బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9 మంది విద్యార్థులు, మర్కోడు గ్రామంలోని బాలుర ఆశ్రమ పాఠశాలలో 7 మంది విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులయ్యారు. అలాగే అనంతోగు గ్రామంలోని కేజీబీవీ ఇంగ్లీష్ మీడియం చదివే 45 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే అనంతోగు బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు 24 మంది పరీక్షలు రాయగా 21 మంది ఉత్తీర్ణులయ్యారు. మర్కోడు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు 14 మంది పరీక్షలు రాయగా 9 మంది పాసయ్యారు. మండల వ్యాప్తంగా ఐదు పాఠశాల నుండి పదో తరగతి పరీక్షలు 99 రాయగా 91 మంది పాస్ కాగా, 8 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. మండలంలో ఉత్తీర్ణత శాతం సుమారు 92గా వచ్చింది. మండలంలో ప్రథమ, ద్వితీయ స్థానంలో కేజీబీవీ ఇంగ్లీష్ మీడియం విద్యార్థినులు పూనెం శాలిని 8.5 జీపీఏ, కారం స్పందన 8.3 జీపీఎతో నిలవగా, తతీయ స్థానంలో ఆళ్ళపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎండీ.తహెరీన్ 8.2 జీపీఏతో నిలిచిందని సీఆర్ పీ తెలిపారు.

మహిళ మెడలో చైన్ స్నాచింగ్ చేసిన గుర్తు తెలియని మహిళ

వైరా : ఇంట్లో తాపీగా టివి చూస్తున్న గృహిణి మెడలో ఉన్న చైన్ తెంపుకెళ్లిన గుర్తు తెలియని మహిళ ఉదంతం సంచలనం రేపుతోంది. వైరాలోని తల్లాడ రోడ్డులో ఏసీపీ కార్యాలయం ఎదురుగా ఉన్న గంధం టొవర్స్ (అపార్ట్ మెంట్) లో నివాసం ఉంటున్న గంధం బాల రాజేశ్వరి ఇంట్లో టివి చూస్తుండగా గుర్తు తెలియని మహిళ ఇంట్లో జొరబడి గృహిణి నోటికి స్టిక్కర్ అంటించి చైన్ లాక్కెళ్ళే ప్రయత్నం చేసింది. బాల రాజేశ్వరి తిరగబడి చైన్ కాపాడుకునే ప్రయత్నంలో సగం తెగి దుండగురాలి చేతికి చిక్కింది. బాధిత మహిళ పోలీసులకు పిర్యాదు చేయగా సంఘటనా స్థలానికి చేరుకున్న ఏసిపి రెహమాన్, సిఐ సురేష్, ఎస్ఐ వీర ప్రసాదులు విచారణ చేపట్టారు.

ఆటో డ్రైవర్లకు అవగాహన

ఖమ్మం : ఖమ్మం టూ టౌన్ పరిధిలోని ఆటో అడ్డ లో ఉన్న ఆటో డ్రైవర్లకు ట్రైనీ ఐ.పి.ఎస్ అధికారి అవినాష్ కుమార్, టూ టౌన్ సి.ఐ శ్రీధర్, ట్రాఫిక్ సి.ఐ అశోక్ అవగాహన కల్పించారు. మై ఆటో ఇజ్ సేఫ్ అని ప్రతి ఆటో కు ఒక క్యు ఆర్ కోడ్ స్టికర్ ప్రయాణికుల భద్రత గురించి ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఇట్టి క్యూఆర్ కోడ్ లో ఆటో డ్రైవర్ కు సంబంధించిన వివరాలు పోలీస్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం చేయబడి ఉంటాయి. అత్యవసర సమయాలలో ఇట్టి క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన ఎడల పోలీస్ వారికి ఆ వివరాలు చేరవేయబడతాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్.ఐలు కొండలరావు, ప్రసాద్, అప్పారావు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

తల్లాడ : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు ఓటిపి చెప్పమని అడిగితే చెప్పవద్దని చెపితే ఖాతాలో ఉన్న డబ్బులు ఖాళీ చేస్తారని ఎస్ఐపి సురేష్ అవగాహన కల్పించారు. దుకాణదారులు, ఆటో డ్రైవర్లకు సైబర్ నేరాలపై తల్లాడ ఎస్సై పి.సురేష్ అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు ఎక్కువగా నమోదవుతున్నాయని అనేక మంది అమాయకులు తమ ఖాతాలలోని లక్షల రూపాయలు కోల్పోతున్నారని ఎస్సై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జేవియర్, బ్లూ కోర్స్ కానిస్టేబుల్ బాలాజీ దుకాణదారులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

15న సీఎం కప్పు క్రీడాపోటీలు

తిరుమలాయపాలెం : మండల పరిధిలోని పిండిప్రోలు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఈ నెల 15, 16, 17 తేదీన నిర్వహించే సీఎం కప్పు క్రీడాపోటీలను విజయవంతం చేయాలని కోరుతూ మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ ఆధ్వర్యంలో కార్యనిర్వాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి బోడ మంగీలాల్ మాట్లాడుతూ ఆసక్తి కలిగిన యువతి, యువకులు జూనియర్ కళాశాలలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్, ఎంపీఓ రాజేశ్వరి, జడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



సాంక్రమిక వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోండి

నవతెలంగాణ-ఖమ్మం లీగల్

వంటగది భోజనశాల వంటి ప్రాంతాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి సాంక్రమిక వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా అన్నారు. న్యాయమూర్తి దానవాయిగూడెం లోని జిల్లా కారాగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వంటశాలను, స్టోర్ రూమ్ ను పరిశీలించి సూచనలు చేశారు. వంటకు కూరగాయలను వినియోగించేటప్పుడు మురిగిపోయిన వాటిని తీసివేయాలని పరిశుభ్రత పాటించాలని సూచించారు. న్యాయమూర్తి విచారణ ముద్దాయిలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. వరంగల్ కోర్టులకు సంబంధించి కొందరు ముద్దాయిలు తాము నేరాంగీకారానికి సిద్ధమేనని న్యాయమూర్తికి తెలుపగా, వారి దరఖాస్తులను పంపించాలని జైలు సిబ్బందిని ఆదేశించారు. ముద్దాయిలు అందరూ న్యాయవాదులను కలిగి ఉన్నారా అని విచారించిన న్యాయమూర్తి వారికి ఉచిత న్యాయ సహాయ వివరాలను వివరించారు. కార్యక్రమంలో జైలు అధికారులు పాల్గొన్నారు.

సీతమ్మ సాగర్ ప్రాజెక్టు పనులను వెంటనే నిలిపివేయాలి

నవతెలంగాణ-అశ్వాపురం

సీతమ్మ సాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టు నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, ఎన్జీటీ పిటిషనర్లు తెల్లం నరేష్, బుర లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జిటి) కోర్టు ఉత్తర్వులను భేకాతరు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై చర్యలు చేపట్టి, సీతమ్మ సాగర్ బహుళార్థక ప్రాజెక్టు నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని కోరుతూ ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్న వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్జీటీ కోర్టు సౌత్ జోన్ చెన్నైలో వేసిన పిటిషన్‌కు నేషనల్ గ్రీన్



ట్రిబ్యునల్ కోర్టు సదరన్ జోన్ చెన్నై ఈ ఏడాది మార్చి 24.2023న జారీ చేసిన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం భేకాతరు చేస్తూ నేటికీ నిర్మాణ పనులను నిలిపివేయడం లేదన్నారు. కనీసం పర్యావరణ అనుమతులు, అటవీశాఖ అనుమతులు గాని లేకుండా నిర్మిస్తున్న ఈ సీతమ్మ సాగర్ బహుళార్థక ప్రాజెక్టు నిర్మాణ పనులు నిలిపివేయమని ఎన్జిటి కోర్టు ఉత్తర్వులు వెలువడిన తర్వాత పిటిషనర్లు స్వయంగా కలెక్టర్, ఎస్పీని, ఇరిగేషన్ శాఖ సూపరింటెండెంట్, ఇంజనీర్‌ను కలిసి వినతి పత్రాలు అందించిన తర్వాత కూడా కనీసం ఈ పనులు నిలిపివేయకుండా నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారన్నారు. ఇందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై చర్యలు తీసుకొని వెంటనే ప్రాజెక్టు నిర్మాణ పనులు నిలిపివేయాలని వారు కోరారు.

పది ఫలితాల్లో మండల టాపర్‌గా డింపుల్ స్వప్న

నవతెలంగాణ-దుమ్ముగూడెం






పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో నర్సాపురం సూదిరెడ్డి ఆదిలక్ష్మమ్మ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన యం డింపుల్ స్వప్న 9.7 జీపిఏ మార్కులతో మండల టాపర్‌గా ఉత్తీర్ణత సాదించింది. ఈ ఏడాది జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండల వ్యాప్తంగా 12 అన్ని యాజమాన్య పాఠశాలలనుండి 598 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వీరిలో 421 మంది విద్యార్థులు 70 శాతంతో ఉత్తీర్ణత సాదించారు. బిసి గురుకులం పాఠశాలకు చెందిన ఆర్ అక్షయ 9.5 జీపిఏ మార్కులతో ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించగా, నర్సాపురం పాఠశాలకు చెందిన బోడపట్ల నిఖిత 9.3 జీపిఏ మార్కులతో తృతీయ స్థానంలో ఉత్తీర్ణత సాదించింది. కాగా మండల టాపర్‌గా మంచి మార్కులతో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్యతో పాటు ఆయా పాఠశాలలకు చెందిన ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు అభినందించారు.



కోవిడ్ ఎక్స్ గ్రేషియా చెక్ అందజేసిన సింగరేణి యాజమాన్యం

నవతెలంగాణ-మణుగూరు

కోవిడ్ కారణంగా మరణించిన ప్రయివేటు సెక్యూరిటీ గార్డ్ కుటుంబానికి సింగరేణి యాజమాన్యం పదిహేను లక్షల చెక్కును బుధవారం జీఎం దుర్గం రామచందర్ అందజేశారు. మణుగూరు ఏరియాలో సింగరేణి సంస్థ యందు 2015లో ప్రయివేట్ సెక్యూరిటీ గార్డ్‌గా చేరి ఎంతో నిబద్ధతతో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్న బొల్లెమ్ శ్రీకాంత్ కోవిడ్ బారిన పడి మరణించడం జరిగింది. బొల్లం శ్రీకాంత్ కాంట్రాక్ట్ ఉద్యోగి అయినప్పటికీ సింగరేణికి తన సేవలు అందించారు.

కాబట్టి సింగరేణి నిబంధనల మేరకు ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన వారి కుటుంబానికి సంస్థ తరఫున నామినీ అయిన బొల్లెమ్ నాగమణికి కోవిడ్ ఎక్స్ గ్రేషియా. కింద రూ.15 లక్షల చెక్కును జీఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ చేతుల మీదగా అందజేయుటం పర్సనల్ మేనేజర్ సరగల రమేష్ తెలిపారు. సింగరేణి యాజమాన్యం అందిస్తున్న రూ.15 లక్షలను ఇంటి అవసరాలకు బిడ్డల భవిష్యతుకు మాత్రమే వినియోగిస్తూ పిల్లలను ప్రయోజకులుగా తీర్చి దిద్దాలని జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పీఓ ఎంఎఎసి శ్రీనివాసచారి, అధికార ప్రతినిధి డిజిఎం (పర్సనల్) సలగల రమేష్, టిబిజికెఎస్ యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు, సెక్యూరిటీ అధికారి అబ్దుల్ షబ్బీరుద్దీన్, శ్రీ సింగు శ్రీనివాస్, సెక్యూరిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





వీఓఏల డిమాండ్ల సాధనకు ప్రత్యక్ష ఆందోళనలు

- కార్మిక సంఘాల జేఏసీ

నవతెలంగాణ-ఇల్లందు

గత 24రోజులుగా సమ్మె చేస్తున్న ఐకెపి వీఓఏల సమస్యలు పరిష్కరించాలని కార్మిక సంఘాల జేఏసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ప్రభుత్వం స్పందించకపోతే ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. సమ్మె శిబిరం వద్ద బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ల నాయకులు సిఐటియు అబ్దుల్ నబి, ఏఐటియుసి బందం నాగయ్య, ఐఎఫ్టియు కొక్కు సారంగపాణి, యాకూబ్ షావలీ, బీ.రాంసింగ్, ఐఎన్టియుసి లింగాల జగన్నాథం, టీఎన్టియుసి సీహెచ్ రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆలేటి కిరణ్ కుమార్, తాళ్లూరి కృష్ణ, మధ్యాహ్న భోజన పథకం సంఘం జిల్లా కార్యదర్శి సుల్తానా, ఆశా యూనియన్ నాయకురాలు గందసిరి ఉమాదేవి, హాస్టల్ యూనియన్ నాయకురాలు ఈసం పద్మ, ఐఎఫ్టియు తోడేటి నాగేశ్వరరావు, డి ప్రసాద్,మహబూబ్, నరసింహ రావులు మాట్లాడారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి నవ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రమీల, వసంతరావు, పృథ్వీ బాబురావు, ప్రతాప్, వసంత, నాగమణి, ఉష, విజయ లక్ష్మి, ఉమ, వెంకటలక్ష్మి సురేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి, షాదీముభారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-లక్ష్మీదేవిపల్లి



పాత పాల్వంచలోని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కార్యాలయంలో మండలానికి సంబంధించిన 52 కళ్యాణ లక్ష్మి, షాదీముభారక్ చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే వనమా తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ పేదోళ్ల ఆడపిల్లలకు పెద్దన్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని, తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా, ఏ రాష్ట్రంలో అమలు కావట్లేదని, కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మండే హనుమంత రావు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు జక్కుల సుందర్, కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, లక్ష్మీదేవిపల్లి సర్పంచ్ తాటి పద్మ, తహసీల్దార్ నాగరాజు, ఆర్ఐలు రాంబాబు, నరసింహరావు, బీఆర్ఎస్ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ పూర్ణ, బీఆర్ఎస్ నాయకులు కోటా రాంబాబు, కళ్యాణ లక్ష్మి లబ్దిదారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రేగా దుర్భాషలాడటం పట్ల ఖండన

నవతెలంగాణ-ఇల్లందు

దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నగరం గ్రామంలో తునికి ఆకు కార్మికులకు తునికి ఆకు బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, టీపీసీసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పొదెం వీరయ్య పై పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు దుర్భాషలాడాన్ని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జి.రవి తీవ్రంగా ఖండించారు. స్థానిక కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. 2009 సంవత్సరంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పుణ్యమా పాఠాలు చెప్పుకునే పంతులుకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి, గెలిపించి రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. 2018 ఎన్నికలలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చొరవతో ఎన్నికలకు సంవత్సరం ముందే టికెట్ ప్రకటించి రెండవసారి తనను ఎమ్మెల్యేను చేసింది కాంగ్రెస్ పార్టీ యేనని అన్నారు. అటువంటి కాంగ్రెస్ పార్టీని మోసం చేసి స్వలాభం కోసం బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లి పినపాక కాంగ్రెస్ కార్యకర్తలను, ప్రజలను మోసం చేసి వారి ఆత్మ అభిమానాన్ని తాకట్టు పెట్టింది రేగా కాంతారావు కాదా అని వారు విమర్శించారు. ఈ సమావేశంలో పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బానాల శ్రీనివాసరావు, పసిక తిరుమల్, మాజీ కౌన్సిలర్ కృష్ణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ బీఎన్ గోపాల్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో 'తిరుమలాయపాలెం' గిరిజన బాలుర జూనియర్ గురుకుల కళాశాల ప్రభంజనం

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో తిరుమలాయపాలెంలో ఉన్న 'తెలంగాణ గిరిజన గురుకుల బాలుర జూనియర్ కళాశాల' విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎం.పి.సి. విభాగంలో 93.75 %, బై.పి.సి.విభాగంలో 91.67 % ఉత్తీర్ణత సాధించారు. కళాశాల మొత్తంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 92.86 % ఉత్తీర్ణత సాధించారని, ఎం.పీ.సీ. విభాగములో తేజావత్. సాయి చరణ్ (953), బానోత్ సాయి హేమంత్ (951) అత్యధిక మార్కులు సాధించారు. బై.పీ.సీ.విభాగములో అజ్మీర. సాయి రామ్ (955), తేజావత్. రాకేష్ (954) అత్యధిక మార్కులు సాధించారని, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ గోదా.పుల్లయ్య తెలిపారు. 92.86 % శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, అధికారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ.గోదా పుల్లయ్య వైస్ ప్రిన్సిపాల్ రూత్ మార్క్, అధ్యాపక బందాన్ని, విద్యార్థులను అభినందించారు. గత విద్యాసంవత్సరములో నలుగురు విద్యార్థులు జే.ఈ.ఈ. లో విజయం సాధించి, దేశంలో ఉన్న ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ కళాశాలలో అడ్మిషన్లు సాధించారని అలాగే ఈ విద్యాసంవత్సరములో పదకొండుమంది విద్యార్థులు జే.ఈ.ఈ. అర్హతను సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు.

పదవతరగతి ఫలితాల్లో కూడా ప్రభంజనం...

గిరిజన అప్ గ్రేడ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో పదో తరగతి ఫలితాల్లో 95% ఉత్తీర్ణత సాధించారు, బానోత్ మోహన్ 10/10 జి.పి.ఏ, 13 మంది విద్యార్థులు 9/10 జి.పి.ఏ.సాధించారని ప్రిన్సిపాల్ శ్రీ గోదా. పుల్లయ్య, వైస్ ప్రిన్సిపాల్ (స్కూల్ విభాగం) యం.వీణ తెలిపారు. మారుమూల ప్రాంతములో ఉన్న కళాశాలను మంచి ఫలితాలు సాధించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించి మండలానికి, జిల్లాకు, రాష్ట్రానికి మంచిపేరు తేవాలని స్థానికులు ఆకాంక్షించారు.

కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ

- పీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు జావేద్
- బాధిత కుటుంబానికి 2 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

ప్రతి కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పిసిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ అన్నారు. 2వ డివిజన్‌కు చెందిన జుజ్జురి బ్రహ్మయ్య రోడ్డు ప్రమాదంలో మరణించగా బుధవారం ఆ డివిజన్ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లుతో కలిసి రెండు లక్షల రూపాయల చెక్కును మృతిని బార్యకు అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తూ మరణిస్తే వారికి 2 లక్షల రూపాయలను ప్రమాద బీమా గా చెల్లిస్తుంది అన్నారు. కార్యక్రమంలో 8వ డివిజన్ కార్పొరేటర్ లాకవత్ సైదులు, 49 డివిజన్ కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మారం కరుణాకర్ రెడ్డి, రబ్బానీ, గోపి, డివిజన్ అధ్యక్షులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- సీఎం మాటలు ఆపి చేతల్లో చూపాలి
- ఏఐకెఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యదళ్లపల్లి

నవతెలంగాణ-ఇల్లందు



మండలంలో ఇటీవల కురిసిన వర్షాలు, వడగళ్లతో వరి, పత్తి, మొక్కజొన్న తదితర పంటలు, మామిడి, జామ ఇతర పండ్ల తోటల రైతులు తీవ్రంగా నష్టపోయారని, ధాన్యం తడిసి పోయిందని నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అఖిలభారత రైతుకూలి సంఘం (ఏఐకేఎంఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎఐకెఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యదళ్లపల్లి సత్యం మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా గొప్పలు చెప్పుకుంటున్న తరుణంలో రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకొంటున్నారని ఆయన ప్రశ్నించారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం నిలిపివేతపై కలెక్టర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ - బోనకల్



మండల పరిధిలోని లక్ష్మీపురం సొసైటీలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని నిలిపివేయటంపై సిపిఎం జిల్లా బృందం జిల్లా కలెక్టర్ విపి గౌతమను కలెక్టర్ కార్యాలయంలో బుధవారం కలిసి ఫిర్యాదు చేశారు. లక్ష్మీపురం సొసైటీ పరిధిలోని గోవిందాపురం గ్రామంలో ఈనెల 5వ తేదీన మార్క్ ఫెడ్ అధికారులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సంగతి విధితమే. అయితే ఏమి జరిగిందో ఏమో కానీ మార్క్ షెడ్ అధికారులు లక్ష్మీపురం సొసైటీ పరిధిలోగల గోవిందపురం ఎల్ గ్రామంలో ఎటువంటి సమాచారం లేకుండానే మొక్కజొన్న కోలుకోవాలని కేంద్రాన్ని నిలిపివేశారు. దీంతో లక్ష్మీపురం సొసైటీ అధ్యక్షులు మాదినేని వీరభద్రరావు సమస్యను సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో నున్నా నాగేశ్వరరావు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాదినేని వీరభద్రరావు లు జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ ను బుధవారం కలెక్టర్ కార్యాలయంలో కలిసి ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ వెంటనే స్పందించి రెండు రోజులలో తిరిగి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట గోవిందాపురం ఎల్ ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య సొసైటీ మాజీ సీఈవో ఏడునూతల లక్ష్మణరావు మాజీ సిఐటియు మధిర డివిజన్ నాయకులు వల్లంకొండ సురేష్ ఉన్నారు.

15 నుంచి మండల స్థాయి సీఎం కప్ క్రీడలు

నవతెలంగాణ-కారేపల్లి

గ్రామీణ ప్రాంత యువతలో దాగిన క్రీడా ప్రతిభను వెలికి తీసి వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించే క్రీడల్లోభాగంగా మండల స్థాయి సీఎం కఫ్ క్రీడలను ఈనెల 15వ తేది నుంచి ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో ఎం. చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం కారేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల నిర్వాహణ పై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈనెల 15 నుంచి 17వతేది వరకు మండల స్థాయి క్రీడలు నిర్వహించాలని తీర్మానించారు. ఈ పోటీలలో మహిళలు, పురుషులకు వేరువేరుగా అథ్లెటిక్స్ (100, 200 మీటర్లు), వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, పుట్‌బాల్ (పురుషులు) విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. 15 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు ఆసక్తి గల క్రీడాకారులు ఈనెల 12 లోపు మండల స్థాయిలో క్రీడా కమిటీలను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, తహసీల్దార్ తుమాటి శ్రీనివాస్, ఎస్సై పుష్పాల రామారావు, ఎంపీవో పి.రాజారావు, పీడీ ఐ. పవన్, పలు పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.

బెలగావి-మణుగూర్ ట్రైన్ హాల్టింగ్ పట్ల హర్షం

నవతెలంగాణ-కారేపల్లి

బెలగావి - మణుగూర్ ట్రైన్ కు గాంధీపురంలో హాల్టింగ్ కల్పించటంపై ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం బెలగావి-మణుగూరు ట్రైన్ గాంధీపురంలో నిలపటంతో ప్రజలు ట్రైన్‌కు స్వాగతం పలుకుతూ పుష్పగుచ్చం, మిఠాయిలను ట్రైన్ డ్రైవర్లకు అందజేశారు. పూర్తి ఏజన్సీ ప్రాంతమైన గాంధీపురంలో ట్రైన్ హాల్టింగ్ ఇవ్వటం పట్ల రైల్వే అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల రాంమూర్తి, గ్రామస్తులు కేసగాని రాంమూర్తి, చావా నాగేశ్వరారవు, కర్నాటి భాస్కర్, కేసగాని ఉపేందర్, సింగ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు పథకానికి నేటితో 'ఐదేండ్లు' పూర్తి

- విప్లవాత్మకమైన ఈ పథకం అన్నదాతకు అండగా


- సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

నవతెలంగాణ-సత్తుపల్లి

ప్రపంచానికి అన్నంపెట్టే రైతన్న గొప్పగా బతికినప్పుడే సమాజం బాగుంటుందని ముఖ్యమంత్రి ఆలోచనల నుంచి ఉద్భవించిన విజయవంతంగా అమలు చేస్తున్న రైతుబంధు పథకం ఐదేండ్లు పూర్తి చేసుకుందని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. బుధవారం స్థానిక పాతసెంటరు పాత క్యాంపు కార్యాలయంలో సండ్ర విలేకర్లతో మాట్లాడారు. వ్యవసాయం రంగంపట్ల కేంద్రప్రభుత్వం తిరోగమన పరిస్థితిలో ఉండగా తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ సారథ్యంలో పురోగమిస్తోందన్నారు. అత్యధిక శాతం మంది రైతులు ఆధారపడిన వ్యవసాయ రంగానికి చేయూతను అందించాలన్న కేసీఆర్ ఆలోచనతో విప్లవాత్మకమైన రైతుబంధు పథకం ప్రవేశపెట్టి రైతులకు అండగా నిలిచారన్నారు. అందుకే అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో బీఆర్ఎస్ దేశవ్యాప్తంగా ముందుకు సాగుతోందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయరంగ విధానాలు దేశవ్యాప్తంగా రైతాంగాన్ని, మేధావులను, బుద్ధి జజీవులను ఆలోజింపచేస్తుందనడంలో సందేహం ఏమాత్రం లేదని ఎమ్మెల్యే సండ్ర స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మెన్ కూసంపూడి మహేశ్, ఆత్మ కమిటీ ఛైర్మెన్ వనమా శ్రీనివాసుదేవరావు, నాయకులు శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి పాల్గొన్నారు.

15 నుంచి మార్కెట్‌కు సెలవులు

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్



ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు ఈనెల 15 నుంచి జూన్ 4 వరకు వేసవి సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి రుద్రాక్షి మల్లేశం తెలిపారు. ఈ మేరకు చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మార్కెట్ కమిటీకి సెలవుల ప్రతిపాదనను పంపారు. మండుటెండల నుంచి రక్షించుకునేందుకు ప్రతి ఏటా ఉండే వేసవి సెలవుల మాదిరిగానే ఈ ఏడాది సుమారు 20 రోజులు సెలవులు ఉంటాయని అన్నారు. దీంతో సుమారు మూడు వారాలు మార్కెట్‌లో మిర్చి, పత్తి, అపరాల క్రయ, విక్రయాలు నిలిచిపోనున్నాయి. కాగా మార్కెట్లో తిరిగి జూన్ 5 సోమవారం నుంచి యధావిధిగా కొనుగోళ్లు ఉంటాయని అన్నారు. మార్కెట్ సెలవుల విషయాన్ని రైతులు గమనించాలని కోరారు.

'పాలేరు' సమస్యలపై సమరశీల పోరాటాలు

- **జూన్, జూలై నెలల్లో చేపట్టాలి..**
- **పంచాయతీ కార్యదర్శులు, గ్రామదీపికల పోరాటానికి మద్దతుగా ఆందోళనలు**
- **బీజేపీ అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలి..**
- **సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

స్థానిక సమస్యల పరిష్కారం కోసం జూన్, జూలై నెలల్లో పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఆందోళనలు చేయాలని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు బుగ్గ వీటి సరళ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాలేరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో తమ్మినేని వీరభద్రం మాట్లాడారు. పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక సమస్యలపై జూన్, జూలై నెలలో మండల కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహించాలన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో మినీ స్టేడియాలు నెలకొల్పాలని కోరారు. ,ప్రతి మండల కేంద్రంలో వ్యవసాయ గోదాంలు ఏర్పాటు చేయాలన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలుత, అర్హులందరికీద ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్రూంలు అన్ని గ్రామాలకు మంజూరు చేయాలని కోరారు. భక్త రామదాసు లింకు కాలువలు తిరుమలయపాలెం మండలంలో అన్ని గ్రామాలకు ఇవ్వాలని పేర్కొన్నారు. సమస్యలు, స్థానిక సమస్యల పైన ఆందోళనలు, పోరాటాలు చేయాలని సూచించారు. గ్రామ దీపికలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు చేస్తున్న న్యాయమైన



పోరాటానికి రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ (ఎం) శ్రేణులు మద్దతు తెలపాలని, అన్ని మండల కేంద్రాల్లో వారికి మద్దతుగా ఆందోళన నిర్వహించాలని చెప్పారు. సోషల్ మీడియాలో బీజేపీ అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను నమ్మించేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టే విధంగా కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు నిజాలు తెలిపేందుకు కార్యకర్తలు సోషల్ మీడియాలో ప్రచారం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ రానున్న కాలం పోరాటాల కాలమని, జిల్లావ్యాప్తంగా అన్ని సమస్యల పైన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఒక మినీ పరిశ్రమను ప్రారంభించాలని, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్రూంలు, తదితర సమస్యలపై ఆందోళనలు చేపట్టాలన్నారు. పాలేరు నియోజకవర్గంలో బలమైన పార్టీగా సీపీఐ (ఎం) ఉందన్నారు. మిత్రపక్షాల ఐక్యతతో పాలేరుని గెలుచుకోవాలని, ఆ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ విస్తృత సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, పాలేరు నియోజకవర్గ ఇన్ చార్జి బండి రమేష్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, గుడవర్తి నాగేశ్వరరావు, ఊరడి సుదర్శన్ రెడ్డి, మండల కార్యదర్శులు నండ్ర ప్రసాద్, కొమ్ము శ్రీను, కె.వి.రెడ్డి, నాయకులు అంగిరేకుల నరసయ్య, తాళ్లూరు వెంకటేశ్వర్లు, పొన్నెకంటి సంగయ్య, తమ్మినేని వెంకట్రావు, పి.మోహన్ రావు, గన్యా నాయక్, దుగ్గి వెంకటేశ్వర్లు, నందిగామ కృష్ణ, దాసరి మహేందర్, బింగి రమేష్, ఏటుకూరు రామారావు, రచ్చ నరసింహారావు, నాగాటి సురేష్, వీరన్న, నాగేశ్వరరావు, మారుతి కొండల్, పగడికత్తుల నాగేశ్వరరావు, పిట్టల రవి, రత్తమ్మ తదితరులతో పాటుగా మరో 250 మంది పాల్గొన్నారు.

ఎర్రజెండాతోనే పేదల జీవితాల్లో వెలుగులు

- ప్రమాదకరమైన బీజేపీని ఓడించడమే కమ్యూనిస్టుల లక్ష్యం

- పాపగంటి ఏసు సంస్మరణ సభలో తమ్మినేని

నవతెలంగాణ-కొణిజర్ల

ఎర్రజెండా బలపడితేనే పేదల జీవితాల్లో వెలుగులు వస్తాయని, అదేవిధంగా ప్రమాదకరమైన మతోన్మాద బిజెపిని ఓడించడమే కమ్యూనిస్టు పార్టీల ముందు ఉన్న ఏకైక లక్ష్యమని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. చిన్నమునగాల గ్రామంలో సీపీఎం సీనియర్ నాయకుడు పాపగంటి ఏసు సంస్మరణ సభ శాఖ కార్యదర్శి చింతనిప్పు నరసింహారావు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ సూచనతో ముస్లింలు, దళితులపై దాడులు చేస్తూ మతోన్మాద రాజకీయాలకు ఆజ్యం పోస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణలో బిజెపిని అడ్డుకుంటామని, దానిలో భాగంగానే రాబోయే ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. పాపగంటి ఏసు ఆశయసాధన కోసం నాయకులు కార్యకర్తలు కంకణబద్ధులై పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, సర్పంచ్ కాంపెల్లి స్వప్న, మండల కమిటీ సభ్యులు డాక్టర్ బోయినపల్లి శ్రీనివాస్ రావు, సిహెచ్ మోహన్ రావు, తాతా పద్మ, ఇలారాపు మురళి, పాపగంటి వెంకటేష్, కోటి నరసింహరావు, ధానేష్ ధానయ్య పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు పరామర్శ



సీపీఐ(ఎం) వైరా నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా వీరభద్రంతో కలిసి తమ్మినేని చిన్నమునగాల గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు చింతనిప్పు భూపతిరావు, హేమలత దంపతులను పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడిన గుడిమల్ల భవ్యశ్రీ థామస్‌లను పరామర్శించి భవ్యశ్రీకి ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా పక్షవాతం వ్యాధితో బాధపడుతున్న గుడిమల్ల వెంకటేశ్వర్లు పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని నిలిపివేసిన అధికారులు

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సొసైటీ పాలకవర్గం, రైతాంగం

నవతెలంగాణ - బోనకల్

ఖమ్మం జిల్లాలోనే లాభాల బాటలో పయనిస్తున్న బోనకల్ మండల పరిధిలోని లక్ష్మీపురం సొసైటీలో కొనుగోలు కేంద్రాన్ని ఈనెల 5వ తేదీన సొసైటీ అధ్యక్షులు మాదినేని వీరభద్రరావు ప్రారంభించారు. అయితే ఎటువంటి సమాచారం లేకుండానే కొద్ది రోజులకే మార్క్‌ఫెడ్ అధికారులు కొనుగోలు కేంద్రాన్ని నిలిపివేయటం పట్ల సొసైటీ పాలకవర్గం, రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లక్ష్మీపురం సొసైటీ పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో ఈనెల 5 తేదీన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షులు మాదినేని వీరభద్రరావు ప్రారంభించారు. లక్ష్మీపురం సొసైటీ పరిధిలో లక్ష్మీపురం, గోవిందాపురం ఎల్, తూటికుంట్ల, గార్లపాడు గ్రామాలు ఉన్నాయి. సొసైటీ అధ్యక్షులు మాదినేని వీరభద్రరావు మాట్లాడుతూ మార్క్‌ఫెడ్ అధికారులు లక్ష్మీపురం సొసైటీలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభానికి అనుమతులు ఇచ్చారని, వారు అనుమతులు ఇచ్చిన తర్వాతే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సొసైటీ పరిధిలో నాలుగు గ్రామాలకు చెందిన రైతులు ఉన్నారన్నారు. ఇటీవల అకాల వర్షాలతో మొక్కజొన్న పంట నష్టపోయి రైతులు ఇబ్బంది పడుతున్న తరుణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా మార్చి 23వ తేదీన రావినూతల, గార్లపాడు గ్రామాలలో పంట నష్టాన్ని పరిశీలించి, రైతులకు అండగా ఉంటామని ప్రకటించారన్నారు. మార్క్‌ఫెడ్ అధికారులు అనుమతులు ఇచ్చినట్లే ఇచ్చి ఎందుకు రద్దు చేశారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారుల తీరుపై సొసైటీ పాలకవర్గం, రైతులు తీవ్రంగా మండిపడుతున్నారన్నారు. వెంటనే జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించకపోతే రైతులతో కలిసి ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని లక్ష్మీపురం సొసైటీ పాలకవర్గం, రైతులు హెచ్చరించారు.

ఉత్తమ పోలీస్ సేవా పథకం అవార్డుకి ఏడుకొండల ఎంపిక

నవ తెలంగాణ - బోనకల్



మండల పరిధిలోనే గోవిందాపురం గ్రామానికి చెందిన ఏసిపి వల్లంకొండ ఏడుకొండలు ఉత్తమ పోలీస్ సేవ పథకానికి ఎంపికయ్యారు. ఈ మేరకు వల్లం కొండ ఏడుకొండలకు తెలంగాణ రాష్ట్ర హోం మంత్రి మహమ్మద్ అలీ ఉత్తమ సేవా అవార్డును హైదరాబాదులో బుధవారం అందజేశారు. మండలంలోని గోవిందాపురం(ఎల్)గ్రామానికి చెందిన వల్లం కొండ భారతి, అప్పయ్యల కుమారుడు వల్లం కొండ ఏడుకొండలు. 25 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ అంకితభావంతో పని చేస్తూ పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అనునిత్యం విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖకు వన్నె వస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాదులోని పోలీస్ ఆయుధ తనిఖీ విభాగంలో విధులను నిర్వహిస్తున్నారు. ఏసీపీ వల్లంకొండ ఏడుకొండలు పోలీస్ శాఖకు చేసిన సేవలకు గుర్తింపుగా కేంద్ర, రాష్ట్రాల సంయుక్తంగా నిర్వహించిన ఉత్ క్రిస్టా సేవా విభాగంలో ద్వారా ఉత్తమ పోలీస్ అధికారిగా గుర్తించారు. హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఉత్తమ సేవా అవార్డుల కార్యక్రమంలో వల్లం కొండ ఏడుకొండలకు రాష్ట్ర హోం మంత్రి మహమ్మద్ అలీ ఉత్తమ సేవ పథకాన్ని అందజేశారు. గతంలో అనేకసార్లు ఉమ్మడి రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రులు, మంత్రులు, పోలీసు ఉన్నత అధికారుల చేతుల మీదుగా అవార్డులు పొందిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కేంద్ర, రాష్ట్రాల తరపున అవార్డు పొందిన సందర్భంగా కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఆటో, మోటార్ సైకిల్ ఢీ...ఇద్దరు వ్యక్తులు మృతి

నవతెలంగాణ- బోనకల్

మండల పరిధిలోనే రావినూతల పెట్రోల్ బంకు వద్ద ఆటో, మోటార్ సైకిల్ ఢీకొన్న ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు మతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన పఠాన్ బాబు సాహెబ్ (50) వంట మేస్త్రి బోనకల్ నుంచి ఆటోలో పాలడుగు బయలుదేరాడు. రావినూతల నుంచి బోనకల్ వైపు మోటార్ సైకిల్ పై ఇద్దరు బయలుదేరారు. ఈ క్రమంలో మోటార్ సైకిల్, ఆటో రావినూతల పెట్రోల్ బంకు వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటోలో ముందు బాగాన కూర్చున్న పాలడుగు గ్రామానికి చెందిన పఠాన్ బాబు సాహెబ్ రోడ్డుపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మోటార్ సైకిల్ ను నడుపుతున్న మరో వ్యక్తి జగ్గయ్యపేట మండలం దొండపాడు గ్రామానికి చెందిన దేవళ్ల వెంకటసైదులు రోడ్డుపై పడి అక్కడక్కడే మృతి చెందాడు. మోటార్ సైకిల్ పై ఉన్న మరో వ్యక్తి తీవ్ర గాయాలు కావడంతో 108 లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆటో డ్రైవర్ ఆటోను వదిలి పరారయ్యాడు.

రెండు మోటర్ సైకిళ్లు ఢీ కొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-కారేపల్లి

రెండు మోటార్ సైకిళ్ల ఢీ కొన్న ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం సీతారాంపురంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సీతారాంపురంకు చెందిన మూడు కిషన్(45) ఇంట్లో నుండి నుంచి ఇల్లందు-ఖమ్మంమీదకు వస్తున్నాడు. అదే క్రమంలో సీతారాంపురంకు చెందిన పూనెం నవీన్ బస్యాపురం నుంచి సీతారాంపురంకు వస్తున్న క్రమంలో మెయిన్ రోడ్ మీద మోటర్ సైకిళ్ల ఢీ కొన్నాయి. ఈప్రమాదంలో మూడు కిషన్ రోడ్డుపై పడటంతో తలకు తీవ్రగాయమైంది. అతనిని 108 ద్వారా ఇల్లందు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. మృతునికి సోదరుడు మూడు ఉదయ్ పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


టెన్త్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన రూరల్ విద్యార్థులు

నవతెలంగాణ- ఖమ్మంరూరల్

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఖమ్మం రూరల్ మండల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు.మండలంలో 85 శాతం ఉత్తీర్ణత నమోదు అయినట్లు ఎంఈవో శ్యాంసన్ తెలిపారు.మండలంలోని 13 ఉన్నత పాఠశాలలు,కేజీబీవీ,గొల్లగూడెంలోని గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల,మైనార్టీ గురుకుల పాఠశాలల్లో కలిపి మొత్తం 604 మంది విద్యార్థులుపరీక్ష రాయగా,వారిలో 516 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండలంలో అత్యధికంగా జలగంనగర్ ఉన్నత పాఠశాలలో ఎం.ఉషారాణి, తెల్దారుపల్లి ఉన్నత పాఠశాలలో వాసం సాయిరామ్ 9.8 గ్రేడ్ పాయింట్లు సాధించారు.ఎం.వీ.పాలెం పాఠశాలలో సీహెచ్ సందీప్ 9.5 గ్రేడ్ సాధించాడు.మండలంలో అత్యధికంగా తెల్దారుపల్లి ఉన్నత పాఠశాలలో 99 శాతం ఉత్తీర్ణతతో ప్రథమస్థానం,జలగంనగర్ లోని మైనార్టీ గురుకుల పాఠశాల 98.33శాతం ఉత్తీర్ణతతో ద్వితీయస్థానం, తల్లంపాడు ఉన్నత పాఠశాల 96 శాతం ఉత్తీర్ణతతో తృతీయస్థానంలో నిలిచాయి. మండలంలో అతి తక్కువగా ముత్తగూడెం ఉన్నత పాఠశాలలో 36 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

జగన్నాధపురం యువకుడికి అత్రిక్ సేవా సురక్షా అవార్డు

నవతెలంగాణ-చింతకాని



మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన గంటెల ఈశ్వరరావు ఖమ్మంలో కానిస్టేబుల్గా పనిచేస్తున్నారు. ఇంతకుముందు ఈశ్వరరావు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో పనిచేయడంతో పాటు పలు విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఆయనకు అత్రిక్ సేవా సురక్షా అవార్డు అందుకున్నారు. హోంమంత్రి మహమూద్ అలీ డీజీపీ అంజనీ కుమార్ చేతుల మీదుగా హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో బుధవారం అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, జగన్నాధపురం గ్రామ సర్పంచ్ ఆలస్యం నాగయ్య ఈశ్వరరావును ప్రత్యేకంగా అభినందించారు.

ఆధార్‌తో ఓటర్ ఐడి అనుసంధానం చేసుకోవాలి

మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్



ఓటరు జాబితాలో జరిగిన చేర్పులు, మార్పులు, తొలగింపుల అనంతరం ఈ ఏడాది జనవరి 5వ తేదీ వరకు ఖమ్మం నియోజకవర్గంలో 3,08,403 మంది ఓటర్లుగా నమోదు కాబడినారని మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి అన్నారు. చీఫ్ ఎలక్టోరల్ అధికారి ఆదేశాల మేరకు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి సమావేశం నిర్వహించారు. ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని ఓటర్ల నమోదు, చేర్పులు, తొలగింపులు, ఇతర అంశాలపై రాజకీయ నాయకులతో చర్చించి, ఓటర్ల జాబితా గురించి వివరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లలో 48 శాతం పురుషులు, 51 శాతం మహిళలు ఉండగా. ఇతరులు ఒక శాతం ఉన్నారు అని అన్నారు. ఫారం-6, 6ఏ, 7, 8 దరఖాస్తుల వివరాలను మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి పార్టీల నాయకులకు సూచించారు. ఇక ప్రతి ఓటర్ తన ఓటర్ గుర్తింపు కార్డును ఆధార్ అనుసంధానం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి సూచించారు. ఓటర్లలో అవగాహన కల్పించేందుకు రాజకీయ పార్టీలు చొరవ చూపాలన్నారు. దీనిపై ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత బూత్ లెవల్ అధికారులను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ముదిగొండలో గ్రామదీపికలు భిక్షాటన

నవతెలంగాణ-ముదిగొండ

సమస్యలను పరిష్కరించాలని ఐకెపి గ్రామదీపికలు గత 24 రోజుల నుండి సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తున్న విషయం విధితమే. సమ్మెలో భాగంగా బుధవారం తాసిల్దార్ కార్యాలయం నుండి ముదిగొండ ప్రధాన సెంటర్ వరకు భిక్షాటన చేసే నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ టిఎస్ కళ్యాణ్, గ్రామదీపికల సంఘం మండల అధ్యక్షురాలు దమ్మాలపాటి శారద పలువురు గ్రామదీపికలు పాల్గొన్నారు.

స్టేట్‌ఫస్ట్ ర్యాంకర్‌కు సండ్ర సన్మానం

నవతెలంగాణ-సత్తుపల్లి

ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన సత్తుపల్లి విద్యార్థిని దాసరి సిరిని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. సత్తుపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో హెచ్ఈసీ విభాగంలో సిరి గత ఏడాది కూడా రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకును సాధించడం విశేషం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యతా ప్రమాణాలు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకునేందుకు సిరి ఉదంతమే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా శ్రీనివాసుదేవరావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్‌కే రఫీ, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, నరుకుళ్ల శ్రీనివాసరావు, నడ్డి ఆనందరావు పాల్గొన్నారు.

యూత్ డిక్లరేషన్‌తో తీరనున్న తెలంగాణ ఆకాంక్ష

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

నవతెలంగాణ- ఖమ్మం



ఈ నెల 8 వ తేదీన సరూర్ నగర్ సభలో ప్రియాంక గాంధీ ప్రవేశపెట్టిన యూత్ డిక్లరేషన్‌తో తెలంగాణ అసలైన ఆకాంక్ష నెరవేరనున్నట్టు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం (సంజీవరెడ్డి భవనం)లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రియాంక గాంధీ సరూర్ నగర్ లో 8న నిరుద్యోగ యువతకు లాభం చేకూర్చే విధంగా డిక్లరేషన్‌ను ప్రకటించడం పట్ల జిల్లా కాంగ్రెస్ తరపున అభినందనలు తెలిపారు. సభ విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత అధైర్య పడొద్దని, రానున్నదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని, కచ్చితంగా ఉద్యమ నినాదాలు తీరనున్నాయని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్లు పాల్గొన్నారు.


పది ఫలితాల్లో ప్రయివేటు విద్యాసంస్థలు భేష్


నవతెలంగాణ-వైరా

మండలంలోని ప్రయివేటు విద్యా సంస్థల్లో 10 ఫలితాలు బ్రహ్మాండంగా ఉండగా ప్రభుత్వ, జడ్‌పి ఉన్నత పాఠశాలలో 10 ఫలితాలు సుమారు 100 మంది విద్యార్థులు ఉండగా ఫెయిల్ అయిన విద్యార్థులు 111 మంది ఉన్నారు. ప్రయివేటు విద్యా సంస్థలు న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ 50కి 50 మంది, మధు విద్యాలయం 40 మందికి 38 మంది, టాగూర్ విద్యాలయం 26కు 26, వాణి వివేకానంద విద్యాలయంలో 32కు 32 మంది ఉత్తీర్ణులు అయ్యారని ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 686 మంది పరీక్షలు రాయగా 575 మంది ఉత్తీర్ణులు అయినట్టు ఎంఈఓ తెలిపారు. మండలంలో గురుకుల, ప్రభుత్వ, జడ్‌పి ఉన్న పాఠశాలలు మొత్తం 15 ఉండగా, విద్యార్థులు అతి తక్కువ మంది అష్టగుర్తి హై స్కూల్ లో ఉన్నారు .మొత్తం 8 మంది ఉండగా 4 గురు పాసయ్యారు.పర్సంటేజ్ ప్రకారం పాలడుగు హై స్కూల్‌లో 26 మందికి 12 మంది మాత్రమే పాసయ్యారు. అంటే 46.15% ఉత్తీర్ణత నమోదైనది. తెలంగాణ గురుకుల విద్యాలయం (బాలికలు) తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల, టిడబ్ల్యుఆర్ఐఎస్, ఎంజెపిటిబిసి డబ్ల్యు ఆర్ఇఐ ఎస్ (బాలికలు)ముసలి మడుగు, టిఎంఆర్ ఈఐఎస్ (బాలికలు), ముసలి మడుగు, ఎంజెపిటిబిసి డబ్ల్యు ఆర్ఇఐఎస్ (బాలురు) వైరా, అన్ని గురుకులాలు 90 నుండి 98.68 శాతం తగ్గకుండా ఉత్తీర్ణత నమోదు చేసినవి. జడ్‌పి హైస్కూళ్లలో గొల్లపూడి 8 మందికి ఏడుగురు పాసై 87.50 ఉత్తీర్ణత సాధించినది.

మండలంలో పది ఉత్తీర్ణత 87శాతం

నవతెలంగాణ-కారేపల్లి



కారేపల్లి మండలంలో పదిలో మిశ్రమ ఫలితాలు వచ్చాయి. బుధవారం విడదల చేసిన ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 87శాతం, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులు 98 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఎస్ఆర్ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న వైరా మైనార్టీ గురుకుల విద్యార్థి ఎస్.కె.ఓష్మ 9.8 గ్రేడ్ సాధించినట్లు గురుకులంలో 95 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎం. శైలజా తెలిపారు. కారేపల్లి తెలంగాణ మోడల స్కూల్ 97 శాతం ఉత్తీర్ణత సాధించగా మోడల్‌స్కూల్ విద్యార్థిని ఎస్.సింధు 9.7, బీ.వైష్ణవి 9.5, పగడాల హర్షిత, డీ. పూజశ్రీ, కోట మాధురి లు 9.3, పీ.అశ్విని, జర్పుల రాంగోపాల్, వాంకుడోత్ గణేష్ లు 9.2 గ్రేడ్‌లు సాధించినట్లు ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్ తెలిపారు. గాంధీనగర్ గిరిజన గురుకులంలో 99 శాతం ఉత్తీర్ణత రాగా భూక్యా రాంచందర్‌నాయక్, ఎం.రాంచరణ్. బీ.జగదీష్ లు 9.2 గ్రేడులు సాధించినట్లు ప్రిన్సిపాల్ గామయ్య తెలిపారు. గేటుకారేపల్లి హైస్కూల్‌లో నూరుశాతం ఫలితాలు సాధించింది. ప్రయివేటు పాఠశాలలో కారేపల్లినిర్మల స్కూల్ నూరు శాతం పలితాలు సాధించింది. ఆ పాఠశాల విద్యార్ధి ఏ.శ్రీవాణి 9.5, బీ.నేహశ్రీ 9.3, ఎన్.అమూల్య 9.2 గ్రేడ్ సాధించారు. మాధారం జవహర్ దయాళ్ అంగ్లో వేదిక్(జేడీఏవీ) 97 శాతం ఉత్తీరణ సాధించగా బట్టు జగన్‌రావు 9.8, ముక్తి ప్రహ్లాద్, నిదానపు సాయితేజా 9.7 గ్రేడులు సాధించారు. శ్రీ సరస్వతి విద్యాలయంలో 94శాతం ఉత్తీర్ణత సాధించగా జీ.గోపాలకృష్ణ 9.2 గ్రేడ్ మార్కులు సాధించారు.